# వరంగల్ వార్త



వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 16, జూలై 2024 16 పేజీలు


## వనమహోత్సవ లక్ష్యం 100 శాతం పూర్తిచేయాలి

**మంత్రి సీతక్క**



8 పేజీలో

*ములుగు జిల్లా, ప్రభాతవార్త :*
వనమహోత్సవం కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా 13 లక్షల 45 వేల మొక్కలు నాటే లక్ష్యాన్ని ప్రజా ప్రతి నిధులు, అధికారులు సమన్వ యంతో ప్రజలను భాగ స్వాములను చేసి లక్ష్యాన్ని సాధించాలని రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ - శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. సోమవారం ములుగు మండలంలోని ఇంచర్ల ఎర్రి

## రైతుల అభిప్రాయాల మేరకు శాసనసభ సమావేశాల్లో తీర్మానాలు

2 లో..



**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**

*హన్మకొండ జిల్లాబ్యూరో- ప్రభాతవార్త:*
రైతు భరోసా పథకాన్ని అందించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా సమావేశాలను నిర్వహించి రైతుల అభిప్రాయాల మేరకు శాసన సభ సమావేశాల్లో చర్చించి అంశాలను తీర్మానం చేయనున్నట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టివిక్రమార్క అన్నారు. సోమవారం హన్మకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో రైతు భరోసా పథకం విధివిధానాలపై ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి విస్తృత సమావేశం నిర్వ హించగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మంత్రి వర్గ ఉప సంఘం చైర్మన్ మల్లుబట్టి విక్రమార్క సభ్యులైన రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, రెవిన్యూ హౌసింగ్, సమాచార శాఖామంత్రి ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖమంత్రి కొండా సురేఖ, పంచాయతీరాజ్, గ్రామీణా భివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ మంత్రి దనుసరి అనసూయ(సీతక్క), ప్రభుత్వ విప్ జాటోతు రామచంద్రునాయక్, పలువురు ఎమ్మెల్యేలు

వివరాలు 2 లో..



**ఒక్కొక్కరుగా హస్తం పార్టీ వైపు చూపులు**

**ఇప్పటికే కడియం, బస్వరాజు సారయ్య కాంగ్రెస్‌లో చేరిక**

**మరో ఇద్దరు ఎమ్మెల్సీలు చేరతారంటూ ప్రచారం**

## వరంగల్‌లో బిఆర్ఎస్‌కు గడ్డు కాలం



*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త :*
ప్రత్యేక తెలంగాణ ఉద్యమ కాలం నుంచి బిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌కు వెన్ను దన్నుగా నిలిచిన ఉమ్మడి వరంగల్‌లో ఇప్పుడు పార్టీకి గడ్డు పరిస్థితులు నెలకొన్నాయి. అధికారంలో ఉన్న పదేళ్లు నిండుకుండగా ఉన్న పార్టీ నాయకులు ఇప్పుడు ఒకొక్కరుగా దిక్కులు చూస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందునుంచి ఇప్పటివరకు వరుసగా బిఆర్ఎస్‌కు ఎదురు దెబ్బలు తగులుతున్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ పరిస్థితి ఇది. ఉమ్మడి ఓరుగల్లు అంటే పోరాటానికి చైతన్య వేదిక టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుంచి రాష్ట్రస్థాయి ప్లీనరీలు, ప్రజాగర్జన, శంఖారావం ఇలా ఏ పేరుతో బహిరంగ సభలు నిర్వహించాలన్న కేసీఆర్ వరంగల్లును ఎంచుకునేవారు. కెసిఆర్ ఉమ్మడి జిల్లాపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజలుసైతం కెసిఆర్ వెంట నడిచారు. తెలంగాణ రాష్ట్ర ఆవి ర్భావం తర్వాత 2014లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి వరంగల్లో 12 అసెంబ్లీ నియోజక వర్గాల్లో 8 స్థానాలు టిఆర్ఎస్ గెలుచుకుంది. ఆ

9 పేజీలో



## రైతు రుణమాఫీ మార్గదర్శకాలు విడుదల



**రూ.2లక్షలు నేరుగా అన్నదాతల ఖాతాల్లోకే..**

**హర్షం వ్యక్తం చేస్తున్న కర్షకులు**

**ఫుడ్ సెక్యూరిటి, రేషన్ కార్డ్ ప్రామాణికం**

**2018 డిసెంబర్ 12 నుంచి 2023 డిసెంబర్ 13 వరకు కటాఫ్**

**రీ షెడ్యూల్డ్ చేసిన రుణాలకు మాఫీ వర్తించదు**

*హన్మకొండ జిల్లా బ్యూరో-ప్రభాతవార్త:*
తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల సంద ర్భంగా అన్నదాతలకు ఇచ్చిన పంట రుణమాఫీ చేయాలని ఇటీవలనే రాష్ట్రష మంత్రివర్గం నిర్ణయించిన విషయం తెలిసిందే.వచ్చే నెల ఆగస్టు 15లోపు రుణమాఫీ చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుంది.సీఎం రేవంత్ రెడ్డి ఇటీవలనే ఆగస్టు 15లోపు పంట రుణమాఫీ చేసి తీరతామని చెప్పిన నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం పంట రుణమాఫీ మార్గదర్శకాలను రాష్ట్ర వ్యవసాయ శాఖ విడుదల చేసింది.తెలంగాణలో వ్యవసాయ భూమి ఉన్న ప్రతి రైతు కుటుంబానికి రూపాయలు 2లక్షల రుణమాఫీ అమలు అవుతుందని, 2018 డిసెంబర్ 12 నుంచి 2023 డిసెంబర్ 13 మధ్య రుణాలకు ఈ మాఫీ వర్తిస్తుందని మార్గదర్శకాల్లో పేర్కొన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుతం రైతులు ఎదుర్కొంటున్న ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని అన్నదాతలను అప్పుల ఊబి నుండి బయటపడేసేందుకు రుణమాఫీ పథకాన్ని అమలు చేయాలని సిఎం రేవంత్ రెడ్డి



**వార్త ఎఫెక్ట్**

2 లో..

## ఈ నీరు సురక్షితమేనా..?

**వార్త కథనానికి స్పందన**

*ములుగు జిల్లా, ప్రభాతవార్త :*
అని సోమవారం వార్త దినపత్రికలో వచ్చిన కథనానికి మిషన్ భగీరథ అధికారులు ఈఈ సుభాష్, డిఈ వెంకట సతీష్, పంచాయితీ అధికారులు స్పందించారు. మంగపేట మండలం, బ్రాహ్మణపల్లి గ్రామ పంచాయితీలో ఉన్న బండారు గూడెం అనే గిరిజన కుగ్రామంలో మురికినీటితో నిండిన వాటర్ ట్యాంక్ పరిసరాలను మిషన్ భగీరథ అధికారులు పరిశీలించారు. కలుషిత నీటితో భయాందో ళనలో ఉన్న గిరిజనగూడెం ప్రజలకు స్వచ్ఛమైన



2 లో..

## అనారోగ్యంతో బాలుడి మృతి

**ఆర్ఎంపి వైద్యుల నిర్లక్ష్యమే బాలుడి మృతికి కారణం...?**

**కేసును సుమోటోగా స్వీకరించిన తెలంగాణ వైద్య మండలి**

నెక్కొండ, ప్రభాతవార్త
మండలంలోని ముదిగొండ గ్రామానికి చెందిన కావటి మణిప్రదీప్(11) సోమవారం అనారోగ్యంతో మృతిచెందాడు. దీంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతుడి తండ్రి కోటేశ్వర్,గ్రామస్తులు కథనం ప్రకారం మణిప్రదీప్ ఉదయం ఇంట్లో అల్పాహారం తిన్న వెంటనే కళ్లు తిరుగుతున్నాయని తల్లి సరితకు

# రైతుల అభిప్రాయాల మేరకు శాసనసభ సమావేశాల్లో తీర్మాణాలు

### మొదటి పేజీ తరువాయి

తదితరులు పాల్గొన్నారు. వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారద అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు బట్టివిక్రమార్క మట్లాడుతూ ఎన్నికలకు ముందు హామీలను ప్రకటించామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో హామీలను ప్రతిష్టాత్మకంగా అమలు చేసేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. వరంగల్‌లో నిర్వహించిన సమావేశంలో రాహుల్‌గాంధీ రైతులకు పలు గ్యారంటీలను ప్రకటించారన్నారు. మహిళలకు సంబంధించి ఉచిత బస్సు ప్రయాణ సదుపాయాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. సబ్సిడీ గ్యాస్‌సిలెండర్‌లకు



సంబంధించి చర్యలు మొదలుపెట్టారని అన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ హామీని అమలు చేస్తున్నామన్నారు. అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను అందించనున్నట్లు పేర్కొన్నారు. సాగు కోసం రైతులకు ఒక దఫా పంట సాయాన్ని చెల్లించమని తెలిపారు. రాష్ట్రంలోని రైతులందరి అభిప్రాయాల మేరకు ప్రజాప్రభుత్వం రైతు భరోసాపై నిర్ణయం తీసుకుంటుందన్నారు. కేబినెట్ సబ్‌కమిటీ రైతుల అభిప్రాయాలను రాష్ట్ర వ్యాప్తంగా తీసుకుంటుందని, రైతుల అభిప్రాయాల మేరకు శాసన సభలో అన్ని రాజకీయ పార్టీల సమక్షంలో చర్చించి రైతు భరోసా కోసం తీర్మాణం చేయనున్నట్లు తెలిపారు. రైతులకు పంట సాయం కోసం రైతులకు అందించే ప్రతి పైస ఎక్కడ కూడా దుర్వినియోగం కాకూడదని, రైతులు, రైతు సంఘాలు, ప్రజాప్రతినిధుల అభిప్రాయాలను ఉమ్మడి జిల్లాల వ్యాప్తంగా నిర్వహిస్తున్న సమావేశాల్లో సేకరిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు కట్టే పన్నులతో ప్రజా సంక్షేమం కోసం పథకాలను అందిస్తున్నామని అన్నారు. రైతు భరోసా విషయంలో ప్రజల అభిప్రాయమే జీవోగా రాభోతుందన్నారు. సంపూర్ణంగా ప్రజలు ఏమి చెబితే దాన్నే అమలు చేస్తామన్నారు. తమది ప్రజా ప్రభుత్వమని ప్రజల ఆలోచన మేరకు నిర్ణయం తీసుకుంటుందన్నారు. అందులో భాగంగానే రాష్ట్ర వ్యాప్తంగా రైతు భరోసా విషయంలో సమావేశాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో ప్రతి రైతు చెప్పిన విషయాన్ని పరిగణలోకి తీసుకొని వాటిపై చర్చిస్తామన్నారు.

**-వ్యవసాయ రంగానికి పెద్దపీట వేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం...**

**-రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు**

గత ఆరు నెలల క్రితం తమ ప్రభుత్వం ఏర్పడిందని తెలంగాణలో అత్యంత ప్రాధాన్యత కలిగిన వ్యవసాయ రంగానికి పెద్దపీట వేయాలని సోనియాగాంధీ, రాహుల్‌గాంధీల సూచనల మేరకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఇచ్చిన హామి మేరకు రెండు లక్షల రుణమాఫీ ఆగస్టులో అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఇందుకోసం విధివిధానాల రూపకల్పన జరుగుతుందన్నారు. రైతుల ఖాతాల్లో 7562 కోట్ల రూపాయలను ప్రభుత్వ జమ చేసిందన్నారు. రైతు బందులో జరిగిన అనేక అవకతవకలు రైతు భరోసా విషయంలో జరగకూడదనే ఉద్దేశంతో రైతుల అభిప్రాయాలను తీసుకొనేందుకు సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సామాన్య రైతులు, చిన్న, సన్నకారు రైతులకు ఏ విధంగా మేలు జరుగుతుందనే సమా వేశాల్లో అబి ప్రాయాలు సేకరిస్తున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో పంట నష్టం జరిగితే ఎలాంటి పరిహారం రాకపోయేదని అన్నారు. కాని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పంట నష్టపోతే బీమా ఇవ్వాలనే నిర్ణ యానికి వచ్చినట్లు తెలిపారు.




**-పేదోడి రాజ్యం రావాలని ప్రజలు కోరుకున్నారు...**

**-రాష్ట్రష రెవిన్యూ హౌజింగ్ సమాచార శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి**

పేదోడి రాజ్యం రావాలని, మంచి ప్రభుత్వం కావాలని రాష్ట్ర ప్రజలు కోరుకున్నారని అందుకు తమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించారని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడే నాటికే ఏడు లక్షల కోట్ల అప్పుబారం తమకు అప్పగించారని అన్నారు. రైతును రాజుచేసే కార్యక్రమాలను తమ ఇందిరమ్మ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. రైతులను, నిరుద్యోగులను, రెచ్చగొట్టే ప్రయత్నం ప్రధాన ప్రతిపక్షం చేస్తుందన్నారు. ఇన్‌కమ్ ట్యాక్స్ పాన్‌కార్డు ఉన్న రైతులకు రైతు భరోసా ఇవ్వరని చేస్తున్న దృష్ప్రచారం సరికాదన్నారు. రైతులకు సంక్షేమం విషయంలో తమ ప్రభుత్వం వెనుకడుగు వేయదని, రైతుల నిర్ణయాలే ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలుగా పరిగణిస్తామన్నారు.

**-పేదరైతులకు న్యాయం జరిగేలా కృషి చేస్తాం**

**-రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, స్త్రీశిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క**

గత ప్రభుత్వం రైతుబందు పేరుతో అందించిన పథకంలో లోపాలు ఉన్నాయన్నారు. నిజమైన రైతులకు కష్టపడే రైతులకు రైతుబందుతో అన్యాయం జరుగుతుందన్నారు. పేరుకు పెట్టుబడి పథకమైన నిజమైన రైతులకు అందలేదన్నారు. అసలైన రైతులకు రైతు భరోసా అందించాలని తమ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రైతుభరోసా విషయంలో రైతుల అభిప్రాయం అనేది ఎంతో ముఖ్యమన్నారు. అందుకే జిల్లాల వారిగా ఇలాంటి కార్య క్రమాలు నిర్వహించి రైతుల అభిప్రాయాలు తీసుకొని ఒక మంచి నిర్ణయంతో మంచి పాలసీని తీసుకురానున్నట్లు తెలిపారు. క్షేత్ర స్థాయిలో పర్యటించి వాస్తవంగా వ్యవసాయం చేసే రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పేదరైతులకు న్యాయం జరిగేలా కృషి చేస్తామన్నారు.

**-అర్హులైన రైతులకు రైతు భరోసాను అందించడమే సీఎం సంకల్పం...**

**రాష్ట్ర పర్యావరణ, అటవీదేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్తశుద్ధితో అర్హులైన రైతులకు రైతు భరోసాను ఇవ్వాలనే సంకల్పంతో ఉన్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వ ముఖ్యమంత్రికి రైతుబందు విషయంలో కటాఫ్ పెట్టుకోవాలని తాను చెప్పిన విషయాన్ని వినకపోగా మిగిలిన 20 శాతం మంది రైతులకు కూడా రైతుబందు వర్తింప చేయడంతో ప్రజాధనం దుర్వినియోగం అయిందన్నారు. ఇందిరాగాంధీ నిరుపేదలకు అందించిన భూములను ధరణీ పోర్టల్ రాకతో అన్యాయం జరిగిందన్నారు. ప్రజాభిప్రాయ సేకరణతోనే న్యాయం జరుగుతుందని నాలుగు గోడల మధ్య జరగదని ప్రజలు హర్షించే విధంగా రైతు బాగుంటేనే ప్రభుత్వం బాగుంటుందన్నారు. ఈ సమావేశంలో ఎంపిలు పోరిక బలరాం నాయక్, డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, రేవూరి ప్రకాష్‌రెడ్డి, కడియం శ్రీహరి, దొంతి మాధవరెడ్డి, గండ్ర సత్యనారాయణరావు, కేఆర్ నాగరాజు, యశస్విని రెడ్డి, డా.మురళీనాయక్, రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, రాష్ట్ర అయిల్ సీడ్స్ అండ్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ జంగా రాఘ వరెడ్డి, రాష్ట్ర కోఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీం దర్‌రావు, కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామ్‌రెడ్డి, కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, రిజ్వాన్‌బాషాషేక్, అద్వైత్‌కుమార్‌సింగ్, రాహుల్‌శర్మ, దివా కరం, ఉమ్మడి జిల్లా రైతులు రైతు సంఘాల ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్‌లో బిఆర్‌ఎస్‌కు గడ్డు కాలం

### మొదటి పేజీ తరువాయి

ఆ ఎన్నికల్లో టిడిపి నుంచి గెలిచిన దయాకర్ రావు చల్ల దర్మారెడ్డి, కాంగ్రెస్ నుంచి గెలిచిన రెడ్యానాయక్ సైతం టిఆర్‌ఎస్ పార్టీలో చేరారు. దీంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలో కేవలం నర్సంపేట మినహాయించి మిగతా 11 నియోజకవర్గాలు టిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలే చలామణి అయ్యారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ములుగు భూపాలపల్లి మినహా మిగతా పది నియోజక వర్గాల్లో టిఆర్‌ఎస్ అభ్యర్థులు ఎమ్మెల్యేలుగా గెలుపొందారు. అనంతరం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి సైతం టిఆర్‌ఎస్‌లో చేరారు. దీంతో ములుగు మినహా మిగతా 11 నియోజక వర్గాల్లో టిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు కొనసాగారు. 2014, 2019 పార్లమెంట్ ఎన్నికల్లోను వరంగల్, మహబూబాబాద్ రెండు పార్లమెంటు స్థానాలను భారీ మెజార్టీతో టిఆర్‌ఎస్ కైవసం చేసుకుంది. 2014లో వరంగల్ పార్లమెంట్ స్థానం నుంచి కడియం శ్రీహరి ఆ తర్వాత పసునూరి దయాకర్ విజయం సాధించారు. మానుకోటలోను అజ్మీరా సీతారం నాయక్, మాలోత్ కవిత ఎంపీలుగా టిఆర్‌ఎస్ పార్టీ నుంచి గెలుపొందారు. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి వరంగల్లో బిఆర్‌ఎస్‌కు కోలుకోలేని దెబ్బ తగిలింది. 12 నియోజకవర్గాల్లో కేవలం రెండు నియోజకవర్గాల్లో మాత్రమే బీఆర్‌ఎస్ అభ్యర్థులు గెలుపొందారు. మిగతా పది నియోజకవర్గాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. స్టేషన్ ఘన్‌పూర్ నుంచి బీఆర్‌ఎస్ అభ్యర్థిగా గెలుపొందిన కడియం శ్రీహరి సైతం కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. దీంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రస్తుతం బీఆర్‌ఎస్ పార్టీకి ఏకైక ఎమ్మెల్యే జనగామ నుంచి పల్లా రాజేశ్వర్ రెడ్డి మాత్రమే మిగిలారు.

మాజీ మంత్రి సీనియర్ నాయకులు ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య ఇటీవల బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. మరో ఇద్దరు ఎమ్మెల్సీలు సైతం బీఆర్‌ఎస్ పార్టీకి గుడ్‌బై చెప్తారని చాలా రోజులుగా టాక్ వినిపిస్తోంది. బండా ప్రకాష్, తక్కెళ్లపల్లి రవీందర్‌రావు సైతం బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేస్తారని తెలుస్తోంది. ఏదేమైనా ఉమ్మడి వరంగల్ జిల్లాలో పదేళ్ల ఏకచత్రాదిపత్యం సాదించిన బిఆర్‌ఎఓస్‌కు ఇప్పుడు గడ్డుకాలం నెలకొంది. రానున్న రోజుల్లో ఇంకా ఎవరెవరు పార్టీలని వీడతారో చూడాలి.

# ఈ నీరు సురక్షితమేనా..?

### వార్త కథనానికి స్పందన

### మొదటి పేజీ తరువాయి






తాగునీరు అందించే దిశగా చర్యలు చేపట్టారు. మల్లూరు గ్రామ పంచాయతీ కార్య దర్శిగా ఉంటూ మండల పంచా యితీ ఇంచార్జ్ అధికారిగా బాధ్యతలు నిర్వహిస్తున్న కిషోర్ ఆదేశాలో బ్రాహ్మణ పల్లి గ్రామం పంచాయితీ సెక్రటరీ హేమంత్ రెండు మిషన్ భగీరథ వాటర్ ట్యాంకుల చుట్టూ నిల్వ ఉన్న నీరు బయటకు వెళ్లేందుకు గ్రామ పంచాయితీ సిబ్బంది చేత కాలువలు శుభ్రం చేశారు. మురికి నీటి మధ్యన అంగన్వాడి కేంద్రం చుట్టూ ఉన్న మురికినీటిని కాలువల ద్వారా బయటికి పంపించారు.

# అనారోగ్యంతో బాలుడి మృతి

### మొదటి పేజీ తరువాయి



తెలుపడంతో వ్యవసాయ పనులకు వెళ్లిన తండ్రికి సమాచారం ఇచ్చింది. వెంటనే ఇంటికి వచ్చిన కోటేశ్వర్ బాలుడి పరిస్థితి గమనించి 108కు సమాచారం అందించడంతో చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎంకు తర లించారు. ఎంజీఎంలో చికిత్స పొందక ముందే బాలుడు మృతి చెంది నట్లు వైద్యులు తెలిపారని తీవ్రజ్వరం రావడంతో మృతి చెందినట్లు చెప్పా రన్నారు. శవాన్ని పోస్టుమార్టం నిర్వహించ వద్దంటూ వైద్యులను మృతుడి కుటుంబం వేడుకోవడంతో పంపించారని తెలిపారు. హన్మ కొండలోని హసన్ పర్తి మండలం జయగిరి


TELANGANA MEDICAL COUNCIL

గ్రామంలో మహాత్మ జ్యోతి రావుపేట హాస్టల్లో ఉంటూ ఐదవ తరగతి చదువుతున్నాడని ఇటీవలే కాళ్లకు దద్దుర్లు రావడంతో ఈ నెల 14న ఇంటికి తీసుకువచ్చామని దద్దుర్లకు సంబం దించిన మందులు వాడు తున్నాడన్నారు. ఇంతలోనే బాలుడి ఆరోగ్య పరిస్థితి విష మించడంతో మృతిచెందాడంటూ మృతుడి తల్లిదండ్రులు బోరున విలపించారు. కోటేశ్వర్ దంపతులకు ముగ్గురు కుమారులు ఉండగా మృతిచెందిన మణీప్రదీప్ పెద్దకుమారుడు కాగా ముదిగొండ గ్రామానికి మండల అధికారులు చేరుకొని బాలుడి మృతిపై విచారణ జరిపారు.

**-బాలుడి మృతికి ఆర్‌ఎంపి వైద్యమే కారణమా...?**

బాలుడి మృతికి స్థానికంగా ఉన్న ఆర్‌ఎంపి అందించిన వైద్యం, అతని ఇచ్చిన మందుల మూలంగానే కారణమంటూ పలు వార్తలు సోషల్‌మీడియా వేదికగా చక్కర్లు కొట్టిన క్రమంలో తెలంగాణ వైద్యమండలి ఇట్టి ఘటనను సుమోటోగా స్వీకరించినట్లు తెలంగాణ మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రార్ డా.లాలయ్యకుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఏదేమైనా బాలుడి మృతికి సరైన విచారణ చేపట్టి తల్లిదండ్రులను ఆదుకోవాలని గ్రామస్తులు, బంధువులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# పారిశుద్ధ్య పనుల పరిశీలన

*నడిగూడెం,జూలై15, ప్రభాతవార్త :*

వర్షాలు కురుస్తూ క్తొ నీరు చేయడంతో గ్రామంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికారులు చర్యలు చేపట్టారు. సోమవారం మండలంలోని వివిధ గ్రామాలలో అధికారులు పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. పరిశుభ్రంగా ఉంచుకుని రహదారులపై వర్షపు నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆ గ్రామాల్లో వైద్య శిబిరాలను నిర్వహిస్తూ ఉచితంగా మందులు పంపిణీచేస్తున్నారు. దోమల నివారణ మందులను పిచికారి చేస్తూ ప్రజలు జ్వరాలు భారిన పడకుండా జగ్రత్తలు తీసుకుంటున్నారు.

# సీజనల్ వ్యాధులపై వైద్య శిబిరాలు

**గూడూరు, జూలై 15, ప్రభాతవార్త**

సీజనల్ వ్యాధుల నివారణ దిశగా వైద్యఆరోగ్యశాఖ చేపడుతున్న చర్యల్లో భాగంగా మండలంలోని అయోధ్యాపురం పిహెచ్‌సి పరిధిలోని పలు గ్రామాల్లో గత కొన్ని రోజులుగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత గురించి ప్రజలకు అవగాహన కలిగించే ప్రయత్నం చేస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం కూడా మండలంలోని చిర్రకుంటతండా, చిన్నఎల్లాపురం గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించారు. స్వల్ప అస్వస్థతతో భాధపడుతున్న పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణి చేసారు. ఇందులో జ్వర పీడితులుగా గుర్తించిన వారి రక్త నమూనాలు సేకరించారు. శిబిరాల నిర్వహణ అనంతరం ఆయా గ్రామాల్లో ఇంటింటికి తిరిగి డ్రైడే కార్యక్రమాలు నిర్వహిస్తూ దాని ప్రాధాన్యత గురించి వివరించారు. నీటి తొట్టెల్లో, ఇతర పాత్రలు, డబ్బాలలో నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, లేకుంటే డెంగీ కారక దోమలు వాటిలో వృద్ధి చెందుతాయని వివరించారు. కాగా చిర్రకుంటతండాలో నిర్వహించిన శిబిరంలో 32 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి జ్వరంతో భాధపడుతున్న ముగ్గురికి రక్తపరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వడం జరిగిందని, అదేవిధంగా చిన్నఎల్లాపురం గ్రామంలో



నిర్వహించిన శిబిరంలో 25 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఇద్దరు జ్వరపీడితులను గుర్తించి వైద్యం చేయడం జరిగిందని వైద్యాధికారిణి యమున తెలిపారు. ఈ శిబిరాల్లో ఇంకా వైద్యాధికారులు దేవేందర్, శ్రీమన్నారాయణ, పిహెచ్ఎన్ కోమల, హెచ్ఇఓ లోక్యానాయక్, ఎంఎల్‌హెచ్‌పి విశాల, సూపర్‌వైజర్ హేమలత, హెచ్ఎలు సర్దార్‌బాబు, లాలు, నరేందర్‌రెడ్డి, ఫార్మసిస్టు రఘు, స్టాఫ్‌నర్స్ రజిత, ఎఎన్ఎంలు స్రవంతి, శ్రీలత పాల్గొన్నారు.

# గ్రామాల్లో పీర్ల వేడుకల సందడి

## 17న సవారీల నిమజ్జనం

**గూడూరు, జూలై 15, ప్రభాతవార్త**

మొహర్రం మాసారంభం నుండి ప్రారంభమైన పీర్ల వేడుకలు మండలంలోని పలు గ్రామాల్లో సందడి చేస్తున్నాయి. పట్టణంలో చంద్రుగూడెం ప్రాంతంలో ఉన్న పీర్ల చావడి వద్ద ఈ వేడుకలను మొహర్రం నెలారాంభంలో ప్రారంభించారు. ఈనెల 7న నెలపొడుపు సందర్శన తర్వాత ఆ తెల్లవారి సవారీలతో పిలిచే పీర్లను చావడి నుండి బయటకు తీసి శుభ్రం చేసారు. చావడి ముందు గుండం ఏర్పాటు చేసి వేడుకలను ప్రారంభించారు. సవారీలతో గ్రామాలలో తిరుగుతూ డప్పు చప్పుళ్ళు, ఊదు పొగల మధ్య పూనకాలు పోతూ పీరీల సందడిని చేస్తున్నారు. మొక్కులున్న వారు తమ ఇంటి ముందుకొచ్చిన సవారీలకు మొక్కులు చెల్లించుకుంటున్నారు. పీర్ల వేడుక ప్రారంభమైన తర్వాత 3, 5, 7, 9 దినాల్లో మట్కీల పేరుతో సవారీలకు నైవేద్యం సమర్పించి గుండం వద్ద నృత్యాలు చేస్తారు. వేడుక ప్రారంభించి నాల్గవ రోజు నుండే గూడూరుకు సమీపంలోని 15 గ్రామాల్లో



సవారీలను తిప్పడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈనెల 17న మొహర్రం పర్వదినం సందర్భంగా పీర్లకు కర్బల సమర్పించి అదే రోజు రాత్రి గూడూరుకు సమీపంలోని కాలువలో నిమజ్జనం చేస్తారు. ఆరోజు ఉదయం సవారీలకు రడం మట్కీలు సమర్పించి చావడి ముందు ఏర్పాటు చేసిన గుండాన్ని పూడ్చి వేడుక సమాప్తి చేస్తామని తెలిపారు. చంద్రుగూడెం ప్రాంతానికి చెందిన పలువురు ఈ వేడుకల్లో పాలు పంచుకుంటున్నారు.

# ఆధార్ కేంద్రానికి తాళం

**గూడూరు, జూలై 15, ప్రభాతవార్త**



గూడూరు తహసిల్ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్న ఆధార్ కేంద్రానికి తాళం పడింది. వారం రోజులుగా ఈ కేంద్రం ద్వారా ప్రజలకు సేవలు నిలిచిపోయినట్లు తెలిసింది. ఆధార్‌లో మార్పులు చేర్పుల కొరకు మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలకు చెందిన వారు ఈ కేంద్రానికి వెళ్లి తమ పనులు చేసుకుంటారు. అయితే ఈ కేంద్రానికి తాళం పడడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. ఆధార్ కేంద్ర నిర్వహణకు అవసరమైన కంప్యూటర్ చెడిపోయిన కారణంగా ఇక్కడ సేవలు నిలిపివేసినట్లు తెలుస్తున్నది. అయితే ఈ విషయంపై మాట్లాడేందుకు సోమవారం కొంతమంది తహసిల్ కార్యాలయానికి వెళ్లి ఆరా తీయగా కంప్యూటర్ చెడిపోవడం వల్ల ఆధార్ కేంద్రాన్ని మూసివేసిన విషయాన్ని తమ ధృష్టికి తీసుకురాలేదని అధికారులు చెప్పినట్లు తెలిసింది. వారి ముందే డిటి కోమల ఆధార్ కేంద్ర నిర్వాహకుడితో మాట్లాడినప్పుడు ఈ విషయం తెలిసిందని తెలిపారు. కంప్యూటర్ మరమ్మతుల గురించి సంబంధిత అధికారికి సమాచారమిచ్చినట్లు నిర్వాహకుడు డిటితో తెలిపినట్లు తెలిసింది. ఇదిలా ఉండగా ఆధార్ సెంటర్ కంపూట్యర్‌కు వెంటనే మరమ్మతులు చేయించి ఆధార్ కేంద్రాన్ని తిరిగి తెరిపించాలని ఎంసిపిఐయు జిల్లా సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్, బిజెపి జిల్లా నాయకుడు బత్తుల లక్ష్మణ్‌లు కోరారు.

# జగన్నాయకులగూడెంలో అంగన్వాడీ ర్యాలీ

**గూడూరు, జూలై 15, ప్రభాతవార్త**



స్త్రీ శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ప్రయోగాత్మకంగా చేపడుతున్న అమ్మమాట-అంగన్వాడీ బాట కార్యక్రమానికి సంబంధించి ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఈమేరకు ఈనెల 15 నుండి 20 వరకు అంగన్వాడీ కేంద్రాల పరిధిలో ర్యాలీలు నిర్వహించి అమ్మమాట-అంగన్వాడీ బాట కార్యక్రమం గురించి ప్రజల్లో అవగాహన కలిగించేందుకు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా మండలంలోని జగన్నాయకులగూడెంలో సోమవారం అక్కడి అంగన్వాడీ టీచర్ భారతి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఈ సంవత్సరం నుండి ప్రారంభిస్తున్న పూర్వ ప్రాథమిక విద్య గురించి వివరించారు. తమ చిన్నారులను అంగన్వాడీ కేంద్రాలకు పంపించి వారికి పూర్వ ప్రాథమిక విద్య అందించేలా తల్లిదండ్రులు సహకరించాలని ఈ ర్యాలీలో కోరారు. పూర్వప్రాథమిక విద్యను చిన్నారులకు అందించేందుకు అనుగుణంగా ఉండే విధానాలు ఎంపిక చేసి అందులో ఇటీవల అంగన్వాడీ టీచర్లకు శిక్షణ శిబిరాలు నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ ర్యాలీలో గ్రామానికి చెందిన ఆశా వర్కర్లు, అంగన్వాడీ కేంద్రం లబ్దిదారులు పాల్గొన్నారు.




# గౌడులకు రక్షణ కవచాల పంపిణి హర్షణీయం

**గూడూరు, జూలై 15, ప్రభాతవార్త**

గౌడ గీతాకార్మికులు తమ వృత్తి పనిలో ఎలాంటి ప్రమాదాలకు గురి కాకుండా రాష్ట్ర ప్రభుత్వం నుండి కాటమయ్య రక్షణ కవచాలు అందజేయడం హర్షణీయమని గోపా జిల్లా కోషాధికారి కంకటి ముక్తేశ్వర్‌గౌడ్ అన్నారు. ఇంత మంచి నిర్ణయం తీసుకున్న సిఎం రేవంత్‌రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపుర్‌మెట్‌లో ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో వంద మంది గౌడ గీతాకార్మికులకు లాంఛనంగా ఈ రక్షణ కవచాలు సిఎం చేతుల మీదుగా అందజేసారని అన్నారు. అంతే కాకుండా గౌడ సంఘాల విజ్ఞప్తి మేరకు ప్రతి గ్రామంలో తాటి వనాల పెంపు కోసం ఐదెకరాల ప్రభుత్వ భూమిని పంపిణి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటించడం ఆనందదాయకమన్నారు. పెండింగ్‌లో ఉన్న ఎక్స్‌గ్రేషియా చెల్లింపులకు కూడా నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించిన సిఎం ఆయా లబ్దిదారుల కుటుంబాలు ఆనందం వ్యక్తం చేస్తున్నాయన్నారు. కాగా ఇదే సభలో ఎజెన్సీ ఏరియాల్లో గౌడ గీతకార్మిక సొసైటీల ఏర్పాటుకు కూడా చర్యలు తీసుకోవాలని తమ సంఘాలు సిఎంకు విజ్ఞప్తి చేయగా అందుకు ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. గౌడ గీతాకార్మికులకు ప్రభుత్వం ద్వారా ఇలాంటి ప్రయోజనాలు ఒనగూరడానికి సహకరించిన మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌కు, మంజూరులో భాగస్వామి అయిన ఐఎఎస్ అధికారి బుర్ర వెంకటేషం గౌడ్‌లకు ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యార్థులకు దుస్తుల పంపిణీ

**కేసముద్రం రూరల్, జూలై 15, ప్రభాతవార్త**



మండలంలోని కల్వల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దుస్తులు పంపిణీ చేసి దాతృత్వం చాటుకున్నారు. సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కళ్లెం వీరారెడ్డి తన స్వంత ఖర్చులతో రూ.40వేల విలువ గల టీషర్టులతో పాటు ఐడికార్డులు, టై,బెల్టులు, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు బండారు నరేందర్ మాట్లాడుతూ వృత్తిపట్ల అంకితభావంతో పనిచేస్తూ విద్యార్థులకు విద్యతో పాటు అన్ని వసతులు కల్పిస్తున్న ప్రధానోపాధ్యాయుడిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ఎం.మౌనిక, ఉపాధ్యాయులు యాదగిరి, గోపి, సుమలత, స్వరూప, హరికృష్ణ, కృష్ణ, శ్రీదేవి, మోహన్‌కృష్ణ, విద్యార్థుల తల్లిదండ్రులు చంద్రశేఖర్, యాకన్న, రవి, స్రవంతి, రేవతి తదితరులు పాల్గొన్నారు.

# విశ్రాంత ఉద్యోగికి పరామర్శ

**కేసముద్రం, జూలై 15, ప్రభాతవార్త**



పట్టణానికి చెందిన మండల పరిషత్ విశ్రాంత ఉద్యోగి పొల్లారు దూడయ్య ఇటీవల కాలుజారిపడి గాయపడగా సోమ వారం ఆయనను గోపా డివిజన్ అధ్యక్షుడు చిలువేరు స మ్మ య్యగౌడ్ పరామర్శించారు. ఆయ న వెంట బండారు రాజుగౌడ్, గండి వీంరేందర్‌గౌడ్, గోపాల శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# అటవీ గ్రామాల్లో అభివృద్ధిపై అధికారులకు పట్టింపేది...!

-నాసిరకం పనులు

నాణ్యతకు తిలోదకాలు

-పర్యవేక్షణ లోపంతో

నాసిరకంగా కొనసాగుతున్న సీసీ రోడ్ల నిర్మాణాలు



మహాముత్తారం, జూలై 15, ప్రభాతవార్త

ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం ఎన్నో నిధులు వెచ్చించినా కానీ మారుమూల అటవీ గ్రామాల్లోని రోడ్లకు సరైన మోక్షం లభించడం లేదు. కాసుల కక్కుర్తితో కొంతమంది గుత్తేదారులు నాసిరకంగా పనులను ప్రారంభిస్తూ మమా అనిపిస్తున్నారు. పనులను పర్యవేక్షించాల్సిన సంబంధిత అధికారులు మాత్రం మాముళ్ల మత్తులో తలతూగుతూ ఉన్నారని పలువురు ఆరోపించడం గమనార్హం. వివరాలకు వెళ్తే..జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలోని యత్నారం గ్రామంలో గల లంబాడి కాలనీ, నాయకపోడు కాలనీలకు రూ. 5 లక్షల చొప్పున ఈజీఎస్ నిధులతో సిసి రోడ్లు మంజూరయ్యాయి. కాగా సంబంధిత ఇసుక, కంకర, సిమెంట్ నాణ్యతగా వాడకుండా తమ పనులను పూర్తికానిస్తున్నారు. కలకాలం బాగుండాల్సిన రోడ్లు నాణ్యత లోపం మూలంగా ఇప్పటికే పలు రోడ్లు బీటలు వాలాయి. అటవీ గ్రామాల్లో వేస్తున్న రోడ్లను పరవేక్షించాల్సిన నాథుడే లేక గుత్తేదారు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని పలువురు తెలుపుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి రోడ్ల నిర్మాణాల్లో నాణ్యత పాటించేలా చూడాలని, నాసిరకం పనులు చేపిస్తే సదరు గుత్తేదారుపై తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## హిందువాహిని మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలుగా అంజని సుధ

కాటారం, జూలై 15, ప్రభాతవార్త



హిందువాహిని మహిళా మోర్చా జిల్లా పెద్దపల్లి జిల్లా అధ్యక్షురాలుగా మంథని నియోజకవర్గానికి చెందిన కటకం అంజని సుధా నియమితులయ్యారు. ఈమేరకు హిందూ వాహిని రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు మద్దూరి భార్గవి రెడ్డి నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రమేష్ చంద్ర త్రివేదికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్‌ను కలిసిన కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వంశవర్ధన్ రావు

కాటారం, జూలై 15, ప్రభాతవార్త



విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ గా సంకట అన్వేష్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా కిసాన్ కాంగ్రెస్ జయశంకర్ భూపాపల్లి జిల్లా అధ్యక్షులు ఒన్న వంశవర్ధన్ రావు మర్యాదపూర్వకంగా సోమవారం కలిశారు. ఈ సందర్భంగా హైదరాబాదులో చైర్మన్‌ను కలిసి శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. వారితోపాటు పెద్దపల్లి జిల్లా చైర్మన్ సురేందర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## పోలీసుల ఔదార్యాం...

-బాధితుడికి రూ. 5వేల ఆర్థిక సహాయం

చిట్యాల, జూలై 15, ప్రభాతవార్త

మండల కేంద్రానికి చెందిన గీతా కార్మికుడు గుర్రపు గట్టయ్య పరిస్థితిని తెలుసుకొని చెలించిన స్థానిక పోలీసులు గట్టయ్యను పరామర్శించి, రూ. 5వేల ఆర్థిక సహాయాన్ని అందజేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. తాటి చెట్టు ప్రమాదంలో గాడిపడిన గట్టయ్య కదలలేని స్థితిలో ఉండి మంచానికే పరిమితమయ్యాడు. అతని దీనస్థితిని తెలుసుకున్న స్థానిక పోలీసులు సిద్ధార్థ, లింగయ్య, వెంకటేష్, సుమన్, రాజేందర్, అనిల్‌లు కలిసి అతనికి ఆర్థిక సహాయాన్ని చేసేందుకు ఉపక్రమించారు. ఈ మేరకు బాధితుడు గట్టయ్యను పరామర్శించి, రూ. 5వేల నగదుతో పాటు 25 కిలోల బియ్యాన్ని అందించి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. పోలీసుల దాతృత్వానికి మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో వైద్యసిబ్బందిని నియమించాలి

-ఆసుపత్రిలో సమస్యలు

పరిష్కరించాలని ఐద్వఆద్వర్యంలో నిరాహరదీక్ష

గార్ల, జూలై15 ప్రభాతవార్త:



5కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన 30పడకల కమ్యూనిటి ఆరోగ్యకేంద్రంలో పూర్తిస్థాయిలో వైద్యులు, వైద్య సిబ్బందిని నియమించడంతో పాటు ఆసుపత్రిలోని సమస్యలను పరిష్కరించాలని ఐద్వ జిల్లా అధ్యక్షురాలు కందునూరి కవిత, మండల కార్యదర్శి అలవాల సత్యవతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలోని సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తు ఐద్వమండల కమిటి ఆద్వర్యంలో సోమవారం ఆసుపత్రి ఎదుట నిరాహారదీక్షను ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు లక్షలు ఖర్చుపెట్టి ఆసుపత్రి నిర్మాణం చేపట్టి రోగులకు మెరుగైన వైద్యం అందించడానికి సరిపడ వైద్యులు లేకపోవడం లోన లొటారం పైనపటారం అనేసందంగా ఉందన్నారు. ఏజన్సీ మండలం అయినప్పటికి ప్రభుత్వం సరియైన దృష్టిసారించకపోవడంతో అందని ద్రాక్షలో మారిందని, అసలే సిబ్బంది కొరతగా ఉండగా ఇటీవల జరిగిన బదిలీలలో మరికొంత మంది వైద్యులు బదిలీపై వెళ్ళనున్నారని దీంతో వైద్యులు కొరత మరింత పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. వర్షాకాలం ప్రారంభమై సీజనల్ వ్యాధులతో ఒకవైపు గ్రామాలలో సతమతమవు తున్నారని, ఇప్పటికైనా పూర్తి స్థాయి వైద్యలను, మహిళావైద్యులను నియమించిన మెరుగైన వైద్యం అందేలా చర్యలు చేపట్టాలని కోరారు. అనంతరం దీక్షాశిబిరానికి వచ్చిన జిల్లా సపరిండెంట్ వెంకట్రాములకు వనతిపత్రం అందించారు. దీక్షకార్యక్రమంలో ఐద్వ మండల అద్యక్షురాలు మల్లెల నాగమణి, నాయకులు సిహెచ్‌మౌనిక, రమా, వి.పద్మ, సుజాత, పద్మ, ఝాన్సి, అనూష, పెద్దవెంకటేశ్వర్లు, నంద్యా, ఉపేందర్, శ్రీనివాసరావు, నవీన్, తదితరులున్నారు.

## సిపిఐ జిల్లానిర్మాణ కౌన్సిల్‌ను జయప్రదం చేయండి

గార్ల, జూలై15 ప్రభాతవార్త:

ఈనెల18న జిల్లా పరిధిలోని కురవిలో నిర్వహించతలపెట్టిన సిపిఐ జిల్లా నిర్మాణ కౌన్సిల్‌ను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి. విజయసారధి పిలుపునిచ్చారు. సోమవారం మండల పరిధి మద్దివంచ గ్రామంలో ఏర్పాటు చేసిన మండల నిర్మాణ కౌన్సిల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మతతత్వ విధానాలతో ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేస్తు పాలన కొనసాగిస్తుందన్నారు. ప్రజాసమస్యలను గాలికి వదిలేసి కార్పోరేట్ సంస్థల అభ్యున్నతికి కృషి చేస్తుందని ఆరోపించారు. జిల్లా సమగ్రాభివృద్ధికి, ప్రజాసమస్యల పరిష్కారానికి జిల్లా కౌన్సిల్లో భవిష్యత్ కార్యక్రమం రూపొందిస్తామని అన్నారు. కౌన్సిల్ సమావేశంలో అత్యధికంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. జిల్లాకౌన్సిల్ కార్యక్రమంలో రాష్ట్రకార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, రాష్ట్రకార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాస్‌రావు, హాజరుకానున్నారని తెలిపారు. రాష్ట్రసమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్, మండల కార్యదర్శి జంపాల వెంకన్న, సహాయకార్యదర్శి రాగంరమేష్, కట్టెబోయిన భిక్షమయ్య, దూపాటి జనార్ధన్, మహిళా సంఘం మండల కార్యదర్శి వెంటనర్సమ్మ, రాగం సత్యం, ఇల్లుటూరి వెంకన్న, గుగులోత్ భీమ్లు, తదితరులున్నారు.




కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహాముత్తారం

## బిజెపి నాయకుల ముందుస్తు అరెస్ట్

మహాదేవపూర్(కాటారం), జూలై 15, ప్రభాతవార్త



డిఎస్సి వాయిదా వేయాలని గ్రూప్ 1,2 పోస్టులు పెంచాలని డిమాండ్ చేస్తూ నిరుద్యోగులు సచివాలయ ముట్టడికి పిలుపునిచ్చారు. అందులో భాగంగా మహాదేవపూర్ మండలంలోని బీజేవైఎం, ఏబీవీపీ నాయకులను ఆర్ధరాత్రి 11 గంటల సమయంలో భారీ వర్షంలో అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కి తరలించారు. అరెస్ట్ అయినా వారిలో బీజేవైఎం మండల అధ్యక్షులు రాంశెట్టి మనోజ్, జిల్లా ఉపాధ్యక్షుడు లింగంపల్లి జోగేశ్వర్‌రావు, కార్యదర్శి బల్ల సంపత్, ఏబీవీపీ నగర కార్యదర్శి రవితేజ, సుశాంత్, వెంకటేష్, సంజయ్‌లు ఉన్నారు.

## మహాముత్తారంలో అంగన్వాడీ బాట

మహాముత్తారం, జూలై 15, ప్రభాతవార్త



మహాముత్తారం మండల కేంద్రంలో సోమవారం అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. మహాముత్తారం మండల కేంద్రంలో అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ..సోమవారం నుండి ఈనెల 20వరకు ఇట్టి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అంగన్వాడీలో పిల్లలను నమోదు చేసేందుకు గాను అదే విధంగా వారి భవిషతకు పునాది వేయడం కోసం రాష్ట్రప్రభుత్వం ప్రత్యేకంగా చిన్నారుల కోసం ఇట్టి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు అంగన్వాడీ టీచర్లు శ్యామల ఆయాలు, పిల్లల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి పుట్టమధు పరామర్శ

మహాదేవపూర్(కాటారం), జూలై 15, ప్రభాతవార్త



మహాదేవపూర్‌కు చెందిన ఎనగంటి సమ్మయ్య తల్లి ముత్తమ్మ ఇటీవల మరణించగ వారి స్వగ్రామమైన ములుగు జిల్లా నార్లాపూర్‌లో వారి తల్లి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు. మృతురాలి ఆత్మశాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

కాటారం, జూలై 15, ప్రభాతవార్త

సచివాలయం ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో కాటారం మండలంలో బిజెపి, అనుబంధ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని, డీఎస్సీని వాయిదా వేసి గ్రూప్ 1,2 పోస్టులను పెంచాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. అరెస్ట్ అయినా వారిలో నాయకులు ఆత్మకూరు స్వామి యాదవ్, పాగె రంజిత్ కుమార్‌లు ఉన్నారు.

# రైతు సంఘం నాయకులను అడ్డుకోవడం సిగ్గు చేటు

ప్రభాతవార్త- బాలసముద్రం:



ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించే రైతు భరోసా కార్యక్రమానికి అసైలన రైతు సంఘం నాయకులను అనుమతించకుండా కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, కార్పొరేషన్ చైర్మన్లు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను అనుమతించి మాట్లాడుతున్న రాష్ట్ర మంత్రులు ఏఐకేఎఫ్, ఏఐఎడబ్ల్యూఎఫ్ రాష్ట్ర కమటీలు సోమవారం హన్మకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహిస్తున్న రైతు భరోసా కార్యక్రమానికి వెళుతున్న రైతు సంఘం నాయకులను పోలీసులు అడ్డుకోవడం సిగ్గు చేటని అఖిలభారత రైతు సమాఖ్య హన్మకొండ జిల్లా కార్యదర్శి ఎస్‌రెడ్డి హంసారెడ్డి అఖిల భారత వ్యవసాయ కార్మిక సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోనె కుమారస్వామి అన్నారు. ఈ సందర్భంగా హంసారెడ్డి, గోనె కుమారస్వామి మాట్లాడుతూ సోమవారం ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించే రైతు భరోసా కార్యక్రమానికి రైతు సంఘాల నుండి ప్రజాప్రతినిధులుగా హాజరై రైతుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి రావడం జరిగింది కాని రాష్ట్ర మంత్రుల ఆదేశాల మేరకు లోనికి రాకుండా పోలీసులు అడ్డుకున్నారు. వాస్తవికంగా ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా పెట్టినప్పుడు దాదాపు 500 నుండి 6600 మంది రైతు ప్రతినిధులు పాల్గొనే అవకాశం ఉందని కలెక్టర్‌లకు తెలుసుకాని 500మంది కూర్చొని కెపాసిటి హాల్ మాట్లాడకుండా చిన్న హాల్‌లో కూర్చోపెట్టి తూతూ మంత్రంగా కార్యక్రమం నిర్వహిస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం దరణి పోర్టల్‌ను తీసుకొచ్చిన తర్వాత రైతులు అనేక సమస్యలను ఎదుర్కొంటూ పరిష్కారం కొరకు సంవత్సరాల కొద్ది కలెక్టర్ తహసీల్దార్ కార్యాలయాల చుట్టు తిరుగుతున్నారన్నారు. అయినప్పటికి నేటికి పరిష్కారం కాలేదన్నారు. గత ప్రబుత్వం రైతులకు ఎలాంటి భూసమస్యలు లేకుండా సమగ్ర భూసర్వే చేస్తామని పరిష్కారం చేస్తామని హామి ఇచ్చి ఆ హామిని తుంగలో తొక్కి రైతు సమస్యలు గాలికి వదిలేశారన్నారు. దాని ఫలితమే బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని రైతులు ఓడించారన్నారు. రైతుల పక్షాపాతి అయిన రైతుల పట్ల దయచూపి దరణి పోర్టల్‌ను ప్రక్షాలన చేసి రైతుల భూ సమస్యలను వెంటనే పరిష్కరించి రైతు భరోసా పది ఎకరాల లోపు కటాఫ్ పెట్టి ఇవ్వాలని సమగ్ర భూసర్వే చేపట్టి రైతులకుహద్దులను సర్వే నెంబర్లను కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భారత రైతు కూలి సంఘం నాయకులు రాచర్ల బాలరాజు, అఖిలభారత రైతు సమాఖ్య తెలంగాణ రాష్ట్రకమిటి సభ్యులు వక్కల కిషణ్, జిల్లా నాయకులు దామెరకొండ రమేష్, గడ్డం నాగార్జున, మాస్ సావిత్రి, మొగిళి, శ్రీనివాసరావు, రాజు తదితరులు పాల్గొన్నారు.




## కులగణన చేసే వరకు పోరు ఆపేది లేదు

-బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవి కృష్ణగౌడ్

ప్రభాతవార్త- బాలసముద్రం:



రాష్ట్రంలో సమగ్ర కుల గణన చేపట్టి బీసీ రిజర్వేషన్లను జనాభా దమాషా ప్రకారం పెంచే వరకు ఉద్యమాన్ని ఆపే ప్రసక్తే లేదని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణగౌడ్ అన్నారు. ఆదివారం హన్మకొండ ప్రెస్‌క్లబ్‌లో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్‌గౌడ్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి రవికృష్ణగౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కామారెడ్డిలో బీసీలకు తాము అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే సమగ్ర కుల గణన చేపట్టి స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లను పెంచుతామని స్పష్టమైన హామినిచ్చిందని, ఇచ్చిన హామీని ఎన్నికల్లో ప్రకటించిన బీసీ డిక్లరేషన్‌ను ప్రభుత్వానికి గుర్తు చేయడానికి ప్రభుత్వంపైన నిరంతరం ఒత్తిడి పెంచడానికి బీసీ డిక్లరేషన్ ప్రకటించిన కామారెడ్డి నుంచే బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ నేతృత్వంలో బీసీ కుల సంఘాల ఐకాస ఆధ్వర్యంలో సమగ్ర కుల గణన సాధన యాత్రను నిర్వహిస్తున్నామని ఈ యాత్ర ఈ నెల 14న కామారెడ్డి నుంచి ప్రారంభమై కరీంనగర్ వరకు రాష్ట్ర వ్యాప్తంగా 17 రోజుల పాటు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్‌గౌడ్, బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బచ్చు ఆనందం, దాడి మల్లయ్యయాదవ్, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్రధ్యక్షులు బొనగాని యాదగిరి గౌడ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి తౌటం రవీందర్, బీసీ మహిళా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తమ్మెల శోభరాణి, బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా నాయకులు కాసగాని అశోక్‌గౌడ్, పంజాల మధు, ఒడితెల రాము, ఆరగంటి నాగరాజు, కురిమిల్ల శ్రీనివాస్‌గౌడ్, మారగోని రవి తదితరులు పాల్గొన్నారు.

## మన ఊరు మనబడి అభివృద్ధి పనులు చేసిన వారికి బిల్లులు చెల్లించాలి

-ఆర్ఎస్‌పి డిమాండ్

పర్వతగిరి, జులై 15, ప్రభాతవార్త



రాష్ట్రంలో గత కేసీఆర్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మన ఊరు మనబడి పథకం ద్వారా వరంగల్ జిల్లాలో ఉన్న గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేసి స్కూల్ పేరెంట్స్ కమిటీ తీర్మానం ప్రకారం ఆయా గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాల స్కూల్ కాంపౌండ్ వాల్ బిల్డింగులు మరుగుదొడ్లు మూత్రశాలలు మేజర్ మైనర్ రిపేరింగ్ నిర్మాణ పనులు చేసిన వారికి కాంగ్రెస్ ప్రభుత్వం జిల్లా అధికారులు సకాలంలో బిల్లులు చెల్లించి అభివృద్ధి పనులు చేసిన వారిని ఆదుకోవాలని రివల్యూషన్ సోషలిస్టు పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న గ్రామాలలో అభివృద్ధి పనులు చేయాలనే ఉద్దేశంతో కొంతమంది సాధారణ వ్యక్తులు స్కూల్ అభివృద్ధి పనులు చేయడం కోసం అప్పులు తెచ్చి గ్రామంలో ఉన్న స్కూల్ అభివృద్ధి పనులు చేసి నెలలు గడుస్తున్న ఇంతవరకు వారికి సకాలంలో బిల్లులు రాకపోవడంతో వడ్డీకి వడ్డీ పెరగడంతో అభివృద్ధి పనులు చేసి వారి కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మన ఊరు మన బడి నిధులను కాంగ్రెస్ ప్రభుత్వం అమ్మబడి పేరుతో మన ఊరు మనబడి నిధులను మళ్లించడంతో గతంలో పనులు చేసిన వారికి పెండింగ్ బిల్లులు చెల్లించవలసిందిగా జిల్లా కలెక్టర్‌కి విజ్ఞప్తి చేస్తున్నామని లేనిచో జిల్లావ్యాప్తంగా దళిత ప్రయాస సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్‌పి నాయకులు దుబ్బర సరేందర్, బానోతు పుణ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆచార్య సురేష్‌లాల్‌కు సన్మానం

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 15 ప్రభాతవార్త :

కేయూ పాలకమండలి సభ్యులుగా నూతనంగా నియామకమైన క్యాంపస్ కళాశా ప్రిన్సిపాల్ ఆచార్య బి.సురేష్‌లాల్‌ను విశ్వవిద్యాలయ వ్యాయామ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎటీబీటీ ప్రసాద్, వ్యాయామ కళాశాల అధ్యాపకులు డాక్టర్ జేత్య, డాక్టర్ శ్రీధర్‌కుమార్, కుమారస్వామి, శాలువా బోకేతో సన్మానించారు.

## డిప్యూటీ సీఎం ను కలిసిన కేయూ కాంట్రాక్టు అధ్యాపకులు

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 15 ప్రభాతవార్త :

హన్మకొండ పర్యటకు విచ్చేసిన ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను కేయూసీటీఎ జెఏసీ నేతలు ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం కలిసి వినతిపత్రం అందచేశారు. గత కొన్ని సంవత్సరాలుగా రాష్ట్రంలో వివిధ యూనివర్శిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు తక్షణమే స్కేల్‌ను అమలుచేస్తూ రెగ్యులరైజ్ చేయాలని ఈసందర్భంగా కోరారు. అనంతరం నేతలు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం యూనివర్శిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లను నిర్లక్ష్యం చేసి కేవలం డిగ్రీ, జూనియర్ కళాశాల అధ్యాపకులను మాత్రమే రెగ్యులర్‌చేసి తమ జీవితాలను చీకటిలోకి నెట్టివేసిందని ఈసందర్భంగా వాపోయారు. యుజీసీ నియమ నిబంధనలను అన్ని విద్యార్హతలు కలిగిన యూనివర్శిటీ కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లు రాష్ట్రంలో 12 యూనివర్శిటీలలో విద్యాబోధన చేస్తున్నారని, కనీసం వారికి పే స్కేల్స్‌ను కూడా అమలు చేయడం లేదని, గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అసెంబ్లీ సమావేశాలు సందర్భంగా వర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలని భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, సీతక్క లాంటి వారు ఇప్పుడు ప్రభుత్వంలో మంత్రులుగా ఉన్నారని ఇప్పటికైనా తమ సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. కార్యక్రమంలో జాక్‌నాయకులు డా.చిర్ర రాజు, డా.మాదాసి కనకయ్య, డా.మామిడి లింగయ్య, డా.బక్కి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## అమ్మమాట అంగన్‌వాడీ బాట ర్యాలీ

రాయపర్తి, జూలై 15 ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం అమ్మమాట అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో భాగంగా స్కూల్‌నుంచి రాయపర్తి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఐసీడీఎస్ అధికారులు సీడీపీవో దేబోరా, సూపర్‌వైజర్ సత్యవతి మాట్లాడుతూ చిన్నపిల్లలను అంగన్‌వాడీ స్కూల్‌కు పంపించి పౌష్టికాహారం ఇప్పించాలని, అప్పుడే పిల్లల మానసిక శారీరక ఎదుగుదల బాగుంటుందని, పిల్లలకు ప్రభుత్వం చిన్నపిల్లల అంగన్‌వాడీ సెంటర్లలో వారి తల్లిదండ్రుల పేర్లు అధికంగా నమోదు చేయించాలని, పిల్లలకు అంగన్‌వాడీ సెంటర్లలో అందించే పౌష్టికాహారాన్ని అందించాలని తెలిపారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ డాక్టర్ ఐశ్వర్య, హైస్కూల్ హెచ్‌ఎం కృష్ణమూర్తి, అంగన్‌వాడీ టీచర్స్ కృష్ణవేణి, చంద్రకళ, విజయరాణి, శశిరేఖ, ఆశా హెల్పర్స్ స్కూల్ పిల్లలు పాల్గొన్నారు.



## ఇంజనీరింగ్ విభాగాలకు నూతన విభాగాధిపతులు

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 15 ప్రభాతవార్త :






కేయూ ఇన్‌చార్జి వీసీ వాకాటి కరుణ ఆదేశాల మేరకు కేయూ ఇంజనీరింగ్ సబ్జెక్టులో నూతనంగా విభాగాలను ఏర్పాటు చేశారు. ఈ నూతన విభాగాలకు విభాగ అధిపతులను నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి నియామక పత్రాలు జారీచేశారు. వీరిలో మెకానిక్ ఇంజనీరింగ్ విభాగంకు విభాగ అధిపతిగా విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కళాశాల (కో ఎడ్యుకేషన్)లో సహాయ ఆచార్యులుగా పనిచేస్తున్న డాక్టర్ సిహెచ్.రాధికను అదేవిధంగా డాక్టర్ రాధిక సివిల్ ఇంజనీరింగ్ విభాగ ఇన్‌చార్జి విభాగ అధిపతిగా కూడా కొనసాగుతారు. కొత్తగూడెం ఇంజనీరింగ్ కళాశాలలో పనిచేస్తున్న కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగ సహాయ ఆచార్యులు డాక్టర్ ఎన్.రమణను కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగ అధిపతిగా, కొత్తగూడెం ఇంజనీరింగ్ కళాశాలలో సహా ఆచార్యులుగా పనిచేస్తున్న డాక్టర్ కె.బిక్షాలును ఎలక్ట్రానిక్ అండ్ కమ్యునికేషన్ ఇంజనీరింగ్ విభాగ అధిపతిగా, కొత్తగూడెం ఇంజనీరింగ్ కళాశాలలో పనిచేస్తున్న డాక్టర్ టి.జగన్మోహన్‌రాజును ఎలక్ట్రానిక్స్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగ అధిపతిగా నియామకం చేశారు. నూతనంగా వివిధ విభాగాలకు విభాగ అధిపతులుగా బాధ్యతలను స్వీకరించిన వారు వారి వారి పనిచేసే ప్రదేశం నుంచే విభాగ అధిపతి బాధ్యతలు నిర్వహిస్తారని ఆ ఉత్తర్వులులో పేర్కొన్నట్లు రిజిస్ట్రార్ వెల్లడించారు. వీరిని పలువురు బోధన బోధనేతర సిబ్బంది, పరిశోధకులు విద్యార్థులు అభినందించారు.

# సకాలంలో సాగు చేయక అకాలంలో నష్టాలు





అకాల వర్షాలతో వరి పంటలకు నష్టం
ముందస్తు వరినాట్లు వేస్తే ఇబ్బందులు ఉండవు
వ్యవసాయ అధికారులు, ఇరిగేషన్ అధికారులు
రైతులను సమన్వయం చేసి అవగాహన కల్పించాలి
ముందస్తు సాగుకు రైతుల ను సన్నద్ధం చేయాలి

***ములుగు, జూలై 15, ప్రభాతవార్త :***

ములుగు జిల్లాలో రైతులు వరినాట్లు సకాలంలో వేయకపోవడంతో తీవ్ర నష్టాలపాలవుతున్నారు. వర్షాకాలం సీజన్‌లో జూన్ మాసంలో వరినార్లు పోసుకొని జూలై మాసంలో వరినాట్లు వేసుకుంటే వరి పంటల కోతల సమయంలో ఎలాంటి సమస్యలు ఎదుర్కొనేలేరు. దీనితో పంటలకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా దిగుబడి సైతం అధికంగా వచ్చి ఆర్థికంగా నిలదొక్కుకుంటారు. ములుగు జిల్లాలో ప్రధాన చెరువులైన రామప్ప సరస్సు, లక్నవరం సరస్సు, నర్సింహసాగర్ ప్రాజెక్టు, మారేడుగొండ చెరువులతో పాటు వందల సంఖ్యలో మధ్య తరహా చెరువుల కుంటలు ఉన్నాయి. ప్రధానంగా రామప్ప, లక్నవరం చెరువులో సాగునీరు ఎప్పటికీ అందుబాటులో ఉంటాయి. రామప్ప చెరువును రిజర్వాయరు చేయడంతో ప్రతి సీజన్‌లో సుమారు అధికారికంగా 5,500 ఎకరాలు, అనధికారికంగా మరో రెండు వేల ఎకరాల ఆయకట్టులో వరి పంటను సాగు చేస్తున్నారు. అయితే ప్రతి ఏటా రైతులు వరి నార్లు ఆలస్యంగా పోయడంతో వరినార్లు ఎదగడం ఆలస్యం అవుతుంది. నీటిపారుదల శాఖ అధికారులు వరినార్లకు నీరును ఆలస్యంగా విడుదల చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. సరైన సమయంలో వరినార్లు పోస్తే వరినార్లు నెలరోజుల సమయంలో వరినార్లు ఎదిగి నాట్లు వేయవచ్చు. వరినార్లు ఎదిగితే సకాలంలో నాట్లు వేసుకునేందుకు ఆయకట్టు రైతులు దుక్కులను తయారు చేసుకుంటారు. గత కొన్నేళ్లుగా రామప్ప సరస్సు ఆయకట్టు పరిధిలో వరినార్లు జూలై నెల మొదటి వారం నుండి నెలాఖరు వరకు పోస్తున్నారు. దీనితో వరినాట్లు ఆగస్టు నెలలో కొన్ని సందర్భాల్లో సెప్టెంబర్ నెలలో వేస్తారు. రైతులందరూ ఒకే సారి వరినాట్లు వేసే సమయంలో కూలీల కొరత ఉండటంతో వరినార్లు ముదిరిపోయి, వరినాట్లు ఆలస్యమవుతున్నాయి. రైతులు దాదాపు అందరు కూడా సన్న రకం ధీర్ఘకాలిక వంగడాలు సాగు చేస్తుండటంతో నవంబర్ నెలాఖరులో వరికోతలు ప్రారంభమవుతున్నాయి, వరినాట్లు ఆలస్యం కావడం వలన తెగుళ్ల ఎక్కువగా ఆశిస్తాయి. అకాల వర్షాలు వచ్చి వరి పంటలు పూత దశలో కురిసే వర్షాలతో కొంత నష్టం జరుగుతుండటం, వరి కోతల సమయంలో అకాల వర్షాలు కురువడం వలన పంటలు తీవ్రంగా నష్టపోతున్నాయి. వరికోతల దశలో ఎలాంటి వర్షాలు కురువక పోతే ట్రైర్ల మిషన్‌లతో వరిపైరును తక్కువ ఖర్చుతో నూర్పిడి చేసి అవస్థలు లేకుండా బయట పడతారు. ఒకవేళ వరి కోతల సమయంలో అకాల వర్షాలు కురిస్తే నీటితో భూమి తడిచి, ఎంతకు తడారక భూమి ఎండకపోవడంతో రైతులు వరికోత చైన్‌ల మిషన్లు ఆశ్రయించాల్సి వస్తుంది. ట్రైర్ల వరికోత యంత్రాలైతే గంటకు రూ. 2 వేల ఖర్చు రాగా చైన్ మిషన్‌ల కారణంగా ఎకరాకు సుమారు రూ. 5 వేల ఖర్చు వస్తుంది. ఇంతే కాక వర్షాలకు వరి గొలుసులు నేలవాలి వర్షపు నీటికి మొలకలు వస్తుండటంతో సరైన గిట్టుబాటు ధర రాక రైతులు నష్టపోతున్నారు.

# ఐటిడిఏలో అధికారుల ఇష్టారాజ్యం

ఏళ్ల తరబడిగా ఒకే చోట విధులు
నిబంధనలను తుంగలో తొక్కుతున్న వైనం
ఐటిడిఏ అధికారులపై చర్యలు తీసుకోవాలి
ఐటీడీఏ పాలకమండలి సమావేశం నిర్వహించాలి
గిరిజన సంక్షేమ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు
ఎస్సీ ఎస్టీ జిల్లా కమిటీ సభ్యులు మహేష్ నాయక్

***ములుగు, జూలై 15, ప్రభాతవార్త :***



ఐటీడీఏలో అధికారులు ఏళ్ల తరబడి ఒకే చోట విధులు నిర్వహిస్తూ తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని గిరిజన సంక్షేమ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు నూనావత్ మహేష్ నాయక్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో జిల్లా గిరిజన సంక్షేమ సేవా సమితి కార్యాలయంలో సోమవారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూనావత్ మహేష్ నాయక్ మాట్లాడుతూ ఐటీడీఏలో కొంత మంది అధికారులు నిబంధనలకు విరుద్ధంగా ఏళ్ల తరబడి విధులు నిర్వహిస్తూ తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఐటీడీఏ పరిధిలోని గిరిజనులకు ప్రభుత్వ నిబంధనల మేరకు సేవలందించాల్సి ఉండగా, అందుకు విరుద్ధంగా పనిచేస్తూ సామాన్యులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం అందిస్తున్నటువంటి సంక్షేమ ఫలాలను సామాన్య ప్రజలకు అందకుండా దళారుల అనుసంధానంతో ఇష్టానుసారంగా పనిచేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. టీడీఏలో కొంత మంది స్వార్థ పూరిత అధికారులు తమ కనుసైగల్లో మధ్యవర్తులను ఏర్పాటు చేసుకొని గిరిజనులకు అందాల్సిన ప్రభుత్వ ఫలాలను వారికి చేరకుండా తప్పుదోవ పట్టిస్తూ అర్హులైన వారికి అన్యాయం చేస్తున్నారని నూనావత్ మహేష్ నాయక్ ఆరోపించారు. ఐటీడీఏలో వచ్చిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి వారికి అవగాహన కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని అన్నారు. జిల్లా స్థాయిలో కలెక్టరేట్ ఎంత ముఖ్యమో గిరిజనులకు ఐటీడీఏ కూడా అంతే ముఖ్యమని, గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఐటీడీఏ ద్వారా ఆశించిన ఫలితాలు రావడం లేదని ఆయన ఆవేదన చెందారు. సమస్యల పరిష్కారం కోసం ఏళ్ల తరబడి ఐటీడీఏ చుట్టూ తిరుగుతున్న ఫలితం లేకుండా పోతుందని గిరిజన బిడ్డలు గగ్గోలు పెడుతున్నారని మహేష్ నాయక్ తెలిపారు. ఐటీడీఏ లో ప్రజలు ఇచ్చే ఫిర్యాదులను సైతం స్వీకరించలేని స్థితిలో ఉన్నారంటే వారు ఏ స్థాయిలో దళారులతో చేతులు కలిపారో అర్థమవుతుందని అన్నారు. ఇప్పటి వరకు పాలక మండలి సమావేశం నిర్వహించకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా జిల్లా మంత్రి డా. సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్ చొరవ తీసుకొని ఆదివాసీ బిడ్డలకు న్యాయం జరిగేలా చూడాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో గిరిజన సంక్షేమ సేవా సమితి నాయకులు అశోక్, మురళి, పవన్, చంటి, దత్తు, రాందాస్, లాల్ సింగ్, రాహుల్, శ్రీకాంత్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ములుగు తహసీల్దార్‌కు ముదిరాజుల వినతి

**ములుగు, జూలై 15, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు బండ ప్రకాశ్ పిలుపు మేరకు ములుగు ముదిరాజులు ములుగు తహసీల్దార్‌కు సోమవారం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల మేనిఫెస్టోలో ముదిరాజులను బీసీ డి నుండి బీసీ ఏ లోకి మార్చుటకు మేనిఫెస్టోలో చేర్చడని, మినిస్ట్రీలో ఉన్న అంశాలను అమలుపరుచాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి ముదిరాజుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫిషరీస్ ప్రెసిడెంట్ సాదు రఘు, గౌరవ అధ్యక్షులు వెంకట మల్లయ్య, జిల్లా డైరెక్టర్లు సాద శంకర్, అలువాల ఐలయ్య, రెడ్డి నరసయ్య, బండి నరసయ్య, కోటయ్య, బొమ్మడ రాజయ్య, ఎద్దు రాజ్ కుమార్, సారంగపాణి, పిట్టల స్వామి, రెడ్డి గణపతి తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## వార్త కథనానికి స్పందించిన అధికారులు

### ట్రాన్స్‌ఫార్మర్‌కు రక్షణ కంచె ఏర్పాటు



**వెంకటాపూర్, జూలై 15, ప్రభాతవార్త :** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేట సమీపంలోని రామప్ప సరస్సు వద్ద ఉన్న హరిత హోటల్ వద్ద ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌కు అధికారులు స్పందించి ఇనుప జాలీతో రక్షణ కంచె ఏర్పాటు చేశారు. వార్త జిల్లా టాబాయిడ్ లో రామప్ప హరిత హోటల్ వద్ద విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌తో పొంచి ఉన్న ప్రమాదం అనే శీర్శికన కథనం ప్రచురితమైంది. దీనితో వెంటనే స్పందించిన విద్యుత్ అధికారులు ఉదయాన్నే హరిత హోటల్ వద్దకు వచ్చి ఇను కంచె జాలీలను తీసుకు వచ్చి రక్షణ కంచె ఏర్పాటు చేశారు. వార్త దినపత్రికలో వచ్చిన కథనంపై స్పందించి వెంటనే పనులు పూర్తి చేసిన అధికారులకు పర్యాటకులు కృతజ్ఞతలు తెలిపారు.

## తహసీల్దార్‌కు ముదిరాజుల వినతి పత్రం

***వెంకటాపూర్, జూలై 15, ప్రభాతవార్త :***



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మండల తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రాలు సమర్పించడానికి తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బండ ప్రకాశ్ పిలుపుమేరకు సోమవారం ముదిరాజ్ కులస్తులు వెంకటాపూర్ తహసీల్దార్ సదానందం కు వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు బిసి డి నుండి బిసి ఏ లోకి మార్చుతామని మానిఫెస్టోలో పెట్టారని, ఇచ్చిన హామీ మేరకు అమలు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ములుగు డిస్ట్రిక్ట్ ఫిషరీస్ అధ్యక్షులు సాదు రఘు, జిల్లా డైరెక్టర్లు అల్వాల ఐలయ్య, సాద శంకర్, ముదిరాజ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రెడ్డి నరసయ్య, పిట్టల వెంకటస్వామి, గౌరవాధ్యక్షులు శానబోయిన వెంకట మల్లయ్య, బండి నరసయ్య, ఎద్దు రాజ్ కుమార్, గోంద సారంగపాణి, బొమ్మడ రాజయ్య, రెడ్డి గణపతి తదితరులు పాల్గొన్నారు.

## నర్సింగాపూర్‌లో అమ్మమాట అంగన్‌వాడీ బాట




**వెంకటాపూర్, జూలై 15, ప్రభాతవార్త :** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం లోని నర్సింగాపూర్ గ్రామంలో అంగన్‌వాడీ టీచర్ ఎర్రబెల్లి సరోజన ఆధ్వర్యంలో సోమవారం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పోలం లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలకు ఇటీవల కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారని అన్నారు. మూడు సంవత్సరాల పైబడిన పిల్లల నుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లలను అంగన్‌వాడీలో చేర్పించాలని, ఐదు సంవత్సరాలు పైబడిన పిల్లలను ప్రాథమిక పాఠశాలలో చేర్పించాలని తెలిపారు. అమ్మ మాట అంగన్‌వాడీ బాట కార్యక్రమం ఈ నెల 15 వ తేదీ నుండి 20 వ తేదీ వరకు నిర్వహించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎండీ. సర్వర్ అహ్మద్, పంచాయతీ సెక్రటరీ అనిత, విఒ. రమాదేవి, అంగన్‌వాడీ ఆయా భవాని, కారోబార్ కార్తీక్, కళ్యాణి, శ్రీలేఖ, వైష్ణవి, వాణి, నిహారిక, అశ్విని, స్రవంతి, వినోద, అంగన్‌వాడీ విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# సరిహద్దులు దాగుతున్న పేదోడి బియ్యం

- సివిల్ సప్లై అధికారులు స్థానికంగా ఉండకపోవడమే అక్రమార్కులకు వరంగా మారిందా?
- జిల్లా కేంద్రానికి దూరంగా రాకపోకలు సాగిస్తున్న అధికారులు బియ్యం దందాను ఆపలేకపోతున్నారా?

ముులుగు జిల్లాలో కొందరు మిల్లర్లకు కాసులు కురిపిస్తున్న పిడిఎస్ బియ్యం.






**ములుగు క్రైమ్, ప్రభాతవార్త :**

ములుగు జిల్లాలో కొందరు మిల్లర్లకు పిడిఎస్ బియ్యం కాసులు కురిపిస్తుందనే మాట ప్రతి నోటా వినబడుతుంది. జిల్లాలో రేషన్ బియ్యం అక్కమ రవాణా మూడు బస్తాలు ఆరుమూటలుగా విరాజిల్లుతుంది. అడ్డు అదుపు లేకుండా సాగుతున్న ఈ అక్రమ దందాకు అడ్డుకట్ట వేయలేని స్థితిలో సివిల్ సప్లై అధికార యంత్రాంగం ఉందని ప్రజలు అంటున్నారు. పూర్తిగా గిరిజన ప్రాంతమైన ములుగు జిల్లాలో ముఖ్యంగా తాడువాయి మండలం కేంద్రంగా ఉన్న కాపురం గ్రామం, పసర గ్రామం, మంగపేట మండలం, వెంకటాపురం (నూగూరు) గ్రామాలలో ఉన్న రైస్ మిల్ యాజమాన్యంఈ పిడీఎస్ బియ్యం అక్రమ రవాణా దందాకు మందు వరుసలో నిలుస్తున్నారనే కథనాలు ప్రచారంలో ఉన్నాయి. ఇంటీవల మంగపేట మండలం కమలాపురం గ్రామంలో ఒక ఇంట్లో రేషన్ బియ్యం అక్రమంగా నిల్వ చేస్తున్నారనే ముందస్తు సమాచారంతో మంగపేట మండల ఆర్ఐ శ్రీనివాస్ ఆ ఇంటిలో తనిఖీ చేయ్యగా అక్రమంగా నిల్వ చేసిన 28 బస్తాల (మూటలతో కలిపి) రేషన్ బియ్యం పట్టుబడ్డాయి అక్రమంగా నిలువచేసిన ఈ బియ్యం 7 క్వింటాల్ 13 కేజీలు ఉన్నట్లు అధికారులు ధ్రృవీకరించారు. పట్టుబడ్డఈ రేషన్ బియ్యాన్ని పంచనామా చేసి కమలాపురంలో రేషన్ డీలర్ షాపులో అప్పగించడం జరిగింది. పట్టుబడకుండా ఉన్న పిడిఎస్ బియ్యం నిలువలు అర్ధరాత్రి గుట్టు చప్పుడు కాకుండా సరిహద్దులు దాటుతూనే ఉన్నాయి. అమాయక గిరిజనులను మభ్యపెట్టి పిడిఎస్ బియ్యాన్ని వారి వద్ద నుండి కొనుగోలు చేసి సన్న బియ్యంకు అనుకూలంగా ఉన్న బియ్యాన్ని రిసైక్లింగ్ చేస్తూ ఎక్కువ ఖరీదు పెట్ట వినియోగదారులు కొనే బియ్యంలో కలిపి అమ్ముతున్నట్లుగా పెద్దఎత్తున ఆరోపణలు వస్తున్నాయి. పేదల నుంచిసేకరించిన దొడ్డు బియ్యాన్ని పెద్ద సైజు నూకలుగా మార్చి ఏటూరునాగారం వయా వెంకటాపురం (నూగూరు) మీదుగా చర్ల మండలంలోని లక్ష్మీపురం గ్రామం మీదుగా అడ్డదారిలో చింతూరు నుండి ఆంధ్రప్రదేశ్‌లోని తాడేపల్లిగూడెం పరిసర ప్రాంతాలలోని కోళ్లఫారంలకు అధిక ధరకు విక్రయించి లబ్ధిపొందుతున్నారు. ములుగు జిల్లాలో ప్రతినెల 15వ తేదీ నుండి 30వ తేదీ వరకు పెద్ద ఎత్తున కొద్ది పీడిఎస్ బియ్యం అక్రమ రవాణా జరగుతున్న అధికారులకు పట్టుబడకపోవడం హాస్యాస్పదంగా ఉంది. బియ్యం అక్రమ రవాణా జరుగుతున్న విషయం అధికారులకు తెలియజేసిన స్పందించిన స్థితిలో ఉన్నారనీ ప్రజలు అంటున్నారు. విధి నిర్వహణలో స్థానికంగా అందుబాటులో ఉండాల్సిన డిప్యూటీ తహశీల్ సివిల్ సప్లై అధికారులు వారి పని చేసే కేంద్రానికి దూరంగా ఉంటూ విదులు నిర్వహిస్తుండడం కూడా రేషన్ బియ్యం అక్రమ దందాకు అడ్డు అదుపు లేకుండా పిడిఎస్ బియ్యం తరలిస్తున్న పట్టించుకునే నాథుడే లేడని ప్రజలు ఆరోపిస్తున్నారు. పిడిఎస్ బియ్యం ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి రాష్ట్ర ప్రభుత్వం పేదలకు చేరాలని ధృఢ సంకల్పంతో ఉంటే అధికారుల నిఘా లోపం వలన కోట్లాది రూపాయల విలువైన బియ్యం ప్రతి నెల దళారుల పాలవుతుంది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ పిడిఎస్ బియ్యం అక్రమవ రవాణాకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.




## వార్త కథనానికి స్పందన

### ఈ నీరు సురక్షితమేనా..?

**ములుగు, జూలై 15, ప్రభాతవార్త :**






అని సోమవారం వార్త దినపత్రికలో వచ్చిన కథనానికి మిషన్ భగీరథ అధికారులు ఈఈ సుభాష్, డిఈ వెంకట సతీష్, పంచాయితీ అధికారులు స్పందించారు. మంగపేట మండలం, బ్రాహ్మణపల్లి గ్రామ పంచాయితీలో ఉన్న బండారు గూడెం అనే గిరిజన కుగ్రామంలో మురికినీటితోనిండిన వాటర్ ట్యాంక్ పరిసరాలను మిషన్ భగీరథ అధికారులు పరిశీలించారు. కలుషిత నీటితో భయాందోళనలో ఉన్న గిరిజనగూడెం ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించే దిశగా చర్యలు చేపట్టారు. మల్లూరు గ్రామ పంచాఇయతీ కార్యదర్శిగా ఉంటూ మండల పంచాయితీ ఇంచార్జ్ అధికారిగా బాధ్యతలు నిర్వహిస్తున్న కిషోర్ ఆదేశాలో బ్రాహ్మణపల్లి గ్రామంపంచాయితీ సెక్రటరీ హేమంత్ రెండు మిషన్ భగీరథ వాటర్ ట్యాంకుల చుట్టూ నిల్వ ఉన్న నీరు బయటకు వెళ్లేందుకు గ్రామ పంచాయితీ సిబ్బంది చేత కాలువలు శుభ్రం చేశారు. మురికి నీటి మధ్యన అంగన్వాడి కేంద్రం చుట్టూ ఉన్న మురికినీటిని కాలువల ద్వారా బయటికి పంపించారు.

## యునెస్కో గుర్తింపు పొందిన రామప్పపై పురావస్తు శాఖ అధికారుల తీవ్ర నిర్లక్ష్యం

రామప్పలో శివాలయంపై కూలిన భారీ వృక్షం
పట్టించుకోని ఆర్కియాలజీ అధికారులు
పర్యాటకుల నుండి వెల్లువెత్తుతున్న విమర్శలు
ఆలయంపై పడిన వృక్షాన్ని వెంటనే తొలగించాలి

**వెంకటాపూర్, జూలై 15, ప్రభాతవార్త : ములుగు** జిల్లాలో వెంకటాపూర్ మండలం పాలంపేట శివారులో గల రామప్ప సరస్సు పాత గెస్టు హౌజ్ వద్ద గల శివాలయంపై భారీ వృక్షం కూలిపోయింది. గత పదిహేను రోజుల క్రితం ఈదురు గాలితో కురిసిన భారీ వర్షానికి దేవాలయం ప్రక్కన ఉన్న భారీ వృక్షం కూలి పోయింది. కనీసం అటువైపు కూడా పురావస్తు శాఖ అధికారులు తొంగిచూడక పోవడం విడ్డూరంగా ఉంది. రామప్ప దేవాలయం, సరస్సుకు వచ్చే పర్యాటకులు శివాలయంపై పడి ఉన్న చెట్టును అధికారులు తొలగించకపోవడంతో పలు విమర్శలు చేస్తున్నారు. కాకతీయులు నిర్మించిన రామప్ప దేవాలయాన్ని, దానితో పాటు ఉన్న సుమారు 30 ఉప ఆలయాలను కాపాడే బాధ్యత పురావస్తు శాఖ అధికారులది. రామప్పలో పురావస్తు శాఖ అధికారి కార్యాలయం సిబ్బంది కూడా ఉంటారు. అయితే




రామప్ప సరస్సు కట్టపై ఉన్న పాత గెస్టు హౌజ్ వద్ద శివాలయంపై వృక్షం కూలిపోయి దేవాలయం సరిగా కనిపించడం లేదు. గతంలో ఈ గుడిలో వజ్రాలు ఉండవచ్చునని స్మగ్లర్లు నంది తలను ధ్వంసం చేశారు. ఇక అప్పటి నుండి దేవాలయం నిరాధారణకు గురవుతూ వస్తుంది. ఈ దేవాలయంలో ఉమ్మడి వరంగల్ జిల్లా, కరీంనగర్ జిల్లాలకు చెందిన ప్రేమ జంటలు, రెండవ వివాహం జరుపుకునే వారు, నిరుపేదల పెళ్లిళ్లు జరుగుతాయి. ఈ దేవాలయంపై భారీ వృక్షం పడటంతో ఆలయంలోకి వెళ్లలేక పోతున్నారు. ఇప్పటికైన పురావస్తు శాఖ అధికారులు స్పందించి వెంటనే దేవాలయంపై కూలిన చెట్టును తొలగించాలని పలువురు కోరుతున్నారు.

## పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

అనారోగ్య సమస్యలు తలెత్తితే
ఏఎన్ఎం లను సంప్రదించాలి
పీ.హెచ్.సి వైద్యులు చీర్ల శ్రీకాంత్

**వెంకటాపూర్, జూలై 15, ప్రభాతవార్త :** పరిసరాలతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని వెంకటాపూర్ ప్రాథమిక వైద్యులు చీర్ల శ్రీకాంత్ అన్నారు. వెంకటాపూర్ మండలంలోని రామంజాపూర్ శివారులోని చెంచు కాలనీ లో గల ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్‌లో సోమవారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. విద్యార్థినీలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచింతంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినీలను ఉద్దేశించి డా. శ్రీకాంత్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతతో పాటు విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, అప్పుడే వ్యాధులు దరిచేరవని తెలిపారు. విద్యార్థులకు వేడి వేడి ఆహార పదార్థాలు పెట్టాలని, వంటశాల పరిశుభ్రంగా ఉంచాలని, దోమలు, ఈగలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఏమైనా అనారోగ్య సమస్యలు తలెత్తితే వెంటనే స్థానిక ఏఎన్ఎం ను సంప్రదించాలని, సమస్య మరింత జఠిలమైతే మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డా. భవ్య, సిహెచ్ఓ సదానందం, ఏఎన్ఎంలు స్వర్ణలత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## వృద్ధ దంపతులకు న్యాయం చేసిన వరంగల్ జిల్లా కలెక్టర్

**వరంగల్ క్రైమ్, ప్రభాతవార్త:** తన విధి నిర్వహణలో భాగంగా నిత్యం బిజీగా ఉండే వరంగల్ జిల్లా కలెక్టర్ మానవతా దృక్పథంతో ఎన్నో ఏళ్లుగా బాధలు పడుతున్న వృద్ధ దంపతులకు న్యాయం చేసింది. వరంగల్ జిల్లా సంగెం మండలం తీగరాజపల్లి గ్రామానికి చెందిన వయోవృద్ధులు ఇరువాల సమ్మక్క మల్లయ్య అనే దంపతులకు వారి యొక్క కుమారు చందర్‌రావు మరియు చిరంజీవి గత 20 సంవత్సరాల నుండి వారిని ఆస్తికోసం ఇబ్బందులు పెడుతున్నారు. వారికి ఉన్న 15 ఎకరాలలో ఇద్దరు కొడుకులకు చెరి సగం ఇవ్వగా మిగితా 5 ఎకరాలు వారి పోషణార్థం ఆ వృద్ధ దంపతులు ఉంచుకున్నారు. వారికిచ్చిన ఐదుఎకరాలు చాలదన్నట్లు తల్లిదండ్రుల పేరు మీద ఉన్న ఐదుఎకరాలు కూడా ఈమ పేరు మీద రాయాలని తల్లిదండ్రులను చాలా ఇబ్బందులు పెడుతూ తిట్టడం,కొట్టడం లాంటివి చేయడంతో విసుతు చెందిని ఆదపంతులు చేసేదేమి లేక చివరికి వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదకు సోమవారం తమ బాధ ని విన్నవించుకోవడం జరిగింది. వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ ఆవృద్ధ దపంతులకు తగినన్యాయం చేయాల్సిందిగా జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆదేశానుసారం ఎఫ్ఆర్ఓ మరియు సఖి సిప, ఆర్డిఓ మరియు ఏసిపి మామునూరు గార్లకు జరిగిన విషయం గురించి వివరించి విడివిడిగా పిటీషన్ ఇప్పించడం జరిగింది. కలెక్టర్ మరియు జిల్లా సంక్షేమ శాఖ అధికారి సూచనలమేరకు ఆ వృద్ధ దంపతులను తాత్కాలికంగా ఓల్డ్ ఏజ్ హోమ్‌లో పెట్టడం జరిగింది. పర్వతగిరి సిఐ మరియు సంగె ఎస్సైల ఆధ్వరనంయలో కొడుకులని మరియు వృద్ధ దంపతులని పిలిపించి వారికి కౌన్సిలింగ్ ఇచ్చి తల్లి దండ్రుల పేరు మీద ఉన్న రెండు ఎకరాలు ఇద్దరు కూతుళ్ళకు మిగిలిన మూడు ఎకరాలు మాత్రం వీళ్ళ తధానంతరం మాత్రమే కొడుకులకి వచ్చేలా తీర్మానం చేసి వారి కుమారులను ఒప్పించారు. దీనికి ఇరువురు అంగీకరించ,డం తో సమస్య సద్దుమణిగింది. అలాగే అధికారుల ఆధ్వరనంయలో కొడుకులకు మెయింటెనెన్స్ వెల్ఫేర్ అఫ్ పేరెంట్స్ అండ్ సీనియర్ సిటిజన్స్ ఆక్ట్ గురించి వివరించి చెప్పడం జరిగింది. తదుపరి వృద్ధ దపంతులను కలెక్టర్ ముందు హాజరు పరచగా అన్ని పరిశీలించి స్థానిక ఎస్ఐ మరియు పంచాయితీసెక్రెటరీ ఆధ్వర్యలో వీరికి సంక్షేమం చూడాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. వృద్ధ దంపతులు సమస్యను వెంటనే స్పందించి మానవతాదృక్పథంతో వ్యవహరించిన కలెక్టర్‌ను పలువురు అభినందించారు.



# ఇంకెన్నాళ్లో ఈ రోడ్డు కష్టాలు ....?

**శతాబ్దాలు గడుస్తున్నా సమస్యపై పట్టింపేది**
**ఆ ఐదు గ్రామాల ఆదివాసీలు ఈ రోడ్డు నుండే వెళ్లాలి**
**అటవీశాఖ అధికారులు అడ్డుపడి రోడ్డు వేయనీయడం లేదు**
**గిరిజనుల వేదనలు అరణ్యరోధనగానే మిగిలింది**
**మంత్రి సీతక్క చొరవ చూపి రోడ్డునిర్మాణానికి చర్యలు చేపట్టాలి**




మేడారం, జూలై 15, (ప్రభాతవార్త):

ఇంకన్నాళ్లో రోడ్డు కష్టాలు అని పోచాపురం, బంధాల, అల్లిగూడెం, బొల్లెపల్లి, గిరిజనులు ప్రశ్నిస్తున్నాన్నారు. మా గ్రామాలు ఏర్పడి చాలా ఏళ్ల అయింది. ప్రస్తుతం మారు మూల గ్రామాలలో బీటి రోడ్డు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసస్తుంది. ఎక్కడెక్కడో జిల్లాలలోని మారు మూల అడవి గ్రామాల్లో బీటి రోడ్లను నిర్మిస్తున్నారు. ములుగు జిల్లాలోని తాడ్వాయి మండల పరిధిలోని పోచాపురంకు రోడ్డును మాత్రం నిర్మించడం లేదంటున్నారు. కొడిసెల దాటాక 3. కి. మీటర్ల దూరంలో పోచాపురం వెళ్లే బాట ఉంటుంది. సాధారణంగా ఉన్నటువంటి రాళ్లు తేలిన ఈ రోడ్డు ద్వారా చిన్న చిన్న వాగులు, వర్రెలు దాటి 5. కి. మీటర్లు వెళితేనే పోచాపురం దర్గా గుట్ట వస్తుంది. బైక్‌లు ఉన్నవారు వాటి ద్వారా వెళ్తుంటారు. వర్షాకాలం అయితే వాగులు, వర్రెల ప్రవాహానికి దాటేది ఉండదు. మూడు నెలలకు సరిపడే వంట సరుకులు ఒకసారే తెచ్చుకుంటాము. విద్యార్థులు, బ్యాంకులకు వెళ్లే రైతులు, మహిళలు ఆటోల ద్వారా మొరం రోడ్డు నుండే ఇబ్బందులు పడుతూ కొడిసెల క్రాస్‌కు చేరకుంటారు. గడిచిన 100 సంవత్సరాల కాలంగా ఇదే కష్టాలు పడుతున్నాం. బొల్లెపల్లి, అల్లిగూడెం, నర్సాపురం గ్రామాల్లో ఎవరైనా వ్యాధులు ప్రబలి అవి ఎక్కువయితే ట్రాక్టర్ల ద్వారా తీసుకొని పక్కకు తీసుకొని వస్తుంటాము. అప్పటికే వ్యాధి విషమించినవారైతే మార్గం మధ్యలోనే ప్రాణాలు విడిచిన సందర్భాలుకూడా ఉన్నాయి. రెండు రోజుల క్రితం స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క వచ్చి వెళ్లిన మరసటి రోజే బంధాలకు చెందిన గర్భిణి నెలలు నుండి డెలవరీ కోసం పోచాపురం వైద్యశాలకు వచ్చారు. అప్పటికే ఆమెకు పురిటి నొప్పులు విష మించాయి. చేసేది ఏమీ లేక పక్కకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. అందు బాటులో ఉన్న డా. గౌతమ్ ఆమెకు వైద్య పరీక్షలు చేసి మందులు ఇచ్చి కాపాడారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం ములుగు ఆస్పత్రికి వెళ్లాలని సూచించారు. రోడ్డు పరిస్థితి అధ్వాన్నంగా ఉండటంతో అందరికీ ఇదే పరిస్థతి నెలకొందని పలు గ్రామాల ప్రజా ప్రతినిధులు, ప్రజలు వాపోతున్నారు. అటవీశాఖ అధికారులు రోడ్డు పనులను అడ్డుకుంటున్నారు. మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఆమె దృష్టి సారించి రోడ్డు నిర్మాణానికి కృషి చేయాలని కోరుతున్నారు.

# వనమహోత్సవ లక్ష్యం 100 శాతం పూర్తిచేయాలి

**మొదటి పేజి తరువాయి**

ములుగు మండలంలోని ఇంచర్ల ఎర్రి గట్టమ్మ వద్ద 63 హెక్టార్ల విస్తీర్ణంలో ఉన్న గట్టమ్మ ఏకో పార్కులో మంత్రి సీతక్క 75వ వనమహోత్సవం కార్యక్రమములో భాగంగా జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, ఎస్పీ శభరీష్, సీసీఎఫ్ ప్రభాకర్, ఐఎఫ్ఎస్‌లతో కలిసి మొక్కలను నాటారు. ప్రతి ఒక్కరూ చెట్లు నాటాలని, ప్రభుత్వ ఖాళీ స్థలాలలో అధికారులు ప్రజా ప్రతినిధులు కలిసి చెట్లు నాటే కార్యకరమాలను దిగ్విజయం చేయాలని అన్నారు. నాటిన మొక్కలకు ట్రీ గార్డ్ ఏర్పాటు చేసి రక్షణ చర్యలు తీసుకొని మొక్కలను సంరక్షించాలని పేర్కొన్నారు. ప్రజల కోసం ఇంచర్ల గ్రామ సమీపంలోని ఎర్ర గట్టమ్మ వద్ద అర్బన్ పార్క్ ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉదన్నారు. మానవ సమాజం అటవీ ప్రాంతాలలో జీవనం కొనసాగించి నాగరికత వైపు అడుగులు వేసిందని అన్నారు. కొన్ని దశాబ్దాల క్షేత్రం ఈ ప్రాంతంలో ఎంత అటవీ ప్రాంతం ఉంది. వాటి ద్వారా స్థానిక ప్రజలు ఎలాంటి ప్రయోజనాలు పొందారు అనే అంశాలపై అక్కడ నివసించే వృద్ధులతో వివరాలు సేకరించి కథల రూపంలో పాఠశాల విద్యార్థులకు అందిస్తే వారికి అడవుల వల్ల ఏ ప్రయోజనాలు చేకూరుతాయో సులభంగా అర్థమవుతుదని ఇలాంటి నూతన ప్రణాళికలను రూపొందించాలని అటవీ శాఖ అధికారులకు సూచించారు. "మొక్కతో - మొక్కులు చెల్లిస్తాం" అనే నూతన విధానాన్ని అమలు తీసుకురావాలని ముఖ్యంగా మేడారం ప్రాంతంలో వనదేవత దర్శనం కోసం అనేక మంది భక్తులు వస్తున్నారని కానీ అటవీ ప్రాంతంలో కొలువైన వనదేవతలుగా ప్రసిద్ది చెందిన ఇక్కడి ప్రాంతం మాత్రం అటవీ విస్తీర్ణాన్ని కోల్పోయే ప్రమాదం ఉంది. కాబట్టి ఇక్కడికి వచ్చే భక్తులతో మొక్కలతో మొక్కులు చెల్లిస్తాం అంటూ వారితో మొక్కలు నాటించే ప్రయత్నం చేయాలని తెలిపారు.

**వన మహోత్సవం గురించి జిల్లా కలెక్టర్ మాటల్లో...**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మా చిన్నతనంలో వన మహోత్సవం గురించి పుస్తకాలలో ప్రత్యేకంగా చదువుకున్నామని కానీ నేడు ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతున్న వనమహోత్సవం కార్యక్రమంలో భాగస్వాములు అవడం చాలా సంతోషంగా ఉందని కలెక్టర్ తెలిపారు. ములుగు జిల్లా ఎక్కువ అటవీ విస్తీర్ణం కలిగి ఉందని, జిల్లాలో వన దేవతలు కొలువై ఉన్నారని పేర్కొన్నారు. జిల్లాలో అన్ని వసతులతో కూడిన అద్భుతమైన పార్కును రూపొందించాలని అటవీ శాఖ అధికారులను కోరారు.

**అడవుల పెంపకం ఒకటే మార్గమన్న జిల్లా ఎస్పీ...**

జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఈ సంవత్సరంలో వేసవి కాలంలో ఉష్ణోగ్రతు గరిష్ట స్థాయిలో నమోదయాయని,ఉష్ణోగ్రతలు తగ్గించడానికి అడవుల పెంపకం ఒకటే మార్గమని ప్రతి ఒక్కరు అడవుల సంరక్షణను బాధ్యతగా తీసుకోవాలని, మొక్కలను పెంచడంతో పాటు సంరక్షణ కూడా చూసుకోవాలని అన్నారు.

**అడవుల శాతాన్ని పెంచడమే లక్ష్యమన్న సీసీఎఫ్ ప్రభాకర్, ఐఎఫ్ఎస్.**

సీసీఎఫ్ ప్రభాకర్ ఐఎఫ్ఎస్ మాట్లాడుతూ అడవుల శాతాన్ని పెంచడమే లక్ష్యంగా వన మహోత్సవం కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని అడవులను నరికిన, ఆక్రమించడానికి ప్రయత్నించిన కఠిన చర్యలు తప్పవని ప్రతి ఒక్కరూ బాధ్యతగా అడవుల సంరక్షణకు పాటుపడాలని కోరారు. జిల్లాలో వనమహోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాస రచన పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ప్రశంసా పత్రాలను షీల్డ్‌లను మంత్రి అందజేశారు.



**కలెక్టర్ చొరవతో సంకె పల్లవికి ల్యాప్‌టాప్ బహుకరించిన మంత్రి సీతక్క:**

ఇంచర్లలో గేట్ పరీక్షలో ఆల్ ఇండియా 104 ర్యాంకు సాధించిన తాడ్వాయి మండలం నార్లాపూర్ గ్రామానికి చెందిన సంకే పల్లవిని మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్.తో కలిసి శాలువాతో సత్కరించి ల్యాప్‌టాప్ అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా కుమారి సంకె పల్లవి మాట్లాడుతూ మంత్రి కలెక్టర్‌తో ఈ రోజు వేదికపై నిలబడి సన్మానింపుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. విద్యార్థి దశ నునంచే జీవిత ఆశయం కోసం అహర్నిశలు కృషి చేయాలని, చదువుకు ఏది ఆటంకం రాదని, తాను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే విద్యను అభ్యసించి గేట్ పరీక్షల్లో ఆల్ ఇండియా ర్యాంక్ సాధించానని, నాన్న మరణించినప్పటికీ కుటుంబ, దాతల సహకారంతో తాను ఈ లక్ష్యం చేరుకున్న అన్నారు.

**అమ్మమాట - అంగన్వాడి బాట కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి సీతక్క:**

జిల్లాలోని మహ్మద్‌గౌస్‌పల్లి అంగన్వాడి కేంద్రంలో తేది 15.07.2014 నుండి 20.07.2024 వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న అమ్మమాట - అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని మంత్రి సీతక్క ప్రారంభించారు. పిల్లలకు తొలి ఒడి అమ్మ అయితే మలిఒడి అంగన్‌వాడీ కేంద్రాలేనని అన్నారు. పేద పిల్లలకు పౌష్టికాహారం, విద్య, భద్రత అందేలా చూడాలన్నారు. అమ్మస్థానంలో ఉన్న అంగన్‌వాడీ సిబ్బంది పిల్లలకు అమ్మ ప్రేమను పంచేలా చూడాలని సూచించారు. ఈ సందర్భంగా తల్లి దండ్రులు 3 నుండి 5 సంవత్సరాలలోపు వయస్సున్న తమ పిల్లలను అంగన్వాడీ కేంద్రంలో చేర్పించి వారు పూర్వ ప్రాథమిక విద్యను పొందేలా చూడాలని రాష్ట్రమంలోని తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలో కొత్తగా ప్రీస్కూల్ (పూర్వ ప్రాథమిక విద్య) లో చేరిన చిన్నారులకు జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, డిడబ్ల్యుఒతో కలిసి అక్షరాభ్యాసం మంత్రి చేయించారు. 5 సంవత్సరాలువయస్సు నిండి ప్రాథమిక పాఠశాలకు ప్రమోట్ అయిన పిల్లలు ప్రత్యేక వస్త్ర ధారణలో రాగా వారికిమంత్రి సర్టిఫికెట్లు ప్రధానం చేసి "గ్రాడ్యుయేషన్ డే" నిర్వహించారు.

**అర్హులకు త్వరలోనే కొత్తరేషన్ కార్డులు,**
**5 లక్షల రూపాయలతో నూతన గృహాలు :**

ప్రభుత్వం తొందరలోనే ర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులు, 5 లక్షల రూపాయలతో నూతన గృహాలను నిర్మించడానికి కావాల్సిన ప్రణాళికలు సిద్ధం చేస్తుందని రైతు భరోసా పై అభిప్రాయాలను సేకరించి విధివిధానాలు రూపొందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క, జిల్లా అధికార యంత్రాంగం పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పరిష్కరించాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి



ప్రజావాణిలో సమస్య పరిష్కారానికి ప్రజలు అందజేసిన దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం సమీకృత కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజావాణి సందర్భంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి వినతులు స్వీకరించి సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పలు సమస్యలతో 74 దరఖాస్తులు ప్రజావాణికి వచ్చాయని తెలిపారు. వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని ఆదే శించారు. రాష్ట్ర స్థాయి నుండి జిల్లాకి సంబంధించి వచ్చిన ప్రజావాణి దర ఖాస్తులు అలాగే జిల్లా స్థాయిలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలని తెలిపారు. దరఖాస్తులు పరిష్కారానికి ప్రతి శాఖలో ప్రత్యేకంగా నోడల్ అధికారులు నియమించాలని, దరఖాస్తు పరిష్కార వివరాలు వెబ్‌సైట్‌లో అప్లోడ్ చేయాలని సూచించారు. మండల స్థాయిలో ప్రతి తహసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహిస్తున్నామని, మండల పరిధిలోని సమస్య అయితే సంబంధిత తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తులు చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పి సీఈఓ విజయలక్ష్మి అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భూములు కోల్పోయిన రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటాం

**-ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి**

హన్మకొండ జిల్లా బ్యూరో- ప్రభాతవార్త:



దామర చెరువు మత్తడి నిర్మాణ పను లలో భూములు కోల్పో యిన రైతులను అన్ని విధా లుగా ఆదు కుంటామని వరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. సోమవారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అధికారులు, రైతులతో కలిసి పరకాల శాసన సభ్య లు రేవూరి ప్రకాష్‌రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. మాదారం గ్రామ శివారు సర్వే నెంబర్ 342లో భూములు కోల్పోతున్న రైతులకు రెవె న్యూ, ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి ప్రభుత్వం నుండి వచ్చే నష్ట పరిహారాన్ని త్వరలో అందేలా కృషి చేస్తానని స్థానిక రైతులకు హామీ ఇచ్చారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులకు ప్రజలు సహ కరించాలని కోరారు. రైతులకు కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు.

# మహాలక్ష్మీ సాయంపై ఆశలు..?

**-మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామని హామీ**

పరకాల-ప్రభాతవార్త:

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళలకు ఆరు గ్యారెంటీల్లో భాగంగా మహాలక్ష్మీ పథకం కింద నెలనెలా రూ.2500 ఇస్తామని హామీ ఇచ్చిన విషయం తెలిసిందే.గత ప్రభుత్వంలో వితంతు, ఒంటరి మహిళ పింఛన్లకు నోచుకోని వారితోపాటు గృహిణిలు వేలాది మంది మహాలక్ష్మీ కోసం ఎదురు చూస్తున్నారు. గృహిణిలు అందరికి ప్రతి నెల మహాలక్ష్మీ పథకం కింద రూ.2500 ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. సాధారణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంలోనే కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు దీరిన క్రమంలో అర్హులైన గృహిణీలకు మహాలక్ష్మీ పథకం కింద ఆర్థిక చేయూతనిస్తామని హామీ ఇచ్చారు.ఆరు గ్యారెంటీలలో భాగంగానే మహాలక్ష్మీ పథకం కింద ఆర్థిక సాయం అందించనున్నట్లుగా కాంగ్రెస్ పార్టీ ప్రధాన నాయకులు మొదటి నుంచి చెబుతున్నారు సరే ఎప్పుడు అమలు చేస్తారోని గృహిణీలు అంటున్నారు.

**మార్గదర్శకాల కోసం నిరీక్షణ...**

ఆరు గ్యారంటీల హామీల అమలు కోసం 2024-2025 బడ్జెట్‌లో రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించింది.ప్రజాపాలనలో భాగంగా ఆసరా పింఛ న్లను ఆదుకొని మహిళలు మహాలక్ష్మీ సాయం కోసం దరఖాస్తులు చేసు కున్నారు.మహాలక్ష్మీ పథకం కింద ఆర్థిక సాయం అందించడానికి ప్రభుత్వం మార్గదర్శకాలను జారీ చేయాల్సి ఉంది.ఆసరా పింఛన్ అందుతున్న వారికి మహాలక్ష్మీ అందించే అవకాశం లేదు.ప్రభుత్వం మార్గదర్శకాలను జారీ చేస్తేనే ప్రతి నెల సాయం అందుకునే వారి విషయంలో స్పష్టత రానుంది.

# మత్తు పదార్థాలను సేవించి భవిష్యత్తు అంధకారం చేసుకోవద్దు

### వరంగల్ కమీషనర్ అంజర్ కిషోర్ ఝా

*వరంగల్ క్రైమ్, జూలై 15, (ప్రభాతవార్త) :*

గంజాయి లాంటి మత్తు పదార్ధాలను సేవించి యువత తమ భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దని వరంగల్ పోలీస్ కమీషనర్ విద్యార్థులకు సూచించారు. గంజాయి మరియు ఇతర మత్తు పదార్ధాల వినియోగం పట్ల కలిగే నష్టాలపై మామునూర్ పోలీస్‌ల ఆధ్వర్యంలో బొల్లికుంట వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమీషనర్ ముఖ్య అతిథిగా హాజరయి ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ విద్యార్థులను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం ద్వారా నేడు యువత భవిష్యత్తు ప్రమాదంలో వుందని ఈ ప్రమాదం భారిన పడకుండా యువత అప్రమత్తంగా వుండాలని. కేవలం క్షణికానందం కోసం మత్తు పదార్దాలు సేవించడం ద్వారా మీరు అనుకున్న లక్ష్యాలను సాధించడం ఓ కలగానే మిగిలి పోతుందని, కొంత మంది వ్యక్తులుతమ డబ్బుసంపాదన కోసం గంజాయి లాంటి మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడి యువతకు అందించ చడం జరుగుతోందని. ఇలాంటి స్వార్ధపరుల చేతుల్లో యువత బలికావద్దని. ఎన్నో ఆశలతో మిమ్మల్ని ఉన్నత చదువులు చదివించి మీ బంగారు భవిష్యత్తుకై ఎదురుచేసే తల్లిదండ్రులకు తమ పిల్లలు మత్తు పదార్థాలకు బానిసలుగా మారడంతో తల్లి దండ్రులు ఎలాంటి వేదనకు గురౌతున్నారు. ప్రతి ఒక్కరు మీతల్లిదండ్రుల గురించి ఒక్కసారి ఆలోచించండి. మత్తు పదార్థాల వినియోగం ద్వారా ఆర్థికంగా నష్టపోవడంతో పాటు ఎన్నో ఆరోగ్య సమస్యలు చుట్టుముడుతాయని యువత గ్రహించాలని, అలాగే మీ తోటి మిత్రులు గంజాయిని సేవిస్తున్నట్లయితే మత్తు పదార్థాల




వినియోగం ద్వారా నష్టాలపై వారి అవగాహన కల్పించాలని, ప్రధానంగా గంజాయి లాంటి మత్తు పదార్థాల నివారణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపిస్తోందని, ఇందులో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గంజాయి నియంత్రణకై డ్రగ్స్ కంట్రోల్ విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఎక్కడైనా మత్తు పదార్థాలు సేవిస్తున్న, రవాణా, విక్రయాలు పాల్పడుతున్న వారిని పట్టుకోవడమే ఈ విభాగం ప్రత్యేకతని ఎవరైన మత్తు పదార్థాలు అమ్మిన, సేవించిన 8712584473కు సమాచారం అందించడం ద్వారా వారిపై తగుచర్యలు చేపట్టడం జరుగు తుందని. పెద్ద ఎత్తున గంజాయి సమాచారం అందించిన వారికి నగదు పురస్కారం కూడా అందజేయబడుతుందని. సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా వుంచబడుతాయని పోలీస్ కమీషనర్ తెలిపారు. ఈ సమావేశంలో ఈస్ట్‌జోన్ డిసిపి రవీందర్, మామునూరు ఎసిపి తిరుపతి, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ జితేందర్ రెడ్డి, ఇన్స్‌పెక్టర్ రవి, ఏను మాముల ఇన్స్‌పెక్టర్ పులి రమేష్, వాగ్దేవి కళాశాల ప్రిన్సిపాల్స్ డా॥ ప్రకాష్, డా॥ సయ్యద్ ముస్తాక్ అహ్మద్, వైస్ ప్రిన్సిపాల్ డా॥ తిరుపతి, ఎస్ఐ శ్రీకాంత్, సంగెం, ఎస్ఐ సురేష్‌తో పాటు కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీ మార్గదర్శకాలు విడుదల

### మొదటి పేజీ తరువాయి

మంత్రివర్గం నిర్ణయం తీసుకున్నారు.రైతు కుటుంబం గుర్తింపునకు రేషన్ కార్డును ప్రామా ణికంగా తీసుకోబోతున్నట్లు స్పష్టం చేశారు.స్వల్పకాలిక పంట రుణాలకు ఈ స్కీం వర్తిస్తుందని బ్యాంకులు సహకార సొసైటీల నుంచి తీసు కున్న రుణాలు సైతం మాఫీ అవుతాయని మార్గదర్శకాల్లో పేర్కొంది. ఏకకాలంలో రూపాయలు 2లక్షలు నేరుగా అన్నదాతల ఖాతాల్లోకే ప్రభుత్వం జమ చేయనుందని,జమ చేసిన 2లక్షలను ఏక కాలంలో మాఫీ అవుతుండడంతో కర్షకులు ఆనందం వెల్లు బుచ్చుతున్నారు. నాడు స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఏకకాలంలో లక్ష రూపాయల రుణమాఫీని చేసిన విషయం తెలిసిందే.కాగా సీఎం రేవంత్ రెడ్డి,శ్రీమతి సోనియాగాంధీ సూచనల మేరకు తాము అధికారంలోకి వస్తే రూపాయలు 2లక్షల పంట రుణమాఫీని చేస్తామని చెప్పినట్లుగానే మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రుల్లో సీఎం రేవంత్ రెడ్డి రెండో సీఎంగా నిలిచాడు.కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని చెప్పినట్లుగానే దశల వారిగా హామీలను నెరవేరుస్తుండడంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజలకు పూర్తి విశ్వాసం కలిగిందనే అభిప్రాయాలు వెలువడుతున్నాయి.కాగా రైతులు రిషెడ్యూల్ చేసిన రుణాలకు ఈ మాఫీ వర్తించదు.కంపెనీలు,ఫార్మ్స్ వంటి సంస్థలకు ఇచ్చిన పంట రుణాలకు,పిఏసిఎస్‌ల ద్వారా తీసుకున్న పంట రుణా లకు వర్తించదు. ఎస్‌హెచ్‌జిలు, జెఎల్‌జిలు, ఆర్ఎంజిలు, ఎల్ఈ సీఎస్‌లకు తీసుకున్న రుణాలకు ఈ మాఫీ వర్తించదు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం కిషన్ మినహాయింపులకు రాష్ట్రప్రభుత్వం వద్ద డేటా లభ్యంగా ఉన్నంత మేరకు ఆచారనాత్మకంగా అమలు చేయడం వీలైనంత వరకు ప్రభుత్వం పరిగణలోకి తీసుకుంటుంది. అలాగే రుణమాఫీ పై రైతులకు సందేహాలు తీర్చేందుకు ఒక ప్రత్యేక వెబ్ పోర్టల్ ఏర్పాటు చేయ నున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది.వివరాల కోసం వెబ్ పోర్టల్ మండల సహాయ కేంద్రాలను సంప్రదించవచ్చని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సూచించింది.రైతుల సమస్యలను 30 రోజుల్లో పరిష్కరించాలని రెవెన్యూ అధికారులను ప్రభుత్వం ఆదేశించింది.ఈ రుణమాఫీ పథకం కింద లబ్ధిపొందేందుకు రైతులు తప్పుడు సమాచారాన్ని ఇచ్చిన అర్హత లేకున్నా మోసపూరితంగా పంట రుణం పొందినట్లు గుర్తి ంచిన పొందిన మొత్తం రుణమాఫీని రైతు తిరిగి ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుందని ఈ మార్గదర్శకాల్లో స్పష్టంగా పేర్కొన్నారు.రికవరీ చేసే అధికారం వ్యవసాయ అధికారులకు ఉంటుందని స్పష్టం చేశారు.ఏదిఏమైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నందుకు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# వస్త్ర ప్రపంచంలో తిరుగులేని రారాజు జీవీమాల్

### ఆషాడం మేళాలో ఊహించని ఆఫర్లు...

### మగువల, మగవారి మనస్సులు దోచుకుంటున్న ఆఫర్లు

### ఈ నెల 10 నుంచి 26వ తేదీ వరకు ఎగ్జిబిషన్ సేల్

*నర్సంపేట, జూలై 15 - (ప్రభాతవార్త):*

వస్త్ర వ్యాపార ప్రపంచంలో మకుటం లేని దిగ్గజంగా నిలిచింది మన నర్సంపేట జీవీమాల్... ఆషాడ మాసం ప్రారంభం కావడంతో ఎవరూ ఊహించలేని, కనీవినీ ఎరుగని భారీ డిస్కౌంట్లు, ఆఫర్లతో అందరి చూపును తనవైపు తిప్పుకుంటోంది. ప్రస్తుత పోటీ ప్రపంచంలో తమకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటూ సందర్భాన్ని బట్టి మగువల మనస్సు దోచుకునే ఆఫర్లు ప్రకటిస్తూ తిరుగులేని దిగ్గజంగా నిలుస్తుంది మన జీవీ మాల్... ఇప్పుడు ఆషాడం మాసం ప్రారంభం కావడంతో కేజీ సేల్స్‌తో పాటు 50 శాతం డిస్కౌంట్ ప్రకటించడంతో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. వర్క్ శారీస్ మేళా, హ్యాండ్లూమ్ ఉత్సవ్, కాటన్ స్పెషల్ వెరీ రేర్ రేంజ్ అండ్ బెస్ట్ కలెక్షన్స్, కాంబో ఆఫర్స్, పట్టు, ఫ్యాన్సీ శారీస్‌పై 50 శాతం, లేడీస్ వేర్‌పై 33 శాతం, కేటలాగ్ శారీస్‌పై 20 శాతం, కిడ్స్ వేర్‌పై వన్ ప్లస్ వన్ ఆఫర్లు ప్రకటించారు. ఇంత భారీ మొత్తంగా ధరలు తగ్గించి డిస్కౌంట్లు ఇవ్వడం కేవలం మన జీవీ మాల్‌కే సాధ్యమని వినియోగదారులు చెప్పకనే చెప్తున్నారు. ఈ ఆఫర్లు చూసిన వారు, విన్నవారు కొనుగోలు చేసేందుకు బారులు తీరుతున్నారు. ఆషాడం సందర్భంగా ఈ నెల 10వ తేదీ నుంచి 26వ తేదీ వరకు పట్టణ ఆర్యవైశ్య సంఘం కమ్యూనిటీ భవనం, శ్రీ వాసవీ కళ్యాణ మంటపం నర్సంపేటలో ఎగ్జిబిషన్ సేల్ నిర్వహిస్తున్నారు. ఆడవారి కోసమే కాదు మగవారి కోసం కూడా మొట్టమొదటి సారి కేజీ సేల్స్‌ను ప్రవేశపెట్టి అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. దీంతో కుటుంబ సమేతంగా షాపింగ్‌కు విచ్చేసి తమకు నచ్చిన, తమ మనస్సుకు హత్తుకునే విధంగా ఉండే డిజైన్లు, రంగులను చూసి కొనుగోలు చేసుకుంటున్నారు.










## రెవెన్యూశాఖ మంత్రిని కలిసిన మచ్చ సందీప్

*బచ్చన్నపేట, జూలై 15 (ప్రభాతవార్త) :*



రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని మచ్చ సందీప్‌కుమార్ కలిసారు. తెలంగాణ అమరవీరుల పథకం డబ్బులు ఇప్పించాలని బాధితుల తరుపున మంత్రి శ్రీనివాస్‌రెడ్డిని, జనగామ కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషాను కలిసి సమస్యను సందీప్‌కుమార్ వివరించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకోసం ఆనాడు 2010లో ఉద్యమ పోరా టం చేసి ప్రాణత్యాగం చేసినటువంటి బచ్చన్నపేట మండలకేంద్రానికి చెందిన బాశెట్టి వెంకటేశ్వర్లు గత ప్రభుత్వం అమరవీరుల పథకం ద్వారా వీరికి పదిలక్షలు ప్రక టించారు. కానీ వీరికి మాత్రం ఆ డబ్బురాలేదు. గత ప్రభుత్వం జనగామ అప్పటి కలెక్టర్ శివలింగయ్య ఆధ్వర్యంలో ఆర్డర్ కాపీలు కూడా పంపించారని, కానీ వీరికి మాత్రం ఎలాంటి సహాయం అందలేదని, 2023-24 ఆదేశీవోను అమలుచేసి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని మంత్రి శ్రీనివాస్‌రెడ్డితోపాటు కలెక్టర్ రిజ్వాన్‌భాషాకు బాధితుల తరుపున రైతు భరోసా కార్యక్రమంలో సమస్యను వివరించినట్లు తెలిపారు.

# జిల్లాకు ఎల్లో అలర్ట్

### - జిల్లా వ్యాప్తంగా పలు మండలాల్లో వర్షం

### - సుమారు ॥4.4మి.మీల వర్షపాతం నమోదు

*జనగామ కలెక్టరేట్, జూలై 15 (ప్రభాతవార్త) :*

గత రెండురోజులుగా కురుస్తున్న వానలతో జిల్లా వ్యాప్తంగా మోస్తరు వర్షపాతం నమోదవుతున్నదని జిల్లా వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. శనివారం జిల్లాలోని పలు మండలాల్లో సాధారణ వర్షపాతం నమోదైంది. జనగామ జిల్లాకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్‌గా ప్రకటించింది. వర్షపాతం నమోదు వివరాలు మండలాల వారీగా పరిశీలిస్తే జఫర్‌గఢ్ మండలంలో 5.6మి.మీ వర్షపాతం నమోదుకాగా, రఘునాథపల్లి మండలంలో 1.6మి.మీ., నర్మెట మండలం 2.4మి.మీ., బచ్చన్నపేట మండలంలో 7.2.మి.మీ., జనగామ మండలంలో 4.6మి.మీ.ల వర్షపాతం నమోదైంది. అదేవిధంగా లింగాలఘణపురం మండలంలో 2.6 మి.మీ వర్షపాతం నమోదు కాగా,దేవరుప్పుల మండలంలో 4.2మి.మీ, పాలకుర్తి మండలంలో 7.0మి.మీ, కొడకండ్ల మండలంలో 4.0మి.మీ., వర్షపాతం నమోదు కాగా, జిల్లా వ్యాప్తంగా శనివారం 39.2మి.మీల వర్షపాతం నమోదైందని జిల్లా వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. అలాగే ఆది, సోమవారాల్లో కురిసిన వర్షపాతం వివరాలు మండలాల వారీగా పరిశీలిస్తే తరిగొప్పులలో 6.2మి.మీల వర్షపాతం, చిల్పూరులో 1.8మి.మీల, జఫర్‌గఢ్‌లో 24.4మి.మీ. స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలో 2.6మి.మీ., రఘునాథపల్లిలో 3.2మి.మీ., నర్మెట లో 5.0మి.మీల, బచ్చ న్నపేట మండలంలో 8.6మి.మీ. జనగామ మండలంలో 17.2 మి.మీ., లింగాలఘణపురంలో9.2మి.మీలు, దేవరుప్పులలో 7.8మి.మీ., పాలకుర్తిలో 24.0మి.మీ. కొడకండ్లలో 4.4మి.మీల వర్షపాతం నమోదైందని అధికారులు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా శని, ఆదివారాల్లో సుమారు 114.4సెం.మీ. వర్షపాతం నమోదైందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.



## పిల్లలను బడిలోచేర్పించిన ఆపరేషన్ ముష్కాన్

*జనగామ టౌన్, జూలై 15 ప్రభాతవార్త :*



జనగామ డివిజన్ పరిధిలోని ఆపరేషన్ ముష్కాన్ టీం సోమవారం జనగామలో పర్యటిస్తున్న సందర్భంగా నూతనంగా నిర్మిస్తున్న జనగామ మెడికల్ కాలేజీలో జీవనోపాధికోసం వలసవచ్చిన ఉత్తర్‌ప్రదేశ్, చత్తీస ఘఢ్, ఒడిషా రాష్ట్రాలకు చెందిన లు కుటుంబాలకు చెందిన సుమారు 14మంది చదువుమానేసిన విద్యార్థులను గుర్తించి వారికి కౌన్సిలింగ్ ఇచ్చినట్లు ఎస్ఐ తిరుపతి తెలిపారు. సోమవారం ఏడుగురు విద్యార్థులను సమీపంలో ఉన్న జడ్పీఎస్ఎస్ బాలికల పాఠశాల జనగా మలో వివిధ తరగతులలో చేర్పించడం జరిగిందని తెలిపారు. ఈ ఆపరేన్ ముష్కాన్ టీంలో ఎస్ఐ తిరుపతి తోపాటు పోలీస్ విభాగం నుంచి హెడ్‌కానిస్టేబుళ్లు బాలాజీ, హిదాయత్ అలీ, డబ్ల్యుపీసీ విద్యలక్ష్మీ, చైల్డ్ డిపార్ట్‌మెంట్ నుంచి ప్రణయ్, రంజిత్‌కుమార్, స్కోప్ ఎన్‌జీవో నుంచి ప్రాజెక్టు కోఆర్డినేటర్ మనోజ్‌కుమార్, సీఎస్‌డబ్ల్యు తాబస్సుమ్, విద్యాశాఖ ఎంఎన్‌ఓ రాజేందర్, హెచ్‌ఎం శంకర్‌రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడ్కోలు



*తరిగొప్పుల, జూలై 15 ప్రభాతవార్త :*

మండలకేంద్రంలోని స్థానిక జిల్లాపరిషత్ బాలుర పాఠశాల నుంచి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు కట్ల యాదగిరి, కొండం రజని, జీడికంటి నర్సయ్య, ప్రజ్ఞాపురం ప్రవీణ్‌కుమార్, ఆడెపు శ్రీనివాస్, నీరజ, మహ్మద్ అన్వర్ సుల్తానా బేగంలను విద్యార్థులు ఘనంగా పూలమాల, శాలువా మెమెంటోలతో వీడ్కోలు పలికారు. బదిలీపై వచ్చిన పాఠవాల ఉపాధ్యాయులు పాలెపు విజయ, దొంతుల శ్రీనివాస్, గూడ నాగరాని, తీగల సిద్దిమల్లయ్య, తేజావత్ శ్రీనివాస్, నాగవెల్లి అనిత, అజహర్‌సుల్తానా, మరోజు కవిత, పుప్పాల సుమలత, మొండెద్దుల రవిలను స్వాగతించారు. విద్యార్థులు ఆటపాటలతో హుషారెత్తించి తమకు గురువుల యందు గల అభిమానాన్ని చాటుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిటైర్డు ప్రధానోపాధ్యాయుడు వాంకర్ రాంచందర్, మండల నోడల్ అధికారి జానకి హాజరయ్యారు. సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బానోతు రవీందర్ అధ్యక్షత వహించి మాట్లాడారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సునీత, పాఠశాల ఉపాధ్యాయులు గాదె జోసఫ్, బేబి, మచ్చ చిరంజీవులు, మహ్మద్ యూసుఫ్‌పాషా, ఆవుల అమర్నాథ్, జూనియర్ అసిస్టెంట్ జంగ బాబు, ఆర్ట్ టీచర్ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మత్తుపదార్థాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

*రఘునాథపల్లి, జూలై 15 ప్రభాతవార్త :*

విద్యార్థులు మత్తుపదార్థాలు, సైబర్‌నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని జనగామ రూరల్ సీఐ ఎలబోయిన శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మండలంలోని వెల్ది మోడల్‌స్కూల్‌లో మత్తుపదార్థాలు, సైబర్‌నేరాలపై విద్యార్థులకు సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సీఐ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తు ఉన్నత విద్య అభ్యసించి అత్యుత్తమ స్థాయికి ఎదగాలని అన్నారు. మత్తుపదార్థాలు, సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండేందుకు అవసరమైన పలు సూచనలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఎస్ఐ డి.నరేష్, ఉపాధ్యాయులు వాసం వెంకటేశ్వర్లు, రాజయ్య, కృష్ణమూర్తి, మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.



## విద్యతోనే చిన్నారుల భవిష్యత్‌కు బంగారు బాటలు

*రఘునాథపల్లి, జూలై 15 ప్రభాతవార్త :*



విద్యతోనే చిన్నారుల భవిష్యత్‌కు బంగారు బాటలు వేయడం సాధ్యమవుతుందని, అంగన్వాడీలు ఇక పూర్వ ప్రాథమిక విద్యకేంద్రాలుగా మారనున్నాయని జిల్లా శిశు సంక్షేమ అధికారి జయంతి అన్నారు. మండలకేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో సోమవారం జరిగిన అమ్మమాట అంగన్‌వాడీ బాట కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలోనే చిన్నారులకు నాణ్యతతో కూడిన ప్రాథమిక స్థాయి విద్య లభిస్తుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యాకయ్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సరస్వతి, అంగన్‌వాడీ 1 టీచర్లు కవిత, రాజమణి, శ్రీలత, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## జంగిటి విద్యానాథ్ ఆర్థికసాయం

*బచ్చన్నపేట, జూలై 15 ప్రభాతవార్త :*



పడమటికేశ్వాపూర్‌లో రెండురోజుల క్రితం గిద్దెల గణేష్ ఉరివేసుకొని మరణించగా కాంగ్రెస్‌పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు చల్ల సంతోష్‌రెడ్డి ఆధ్వర్యంలో బాధిత కుటుంబాన్ని పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డితోపాటు జంగిటి విద్యానాథ్ పరామర్శించారు. అనంతరం కుటుంబ సభ్యులకు రూ.5వేలు ఆర్థికసాయం అందచేశారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆరుగొండ పరుశరాములు, మాజీసర్పంచ్ గిద్దెల రమేష్, గ్రామశాఖ ప్రధాన కార్యదర్శి నరసింహా యాదవ్, బండారి భాస్కర్, ఎర్రోళ్ల రాజు, బైరి సంతోష్, బైరి కరుణాకర్, మరికింది రాజు, గజరాజు రాకేష్, హర్రగొండ సాయిరాం, మాజీసర్పంచ్ వేముల వెంకట్‌గౌడ్, నీల రమేష్, ఎద్దు హరీష్, యూత్ కాంగ్రెస్ నాయకులు అఖిల్‌మాల, రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అన్వేష్‌రెడ్డిని కలిసిన కిసాన్ కాంగ్రెస్ నాయకులు

*బచ్చన్నపేట, జూలై 15 ప్రభాతవార్త :*



తెలంగాణ స్టేట్ సీడ్స్ కార్పోరేషన్ చైర్మన్ సుంకట అన్వేష్‌రెడ్డి ప్రమాణ స్వీకారానికి స్టేట్ కిసాన్‌కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్, నియోజకవర్గ కిసాన్ కోఆర్డినేటర్ జంగిటి నరేష్ హాజరై శాలువాకప్పి పుష్పగుచ్ఛం అందించి మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ గడిచిన ఐదు సంవత్సరాలుగా రైతులకోసం కిసాన్‌కాంగ్రెస్ ఎంతో పోరాటం చేసిందని, ఇప్పుడు రైతులందరికి న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వారు తెలిపారు.

## అంగన్‌వాడీ బడిబాట

*తరిగొప్పుల, జూలై 15 ప్రభాతవార్త :*

మండలకేంద్రంలోని కేంద్ర ప్రాథమిక పాఠశాల అంగన్‌వాడీ కేంద్రం నుంచి బస్టాండ్ ఆవరణ వరకు అమ్మమాట అంగన్‌వాడీ బాట నినాదంతో ర్యాలీ నిర్వహించారు. సోమవారం జరిగిన ఈకార్యక్రమంలో టీచర్లు మాట్లాడుతూ తల్లిదండ్రులు రెండున్నర సంవత్సరాల నుంచి చిన్నపిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని, ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా అంగన్‌వాడీ కేంద్రాలలో ఆటపాటలతో విద్య అందుతుందని, పిల్లలకు పౌష్టికాహారం అందించబడతుందని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మీ, అంగన్‌వాడీ టీచర్లు, ఆశలు పాల్గొన్నారు.

# జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## అమ్మమాట అంగన్‌వాడీ బాట

*చిల్పూర్, జూలై 15 ప్రభాతవార్త :*



చిల్పూరు మండలం శ్రీపతిపల్లి గ్రామంలో అంగన్‌వాడీ మండల ఇన్‌చార్జి దూలమ్మ ఆధ్వర్యంలో సోమవారం ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా రెండుసంవత్సరాల ఆరునెలలు దాటిన పిల్లలను అంగన్‌వాడీ స్కూల్‌కు పంపించాలని తెలిపారు. గర్భిణీ స్త్రీలు తప్పకుండా వచ్చి అంగన్‌వాడీలో గుడ్లు, పాలు, పిల్లలకు వచ్చే పౌష్టికాహార పదార్థాలను తీసుకోవాలని కోరారు. పిల్లలకు తల్లిపాలు మాత్రమే అందించాలని తెలిపారు. ప్రతీ తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలన్నారు. అంగన్‌వాడీ టీచర్లు తండా కవిత, గ్రేసి,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మజ, మంజుల, హరిత, శ్రీలత, అరుణజ్యోతి, అశోక్, ఆశ వర్కర్లు బాలమణి, లావణ్య, ఆయాలు మహేశ్వరి బడిపిల్లలు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పోతుల రాములు ఆర్థికసాయం

*బచ్చన్నపేట, జూలై 15 ప్రభాతవార్త :*



మండలంలోని పోచన్నపేట గ్రామంలో ఇటీవల ధర్మాజీ నరేష్‌చారి మృతిచెందడంతో వారి కుటుంబానికి ఆర్థికసాయంగా సామాజిక సేవ కార్యకర్త పోతుల రాములు యాదవ్ రూ.5వేలు అందచేశారు. ఈకార్యక్రమంలో కొక్కలకొండ బాబు,బుడిగ రామచంద్రం, ఈర్ల శివరాములు, రేణిగుంట సత్యనారాయణ, వస్పరి నరసింహులు, లింగయ్య, ఎల్లేశ్, నీల పాపయ్య, సిద్దులు పాల్గొన్నారు.

## వృత్తిని దైవంగా భావించేవారు ఉపాద్యాయులు

*మహబూబాబాద్,జూలై15,ప్రభాతవార్త*

ఉపాద్యాయులు వృత్తిని దైవంగా భావిస్తారని మండలంలోని మాదాపురం జెడ్పిహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాద్యాయులు సంకా బద్రినారాయణ అన్నారు. పాఠశాల నుండి పదోన్నతిపై వెళ్లిన ఉపాద్యాయులు దుర్గయ్య, నాగరాణి, బదిలీపై వెళ్లిన ప్రవీణ్‌కుమార్, రాజేందర్‌లను, పాఠశాలకు బదిలీపై వచ్చిన ఉపాద్యాయులను అమ్మ ఆదర్శపాఠశాల చైర్మన్‌తో కలసి శాలువాలతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉపాద్యాయులు పేద,బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఎంతగానో సేవ చేస్తున్నారని కొనియాడారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషిచేశారన్నారు. ఈ కార్యక్రమంలో వి.స్నేహలత, నాగయ్య, రమాదేవి, సుజాత, సౌభాగ్య, పి.ఎస్ హెచ్.ఎం వెంకన్న, వీరన్న, చంద్రశేఖర్, ఎపిపిసి సభ్యులు కామాక్షి, వీరలక్ష్మి, శైలజ ఉపాద్యాయులు పాల్గొన్నారు.



# సేఫ్టీ మోకులు పంపిణీపై మోకుదెబ్బ రమేష్ గౌడ్ హర్షం

*నర్సంపేట, జులై 15, ప్రభాతవార్త*

తాటి, ఈత చెట్లు ఎక్కే గీత కార్మికుల కోసం సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం సేఫ్టీ మోకులు పంపిణీ చేయడం హర్షనీయమని మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్టు లస్కర్ గూడ గ్రామంలో జరిగిన బహిరంగ సభలో తాళ్ళు, ఈత చెట్లు ఎక్కే గీత కార్మికులకు ప్రమాదాలు జరుగకుండా ఉండాలని భావించి కాటమయ్య రక్షణ కవచాలు 100 మందికి సిఎం రేవంత్ రెడ్డి అందించారు. గతంలో తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా 500కు పైగా గీత కార్మికులు చెట్లపై నుంచి గాయపడటం, చనిపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పలు గౌడ సంఘాల విజ్ఞప్తి మేరకు స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం కాటమయ్య రక్షణ కవచంపై పరీక్షలు



నిర్వహించడం, యాదాద్రి జిల్లాలో చెట్టు ఎక్కి ప్రయోగం చేయడం జరిగిందన్నారు. అలాగే మన కులబిడ్డ, బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కోరిన వెంటనే గత ప్రభుత్వంలో పెండింగ్ ఎక్స్‌గ్రేషియా 7 కోట్ల 90 లక్షల రూపాయాలను మంజూరు చేస్తున్నట్లు లష్కర్ గూడ సభలో ప్రకటించారని అన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

*నర్సంపేట, జులై 15, ప్రభాతవార్త*



నర్సంపేట పట్టణం 15వ వార్డుకి చెందిన భయ్య శ్రీను రెండవ కూతురు ఇటీవల మృతి చెందగా వారి కూతురి దశ దిన కర్మ కార్యక్రమానికి నర్సంపేట గంగపుత్ర సంగం మిత్ర బృందం 15వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమానికి ఆచార్య డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ జీజుల సాగర్, వైఎస్ఆర్ స్వచ్ఛంద సంస్థ బాధ్యులు ఎర్రబైన రాజశేఖర్ మరియు భయ్యా నారాయణ పాల్గొన్నారు.

## అమ్మబాట-అంగన్వాడీ బాట కార్యక్రమం

*నర్సంపేట, జులై 15, ప్రభాతవార్త*



అమ్మ బాట - అంగన్వాడీ బాట కార్యక్రమంలో భాగంగా సోమవారం నర్సంపేట ప్రాజెక్టు పరిధిలోని నర్సంపేట-4 అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ మరియు పాఠశాల విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శోభ, ఉపాధ్యాయులు రవీందర్, వెంకటేశ్వర్లు, అంగన్వాడీ టీచర్స్ నల్ల భారతి, ఎండి గౌసి యా, ఆయా సునీత, మౌనిక, అనిత, పద్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

## డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్‌ను అరెస్టు చేసిన పోలీసులు

*నర్సంపేట, జులై 15, ప్రభాతవార్త*

బీసీ సంఘాల ఆధ్వర్యంలో ఛలో సెక్రటరియట్ ముట్టడి సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్‌ను నర్సంపేట పోలీసులు అరెస్ట్ చేశారు. విద్యార్థి నిరుద్యోగ యువతకు అండగా బీసీ సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఛలో సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమం సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్‌ను సోమవారం తెల్లవారుజామున 5గంటలకు నర్సంపేట పోలీసులు అరెస్ట్ చేశారు.

**దుగ్గొండి :** డీఎస్సీ పరీక్ష గడువు పెంచాలని నిరుద్యోగులు చేపట్టిన అసెంబ్లీ ముట్టడికి ముందస్తుగా బిఆర్ఎస్ నాయకులు నగరబోయిన తిరుపతి, తోటకూరి రాజు, ఏబీఎస్ఎఫ్ జిల్లా నాయకుడు బొట్ల నరేష్, పిడిఎస్ జిల్లా నాయకుడు గుర్రం అజయ్‌ని సోమవారం ముందస్తుగా దుగ్గొండి ఎస్ఐ వెంకటేశ్వర్లు అరెస్టు చేసి వ్యక్తిగత పూచిపై విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసులు ఎండి షబ్బీర్ అలి పాల్గొన్నారు.



## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

*నెక్కొండ, జులై 15, ప్రభాతవార్త*



నెక్కొండ మండలం గొట్లకొండ గ్రామ శివారు సూర్యతండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు నేతావత్ రవి కుమారుడు సూర్యం మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ నాయకులు పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో నెక్కొంకడ మార్కెట్ కమిటి చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, మండల కాంగ్రెస్ నాయకులు ఈదునూరి సాయికృష్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కున్సోతు నైజాం, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బానోతు శంకర్, గొట్లకొండ ఎంపిటిసి సరోజ శంకర్, గ్రామ శాఖ అధ్యక్షుడు భూక్య జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు

## రోడ్డంతా బురదమయం... స్థానికుల ఇబ్బందులు..

*చెన్నారావుపేట, జులై 15, ప్రభాతవార్త*



రోడ్డంతా బురదమయంగా మారడంతో స్థానికులు ఇబ్బంది పడుతున్న దుస్థితి మండలంలోని పాపయ్యపేట గ్రామంలో నెలకొంది. గ్రామ బీసీ కాలనీ నుండి ఎల్లాయిగూడెం వరకు ప్రధాన రహదారికి బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టారన్నారు. అట్టి రోడ్డు పూర్తి స్థాయిలో వేయక బొడ్రాయి సమీపం నుండి కొంత దూరం వదిలేశారన్నారు. దీంతో మట్టి రోడ్డు అడుగడుగున గుంతలతో బురదమయంగా మారిందన్నారు. దీంతో స్థానికులతో పాటు ప్రయాణికులు పడరాని పాట్లు పడుతున్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాలతో రోడ్డంతా గుంతలమయమైందంటున్నారు. పగలే ఇలా ఉంటే రాత్రి పూట నడక నరకప్రాయంగా మారిందంటున్నారు. అంతేగాక నీరు నిల్వ ఉండటం వల్ల ఈగలు దోగలు వృద్ధి చెంది జ్వరాల భారిన పడుతున్నామంటున్నారు. ఇప్పటికైనా అధికారులు కాని ప్రజాప్రతినిధులు కానీ స్పందించి అసంపూర్తి రోడ్డును పూర్తి చేసి ఇబ్బందులు లేకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

## తాజీ మాజీ ఎంపిటిసి మోర్తాల రాజుకు ఘన సన్మానం

*దుగ్గొండి, జులై 15, ప్రభాతవార్త*



మండల కేంద్రానికి చెందిన తాజామాజీ ఎంపిటిసి మోర్తాల రాజును పూర్వ విద్యార్థులు సోమవారం మెమోంటో శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా జాగృతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుండెకారి రవికుమార్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలందించిన వారిని ఎప్పటికి మదిలో ఉంచుకుంటామన్నరు. పదవులు ఉన్నా లేకున్నా ప్రజలకు అనునిత్యం సేవలందిస్తామన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గుండెకారి రంగారావు, పూర్వ విద్యార్థులు కూరతోట సురేష్, జమలాపురం సంతోష్, కూరతోట రమేష్, పోలోజు రాంబాబు, నీలం రాజు తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

**నర్సంపేట, నల్లబెల్లి, చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

## స్నేహితుని కుటుంబానికి అండగా టెన్త్ క్లాస్ విద్యార్థులు

*నెక్కొండ, జులై 15, ప్రభాతవార్త*



మండలంలోని గుండ్రపల్లి గ్రామానికి చెందిన బొంత శ్రీనివాస్ ఇటీవల ప్రమాదవశాత్తు మృతిచెందగా నెక్కొండ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో విద్యాభ్యాసం చేసిన 2003-2004 సంవత్సరం పదోతరగతి మిత్రులు అందరు కలిసి మిత్రులకు సహాయం చేయడానికి ముందుకొచ్చారు. రూ.30వేల ఆర్థిక సహాయాన్ని మృతుడి కుమార్తె అశ్లేషకు పేరా ఫిక్స్‌డు డిపాజిట్ చేసి పంత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇక ముందు కూడా వారి కుటుంబానికి అండగా ఉంటామని వారు హామీనిచ్చారు. గతంలో కూడా చాలాసార్లు 2003-2004 ఎస్సస్సీ బ్యాచ్ మిత్రులు అందరు కలిసి చనిపోయిన మిత్రుల కుటుంబాలకు మరియు ఆపదలో ఉన్న మిత్రులకు ఆర్థిక సహాయం చేసి అండగా నిలబడ్డారు. స్నేహం అనేది చదువుకున్న రోజుల్లో అయిపోయేది కాదు స్నేహం అనేది బ్రతికున్నంతవరకు తోడుగా నీడగా కలకలం తోడుండేది అని ప్రతి కష్ట సుఖంలో ఒకరికి ఒకరు తోడు ఉంటూ అందరికి జెడ్‌పిఎస్ఎస్ నెక్కొండ ఎస్ఎస్‌పి బ్యాచ్ 2003-2004 స్నేహితులు ఆదర్శంగగా నిలుస్తున్నారు.

## వలుస కుటుంబాలకు బియ్యం పంపిణీ

### వార్తకథనానికి స్పందించిన విద్యార్థి నాయకులు

*నర్సంపేట, జులై 15, ప్రభాతవార్త*

నర్సంపేటలో గత పదేళ్లుగా నివాసం ఉంటున్న మూడు వలుస కుటుంబాలకు విద్యార్థి సంఘం నాయకులు, బియ్యంతో పాటు వంట సామాగ్రి అందించి వారి దాతృత్వాన్ని చాటుకున్నారు. సోమవారం వార్త దినపత్రికలో వలుస కుటుంబాల వ్యద పట్టేదెవరికి అనే కథనానికి స్పందించిన ఎబిఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకుడు బొట్ల నరేష్, డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు బాలకృష్ణల ఆధ్వర్యంలో వలుస కుటుంబాలకు 50 కిలోల బియ్యం దాంతో పాటు పలు రకాల వంట సామాగ్రిని అందించారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ సమాజంలో ఎంతో మంది అభాగ్యులు కూడు, గూడు లేక ఇబ్బందులు పడుతున్నారని ఇలాంటి వారిని గుర్తించి ప్రభుత్వం ఆదుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు.



# నూతన బొగ్గు గనుల సాధనకు బీఎంఎస్ కృషి

**బీఎంఎస్ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి సుధీర్ గురుడే**

*భూపాలపల్లి, జూలై15, ప్రభాతవార్త*

నూతన బొగ్గు గనుల సాధనకు బీఎంఎస్ కృషి చేస్తుందని సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ (బీఎంఎస్) కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి సుధీర్ గురుడే అన్నారు. సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ (బీఎంఎస్) 28వ ద్వైవార్షిక మహాసభలు శ్రీరాంపూర్ ఏరియాలోని ఎంఎం గార్డెన్‌లో నిర్వహించగా ముఖ్య అతిధులుగా తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తూర్పు రాంరెడ్డి, సీఎంపీఎఫ్ ట్రస్ట్ బోర్డు సభ్యులు ఆశిష్‌మూర్తి, తెలంగాణ స్టేట్ సంఘటన కార్యదర్శి రాంమోహన్, బీఎంఎస్ కార్యదర్శి మాదవ్‌నాయక్, కార్యవర్గ సభ్యులు మంద రమాకాంత్‌లతో పాటు పలు ప్రాంతాల నుండి ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సుధీర్ గురుడే మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా బొగ్గు గని కార్మికుల పరిరక్షణతో పాటు కార్మికుల హక్కుల సాధన కోసం బీఎంఎస్ నిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు. కార్మికుల హక్కుల సాధనలో బీఎంఎస్ ముందుంటుందని వెల్లడించారు. వేతన ఒప్పందం సాధనతో పాటు కార్మికులకు సంబందించిన అలవెన్స్ కోసం కృషి చేస్తామని, అదే విధంగా నూతన గనుల సాధన కోసం పోరాడుతా మన్నారు. సింగరేణి పరిశ్రమలో బొగ్గు గనుల వేలం పాట ద్వారా సాధించుటకు సింగరేణి సంస్థ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వేలం పాటలో పాల్గోనాలని తద్వారా గనులను సాధించుకుందామన్నారు. రాష్ట్ర నాయకులు యాదగిరి సత్తయ్య, అప్పాని శ్రీనివాస్, యతిపతి సారంగపాణి తదితరులు పాల్గోన్నారు.



జయశంకర్ వార్త
జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ

## ప్రభుత్వం పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలి

**-జిల్లా అడిషనల్ కలెక్టర్‌కు డిమాండ్‌లతో కూడిన వినతి పత్రం అందజేత**

**-కలెక్టర్ కార్యాలయం ముందు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన**

*గణపురం, జూలై 15, ప్రభాతవార్త*




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. అనంతరం భూపాలపల్లి జిల్లా జేఏసీ కోఆర్డినేటర్ బోనాల రాజమౌళి ఆధ్వర్యంలో పెన్షనర్లతో కలిసి జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లుకు డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ...పెన్షనర్లకు బకాయి ఉన్న నాలుగు కరువు భత్యముల వాయిదాలను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈహెచ్‌ఎస్ స్కీం ద్వారా అన్ని కార్పోరేట్ ఆసుపత్రిలో పెన్షన్లకు నగదు రహిత చికిత్సను వర్తింపచేయాలని తెలిపారు. అదేవిధంగా మెడికల్ రియంబర్స్‌మెంట్ బిల్లును మూడో నెలలోనే చెల్లించాలనే ఉత్తర్వులు జారీ చేయాలని, గత ప్రభుత్వం మంజూరు చేసిన ఐఆర్ 5% శాతంను కనీసం 20%కు పెంచాలని కోరారు. గతంలో విద్యాశాఖలో 399 నిర్ణిత వేతనంతో పనిచేసి రిటైర్ అయిన స్పెషల్ టీచర్లకు నేషనల్ ఇంక్రిమెంట్ ఇస్తామని గతంలో ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని వారు తెలిపారు. పెన్షనర్ల సమస్యలను త్వరితగతిన పరిశీలించి పరిష్కరించుటకు డైరెక్టర్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గోన్న ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు ప్రత్యేకమైన ఇంక్రిమెంట్ ఇచ్చి గౌరవించాలని అట్టి పెన్షన్లకు తెలంగాణ ఇన్సెంటివ్ ఇచ్చి గుర్తింపు ఇవ్వాలని కోరారు. అదేవిధంగా పెన్షనర్ భవన్ నిర్మాణం కొరకు పెన్షనర్ల కార్యాలయము నిర్మించుకోనుటకు హైదరాబాద్ నగరంలో 1000 గజాల స్థలం కేటాయించాలని భవనం నిర్మించాలని, అప్పటి వరకు ఖాళీగా ఉన్న ఏదైనా ప్రభుత్వం భవనం పెన్షన్లకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జనగం కరుణాకర్ రావు, రాష్ట్ర పరిశీలకులు పెండ్యాల బ్రహ్మయ్య, రామారావు, కృష్ణమూర్తి, నరసయ్య, వర్ణ కుమారి, వాణి జంగిలి సుధాకర్, సిరంగి భద్రయ్య, నాగిరెడ్డి, మామిళ్ళ చంద్రమౌళి పాల్గొన్నారు.

## బీఎంఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అప్పాని

*భూపాలపల్లి, జూలై15, ప్రభాతవార్త*



సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ (బీఎంఎస్) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా భూపాలపల్లి ఏరియాకు చెందిన అప్పాని శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ (బీఎంఎస్) 28వ ద్వైవార్షిక మహాసభలు శ్రీరాంపూర్ ఏరియాలోని ఎంఎం గార్డెన్‌లో నిర్వహించగా ముఖ్య అతిధులుగా తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తూర్పు రాంరెడ్డి, సీఎంపీఎఫ్ ట్రస్ట్ బోర్డు సభ్యులు ఆశిష్‌మూర్తి, తెలంగాణ స్టేట్ సంఘటన కార్యదర్శి రాంమోహన్, బీఎంఎస్ కార్యదర్శి మాదవ్‌నాయక్, కార్యవర్గ సభ్యులు మంద రమాకాంత్‌లతో పాటు పలు ప్రాంతాల నుండి ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర నూతన కమిటీని ఎన్నుకున్నారు. అద్యక్షులుగా యాదగిరి సత్తయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అప్పాని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా యతిపతి సారంగపాణి, ఉప ప్రధాన కార్యదర్శిగా పొన్నమనేని వేణుగోపాల్‌రావు, కేంద్ర ఉపాద్యక్షులుగా చాట్ల అశోక్, కారంపూడి శ్రీనివాసరాజు, బానోతు రాంసింగ్, కేంద్ర కార్యదర్శిగా మాదాసి రవీందర్, అనుప రమేష్, రాగం రాజేందర్, జీడి ప్రభాకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా పి వినయ్‌కుమార్, అయిలవేణి శ్రీనివాస్, చెట్టు వీరన్న, ఊరకొండ తిరుపతి, కేంద్ర కోశాధికారిగా ఆకుల హరిణ్‌లు ఎన్నికయ్యారు.

## సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షులుగా గడిపే చక్రపాణి

*భూపాలపల్లి, జూలై15, ప్రభాతవార్త*



సింగరేణి కాలరీస్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ భూపాలపల్లి ఏరియా ఉపాధ్యక్షులుగా గడిపే చక్రపాణి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా మండల శ్రీనివాస్, కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులుగా బత్తుల వెంకటేశ్వర్లు ఎన్నికయినట్లు సంఘం కేంద్ర కమిటీ నాయకులు ప్రకటించారు.

## ధర్మారావుపేట మున్నూరు కాపు సంఘం నూతన కమిటీ ఎన్నిక

*గణపురం, జూలై 15, ప్రభాతవార్త*



మండలంలోని ధర్మారావుపేట గ్రామ మున్నూరు కాపు సంఘం నూతన కమిటీ ఎన్నిక సోమవారం జరిగింది. మున్నూరు కాపు సంఘం జిల్లా నాయకులు మండల నాయకులు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి నూతన అధ్యక్షుడిగా కటకం రాజు ఉపాధ్యక్షుడిగా బాపని రాజయ్యలు ఎన్నికయ్యారు. ఈ సందర్బంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ మాపై నమ్మకం ఉంచి జిల్లా మండల బాధ్యులు మాకు అవకాశం కల్పించారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా సంఘం బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామని అన్నారు. తమ ఎన్నికకు సహకరించిన ధర్మరావుపేట మున్నూరు కాపు నాయకులకు ఈ సందర్బంగా కృతజ్ఞతలు తెలిపారు.

## నకిలీ పత్రాలతో భూమి ఖాజేయాలనే వారిపై చర్యలు తీసుకోవాలి..!

**-లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు అజ్మీర పూల్ సింగ్ నాయక్**

**-జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణిలో వినతి పత్రం అందజేత**

*భూపాలపల్లి రూరల్, జూలై 15, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం బయ్యారం లో రామినేని లక్ష్మయ్య అనే గిరిజనుడికి ఉన్న పట్టా భూమిని దొంగ సంతకాఉ నకిలీ పత్రాలు సృష్టించి ఆక్రమించుకోవాలని చూస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని లంబాడి హక్కుల పోరా సమితి రాష్ట్ర అధ్యక్షులు అజ్మీర పుల్‌సింగ్ నాయక్ కోరారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లుకు వినతి పత్రాన్ని సమర్పించారు. కంబాల పహాడ్ గ్రామ శివారులోని సర్వే నంబర్ 30/బిలో 7ఎకరాల పట్టా పాస్ బుక్ కూడా ఉండగా కొంతమంది ఆయన భూమిని ఆక్రమించుకోవాలని చూస్తున్నారని పేర్కొన్నారు. వారసత్వంగా వచ్చిన ఆ భూమిపై వివిధ రకాల పంటలు పండించుకుంటూ జీవనాన్ని సాగిస్తున్నారని ఆ భూమే తమకు జీవనాధారం అన్నారు. ఈ విషయంపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి బాధితులకు సరైన న్యాయం చేయాలని ఆయన కోరారు. లేనియడల లంబాడి హక్కుల పోరాట సమితి తరుపున ఉద్యమ కార్యచరణ కొనసాగిస్తామని కలెక్టర్‌కు ఇచ్చిన వినతిపత్రంలో స్పష్టం చేశారు. ఆయన వెంట నాయకులు బచ్చల ఎర్రయ్య, జల్ల ప్రభాకర్, రామినేని సురేందర్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# రైతు అభ్యున్నతియే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం

*గార్ల, జులై15 ప్రభాతవార్త:*



రైతేరాజు రైతును రాజుచేయడం, రైతు అభ్యున్నతియే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తుందని ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు. వ్యక్తిగత నిధులతో గార్లపెద్దచెరువు పరిధిలోని పంటకాలువల పూడికతీత పనులను సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, ఎంపిపి భట్టు నాగరాజు, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు,లతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు దేశానికి తిండిగింజలు అందించే రైతుశ్రేయస్సే లక్ష్యంగా ప్రభుత్వం ఉందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో పార్టీ సీనియర్ వెంకటరెడ్డి, ఏఎంసి మాజిచైర్మన్ భూక్య నాగేశ్వరావు, మండల యువజన కాంగ్రెస్ అద్యక్షులు గుగులోత్ శ్రీనివాస్, కట్టాశ్రీనివాస్, నాయకులు గుగులోత్‌ఈర్య, గట్టుసాయన్న, భద్రాజి, పరుచూరి వెంకటేశ్వరావు, మాలోత్‌బిచ్చా, మాజి ఐఆర్‌ఎస్ అధికారి కస్నానాయక్, రైతులు, ఇరిగేషన్ ఏఈ వంశీకృష్ణ, తహశ్శిల్దార్ రవీందర్, ఇన్‌చార్జి ఎంపిడిఓ రజనీ, తదితరులున్నారు.

# అంగన్వాడిల రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలి

**-ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట ధర్నా**

**-సిఐటియు నాయకులు ఆకుల రాజు, స్నేహబిందు**

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,జూలై15,ప్రభాతవార్త



అంగన్వాడీల రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే పెంచాలని సిఐటియు నాయకులు ఆకుల రాజు, స్నేహబిందులు కోరారు. సోమవారం డిమాండ్‌లను పరిష్కరించాలని కోరుతూ స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు, జిల్లా కార్యదర్శి స్నేహబిందులు మాట్లాడుతూ అంగన్వాడిలకు రూ.2లక్షలు, హెల్పర్లకు రూ.లక్ష ఇవ్వాలని, విఆర్ఎస్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం అంగన్వాడిలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. నూతన ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు గడుస్తున్నా అంగన్వాడిల పట్ల కక్ష్యపూరితంగా పాత జీవో 10ని తీసుకొచ్చి అతి తక్కువ డబ్బులు ఇచ్చి 65సంవత్సరాలు దాటిన వారందరిని జూలై 1నుండి ఇంటికి పంపాలని చూడడం దుర్మార్గం అన్నారు. అంగన్వాడిలు గత 49సంవత్సరాల నుండి సేవలందిస్తున్నారని వారిని ఖాళీ చేతులతో ఇంటికి పంపాలనే కుట్ర పన్నుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామి మేరకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని లేనియెడల ఈ నెల 19న శిశు సంక్షేమశాఖ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఎమ్మెల్యే మురళినాయక్ అందుబాటులో లేకపోవడంతో తహశీల్దారు భగవాన్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుమ్మరికుంట్ల నాగన్న, వాసం దుర్గారావు, తిరుపతమ్మ, మంగమ్మ, మల్లికాంబ, ఆండాలు, సలీమ, వీరలక్ష్మి, మంగ, ధనలక్ష్మి, సరస్వతి, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## మత్తడి పోస్తున్న బయ్యారం పెద్దచెరువు

**-16.5అడుగులకు చేరిన నీటిమట్టం**

బయ్యారం,జూలై15,ప్రభాతవార్త

మండలంలోని కాకతీయుల కాలంనాటి బయ్యారం పెద్దచెరువులో ఏజెన్సీలో ఎగువన ఆదివారం కురిసిన వర్షానికి వరదనీరు చేరి పూర్తిస్థాయి నీటిమట్టం 16.5అడుగులకు చేరి మత్తడి పోస్తుంది. గత వారం పదిరోజులుగా బయ్యారం పెద్దచెరువు ప్రధాన కాలువలు పూడికతీత, గండ్ల పనులను ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య చోరవతో సుమారు 25లక్షల నిధులు మంజూరు చేసి ఇరిగేషన్ అధికారుల సహాయంతో పనులు కొనసాగిస్తున్నారు. చెరువు కింద ఖరీఫ్ కంట కాలంలో సుమారుగా 15వేల ఎకరాల వరి సాగుకానుంది. దీంతో మండలంలోని సాగురైతులు తమ వ్యవసాయ పనులలో నిమగ్నమయ్యారు. చెరువు మత్తడితో రైతులు, రైతుకూలీలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



## కార్మికులు ఐక్యంగా పోరాడితేనే సమస్యలు పరిష్కారం

మహబూబాబాద్,జూలై15,ప్రభాతవార్త



కార్మికులు ఐక్యంగా పోరాడితేనే సమస్యలు పరిష్కారం అవుతాయని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బానోత్ శంకర్ అన్నారు. సోమవారం సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజుతో కలసి మాట్లాడుతూ భవన నిర్మాణంలో కార్మికులు అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారని సంక్షేమ బోర్డు ద్వారా వారికి అందాల్సిన సౌకర్యాలు అందడం లేదన్నారు. మార్బుల్ అండ్ టైల్స్ వర్కర్లు ఇటీవల కాలంలో బాగా పెరిగారని వారి మధ్య ఐక్యత లేకపోవడం సరైన వేతనాలు అందడం లేదన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచుకోవాలన్నారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం గౌరవ అధ్యక్షులుగా ఎం.డి అంజద్, అధ్యక్షులుగా బాబురావు, ఉపాధ్యక్షులుగా పాషా, కార్యదర్శిగా షబ్బీర్, సహాయ కార్యదర్శిగా వెంకన్న, కోశాధికారిగా రమేష్‌లను ఎన్నుకున్నారు.

# అంగన్వాడిల రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలి

**-ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట ధర్నా**

**-డిమాండ్లను పరిష్కరించకపోతే కమిషనరేట్ ముట్టడి**

**-సిఐటియు నాయకులు కుంట ఉపేందర్, బెస్త సంపూర్ణ**

మరిపెడ,జూలై15,ప్రభాతవార్త



అంగన్వాడిలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని టీచర్లకు రూ.2లక్షలు, ఆయాలకు రూ.లక్ష రూపాయలు ఇవ్వాలని కోరుతూ సోమవారం డోర్నకల్ నియోజకవర్గంలోని మరిపెడ మున్సిపాలిటిలో అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రామచంద్రునాయక్ క్యాంపు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ జిలీల్లా అధ్యక్షులు బెస్త సంపూర్ణ, సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్‌లు మాట్లాడుతూ అంగన్వాడిలకు తక్షణమే రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.2లక్షలు, హెల్పర్లకు రూ.లక్ష ఇవ్వాలని, విఆర్ఎస్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం అంగన్వాడి ఉద్యోగుల సమ్మె సందర్భంగా అంగన్వాడిలకు 2లక్షలు, హెల్పర్లకు రూ.లక్ష పెన్షన్ సౌకర్యం, విఆర్ఎస్ సౌకర్యం కల్పిస్తామని హామి ఇచ్చారన్నారు. ఈ క్రమంలో నూతన ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు గడుస్తున్నా అంగన్వాడిల పట్ల కక్ష్యపూరితంగా పాత జీవో 10ని తీసుకొచ్చి అతి తక్కువ డబ్బులు ఇచ్చి 65సంవత్సరాలు దాటిన వారందరిని జూలై 1నుండి ఇంటికి పంపాలని చూడడం దుర్మార్గం అన్నారు. అంగన్వాడిలు గత 49సంవత్సరాల నుండి సేవలందిస్తున్నారని వారిని ఖాళీ చేతులతో ఇంటికి పంపాలనే కుట్ర పన్నుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామి మేరకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని లేనియెడల ఈ నెల 19న శిశు సంక్షేమశాఖ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఎమ్మెల్యే రామచంద్రునాయక్ అందుబాటులో లేకపోవడంతో ఫోన్‌లో సంప్రదించగా సమస్యను పరిష్కరిస్తామని చెప్పినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుండి వీరన్న, నందిపాటి వెంకన్న, కొండ ఉప్పలయ్య, బండ వీరస్వామి, మండలాల యూనియన్ అధ్యక్షులు, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల

## యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా వీరబాబు

మరిపెడ,జూలై15,ప్రభాతవార్త



భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర ముఖ్య కార్యకర్తల సమావేశం హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో యుఎస్ఎఫ్ఐ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన రాష్ట్ర సహాయ కార్యదర్శిగా పెద్దబోయిన వీరబాబును ఎన్నుకున్నట్లు సంఘం జాతీయ కోకన్వినర్ వంగూరి వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వీరబాబు మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమిస్తామని తెలిపారు. కేంద్రప్రభుత్వం యూనివర్సిటీల హక్కులను కాలరాస్తుందని మండిపడ్డాడు. హక్కులను హరించడం సిగ్గుచేటన్నారు. వైద్య, విద్య అర్హత పరీక్షను నిర్వహించుకునే హక్కును రాష్ట్రాలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ యూనివర్సిటీ ఆగడాలపై ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి అడ్మిషన్‌లు, ఫీజుల నియంత్రణపై తక్షణమే విచారణ జరుపాలని కోరారు. ప్రభుత్వ యూనివర్సిటీలకు రెగ్యులర్ వీసిలను నియమించాలని లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలకు పిలుపునిస్తామని హెచ్చరించారు.

## సీతారామ ప్రాజెక్టు సాధనకు పోరాడుదాం

బయ్యారం,జూలై15,ప్రభాతవార్త



సీతారామ ప్రాజెక్టు నీటిని ఏజెన్సీ మండలాలకు సాదించుకునేందుకు పోరాడాలని, రోళ్లపాడు, బయ్యారం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ల కోసం ఉద్యమించాలని సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసి జిల్లా నాయకులు మోకాళ్ల మురళీకృష్ణ పిలుపునిచ్చారు. సోమవారం వారు మాట్లాడుతూ నాటి ముఖ్యమంత్రి కేసిఆర్ 16ఫిబ్రవరి2016న శిలాఫలకం వేసి హామి ఇచ్చిన ప్రకారం రోళ్లపాడు రిజర్వాయర్ నిర్మాణం పనులు యుద్ధప్రాతిపదికన పూర్తిచేసి ఇల్లందు, కొత్తగూడెం, మణుగూరు, డోర్నకల్, ములుగు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఏజెన్సీ మండలాలన్నింటికి సాగునీరు అందించేందుకు ఆదివాసిలకు చెందిన పంటపొలాలు మూడు పంటలు పండేవిధంగా ఇచ్చిన హామి అమలు కోసం ఉద్యమం చేయాల్సిన అవసరం ఉందన్నారు. సీతారామ ప్రాజెక్టు జలాల సాధనకై ఈ నెల 16న ఇల్లందులో జరిగే సదస్సును జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వర్‌రావు, యుగందర్, రమేష్, ఐలయ్య, మహేష్, రాకేష్, శేషు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## సూదనపల్లి పాఠశాలలో వనమహోత్సవం

కురవి,జూలై15,ప్రభాతవార్త

మండలంలోని సుదనపల్లి ప్రాథమికొన్నత పాఠశాలలో సోమవారం వనమహోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాద్యాయులు విద్యార్థులతో కలసి మొక్కలు నాటారు. అనంతవారం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు. భవిష్యత్ తరాలకు కలుషితం లేని పర్యావరణాన్ని అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయ బృందం చిన్నం ప్రదీప్, ఎం.డి అంజద్‌పాషా, బాలరాజు, సారంగం, శుభ, సరోజ, ప్రగతి, విద్యార్థులు పాల్గొన్నారు.



# మున్సిపాలిటీ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తా

తొర్రూరు,జులై 15,(ప్రభాతవార్త)

పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిల సహకారంతో మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని తొర్రూరు మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య అన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో సీసీ రోడ్డు పనులకు మున్సిపల్ వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని



రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డిల ఆదేశాల మేరకు సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే సహకారంతో పట్టణంలోని ప్రతి వార్డులో రూ.కోటి రూపాయల చొప్పున నిధులతో సీసీ రోడ్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే కృషితో నిధులు కేటాయించి మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు దొంగరి రేవతి శంకర్, భూసాని రాము, తూనం రోజా ప్రభుదాస్, బిజ్జాల మాధవి అనిల్, కాంగ్రెస్ నాయకులు తూనం శ్రావణకుమార్, ఎస్కే అర్సి ఏఈ సాయి కృష్ణ, వార్డు నాయకులు తోట అశోక్, తోట శ్రీకాంత్, చాట్ల రవితేజ, మారిపల్లి ధనుష్, కట్టుకూరి గణేష్ రెడ్డి, దేవుడు నాగన్న తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## అన్వేష్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

తొర్రూరు,జులై 15,(ప్రభాతవార్త)



రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన సుంకేట అన్వేష్ రెడ్డిని సోమవారం హైదరాబాద్ హాక భవన్‌లోని రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు కందాడి అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్ యాదవ్, నియోజకవర్గ నాయకులు మాచర్ల ప్రభాకర్, గదే వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థలల్లో ప్రత్యామ్నాయం కమ్యూనిస్టులే

తొర్రూరు,జులై 15,(ప్రభాతవార్త)



త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలల్లో ప్రత్యామ్నాయం కమ్యూనిస్టులేనని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారధి సిపిఐ రాష్ట్ర నాయకులు తమ్మెర విశ్వేశ్వర రావులు అన్నారు. సోమవారం డివిజన్ కేంద్రంలోని లయన్స్ భవనంలో సిపిఐ కౌన్సిల్ సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్రం, రాష్ట్రంలో రాజకీయాలు సమర్థవంతంగా లేవని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలల్లో కమ్యూనిస్టు పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. దేశంలో ఉపఎన్నికల్లో 14 స్థానాల్లో పోటి చేసిన బిజేపి 2 స్థానాలకే పరిమితమైందని అన్నారు. రాజ్యాంగాన్ని మారుస్తామని గొప్పలు చెప్పుకున్న బిజెపిని ప్రజలు చైతన్య వంతులై స్వల్ప తేడాతో అధికారాన్ని కట్టబెట్టారన్నారు. రైల్వే, ఎల్ఐసి, స్టీల్ ఫ్యాక్టరి, ప్రభుత్వ భూములను ప్రైవేటు వ్యక్తులు అయిన అంబాని, ఆదానిలకు ఇవ్వడం జరిగిందన్నారు. బిజేపి ప్రభుత్వ విధానాలపై జాతీయ స్థాయిలో పోరాటాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఓమ బిక్షపతి, మండల కార్యదర్శి బంధు మహేందర్, నాయకులు కిరణ్, లక్ష్మణ్, ఎల్లయ్య, యాకాంతం, శ్యాం సుందర్, యాదగిరి, వెంకన్న, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యాబోధన

నర్సింహులపేట,జులై 15, (ప్రభాతవార్త)

ప్రవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని మండల విద్యాధికారి గుగులోతు రామునాయక్ అన్నారు. సోమవారం మండలంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. అనంతరం పాఠశాల వసతులను, విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. 10వ తరగతి విద్యార్థులు 10/10 జిపిఏ లక్ష్యంతో చదువుతూ ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారి స్వప్న ఉపాధ్యాయులు మోతీ శ్రీనివాస్, సిఆర్పి సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయులకు వీడ్కోలు

ఇనుగుర్తి,జూలై 15, (ప్రభాతవార్త)



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలోని విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు పదోన్నతులు, బదిలీలపై ఇతర పాఠశాలలకు వెళ్ళగా, పాఠశాల నుండి బదిలీలపై ఉపాధ్యాయులు కుమారస్వామి, శిరీష, పిడి కొమ్ము రాజేందర్‌లకు పాఠశాల పక్షాన అభినందన, సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాశ్వత దాత వద్దిరాజు దేవేందర్, పిఏసిఎస్ చైర్మెన్ దీకొండ వెంకన్న, ఎంపిటిసి రూపారాణి, మాజీ సర్పంచ్ దార్ల రాంమూర్తి, బానోతు రామన్న నాయక్, పింగిలి శ్రీనివాస్, గండు నాగన్న, రిటైర్డు టీచర్ వంజాల సోమనర్సయ్య, ప్రణయ్ పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## సిపిఐ నిర్మాణ కౌన్సిల్‌ను జయప్రదం చేయాలి

బయ్యారం,జూలై15,(ప్రభాతవార్త)



సీపిఐ జిల్లా కౌన్సిల్ సమావేశం ఈ నెల 18న కురవి మండలకేంద్రంలో జరుగుతుందని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీవాస్ పిలుపునిచ్చారు. సోమవారం గంగరబోయిన రాజు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం మతతత్వ విధానాలతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ పాలన కొనసాగిస్తుందని, ప్రజా సమస్యలను గాలికొదిలేసి కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తుందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తూ దేశ సంపదను దోచుకుంటుందని, కార్మికుల శ్రమను దోచేవిధంగా చట్టాలను తయారుచేస్తుందని మండిపడ్డారు. 18న జరిగే కౌన్సిల్ సమావేశానికి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు హాజరవుతున్నట్లు తెలిపారు. సారిక శ్రీను, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు నాదెండ్ల పద్మ, రాజు, కాంతి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడిల సమస్యలను పరిష్కరించాలి

గార్ల, జూలై15 (ప్రభాతవార్త):

అంగన్‌వాడి సమస్యలను పరిష్కరించాలని కోరుతు సిఐటియు ఆధ్వర్యంలో అంగన్‌వాడి వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు తాళ్ళూరి పద్మ, నాయకులతో కలసి మండల కేంద్రానికి వచ్చిన ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరంకనకయ్యకు వినతి పత్రం అందించారు. ఈసందర్భంగా ఆమే మాట్లాడుతు అంగన్‌వాడి టీచర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్లు పెంపుతూ వీఆర్ఎస్ కల్పించాలని, జీఓనెం10ని తక్షణమే రద్దుచేయాలని కోరారు. గతప్రభుత్వంలో అంగన్‌వాడి సమస్యలను పరిష్కరించాలని అనేక ఆందోళనలు, పోరాటాలను నిర్వహించామని మంత్రి సత్యవతిరాథోడ్‌తో చర్చలు జరిపామని ఈసందర్భంగా గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనైనా సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈకార్యక్రమంలో సుజాత, కృష్ణకుమారి, తదితరులున్నారు.

## అంగన్వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

తొర్రూరు,జులై 15,(ప్రభాతవార్త)




అంగన్వాడీల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి జీవో నెంబర్ 10ని రద్దు చేయాలని సిఐటియు జిల్లా నాయకులు బొల్లం అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఇంటిని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్, యూనియన్, సిఐటియు ఆధ్వర్యంలో ముట్టడించి ధర్నా నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకురాలుకి అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ అంగన్వాడీలకు నష్టం చేసే జీవో నెంబర్ 10ని రద్దు చేయాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్స్‌కు 2లక్షలు, హెల్పర్స్ 1లక్ష కు పెంచి పెన్షన్ ఇవ్వాలని, అదేవిధంగా వి.ఆర్.ఎస్ సౌకర్యం కల్పిస్తూ కొత్త జీవో ను చేయాలని వారు డిమాండ్ చేశారు. కా ంగ్రెస్ ఎన్నికలప్పుడు అంగన్వాడీల సమస్యలను పరిష్కరిస్తామని చెప్పి అధికారంలోకి రాగానే జీవో నెంబర్ 10ని తీసుకొచ్చి అంగన్వాడీలకు నష్టం చేసేల ప్రభుత్వం కుట్ర చేస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి వెంటనే సరైన నిర్ణయం తీసుకోవాలని లేనియడల ఈ నెల 19వ తేదిన రాష్ట్ర ఐసిడిఎస్ కమిషనర్ కార్యాలయం ముట్టడి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు గండి శైలజ, స్వరూప ,సిఐటీయూ నాయకులు శ్రీను, సాంబయ్య, ఎండి యాకూబ్, యాకన్న, అంగన్వాడీ టీచర్లు సుకన్య, మంజుల, యాకలక్ష్మి, సరళ, సైదాబి, సురేఖ, అరుణ, హెల్పర్స్ సరిత, ధనలక్ష్మి, సుభద్ర, స్వరూప, కొమరమ్మ, చక్రి, తొర్రూరు, పెద్దవంగర మండలాల టీచర్లు, హెల్పర్స్ పాల్గొన్నారు.

## రైతులకు రాజును చేయడమే లక్ష్యం

నర్సింహులపేట,జులై 15, (ప్రభాతవార్త)



రైతును రాజుగా చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పిఏసిఎస్ డైరెక్టర్ పోలెపల్లి రజినీకాంత్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికలోన రైతులకు ఇచ్చిన హామీల మేరకు నేడు రూ.2లక్షల రుణమాఫీకోసం రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేయడం హర్షనీయమన్నారు.

# ఫ్రాంచేసి ఇప్పిస్తామని చెప్పి మోసం చేసిన వ్యక్తుల అరెస్టు

*వరంగల్ క్రైమ్, జూలై 15, ప్రభాత వార్త :*

ఫ్రాంచైజీ ఇప్పిస్తానని చెప్పి మోసం చేసిన వ్యక్తులను అరెస్టు చేసినట్లు పాలకుర్తి సిఐ మహేందర్ రెడ్డి తెలిపారు. పాలకుర్తి పోలీస్ స్టేషన్లో వివరాలు వెల్లడిస్తూ గుజరాత్‌కు చెందిన పరుశురాం, రజనీత్ భాయ్ పాల్ మరియు ఇంకా ఐదుగురు కలిసి 2022 సంవత్సరంలో అమబజార్ అనే షాపింగ్ మార్ట్‌ను స్థాపించి ఇటీవి ఇన్వెస్టర్స్ దగ్గర డబ్బులు తీసుకొని ఫ్రాంచైజీ ఇప్పించి కొత్తకాలం మార్ట్‌లు నడిపిన తర్వాత అవి దివాలా తీయడంతో పరుశురాం, రజనీత్ బాయ్ పాల్ ఢిల్లీకి చెందిన భీమ్ సింగ్‌ను ప్రమోటరుగా నియమించి ఇన్వెస్టర్ల దగ్గర భారీగా డబ్బులు వసూలు చేయించి, తర్వాత మార్ట్‌లు పెట్టకుండా వారిని మోసం చేసి 2022 సంవత్సరంలో పాలకుర్తికి చెందిన ముగ్గురు వ్యక్తుల దగ్గర అతని యండి చెప్పినట్లుగా మధ్యవర్తిగా ఉండి ఆర్యద బజార్ ఫ్రాంచైజీ కొరకు 30 లక్షలు తీసుకొని, చివరకు ఇలాంటి ఫ్రాంచాజీ పెట్టకుండా బాధితులని మోసం చేసినారని పిర్యాదారులు ఇచ్చిన దరఖాస్తుల మేరకు పిఎస్ పాలకుర్తిలో కేసులు నమోదు చేసి ధర్యాప్తు చేసి చివరకు నిందితుల్ని పట్టుకోవడం జరిగిందని తెలిపారు. సిపి, డిసిపి, ఏసిపి ఉత్తర్వుల ప్రాకరం పాలకుర్తి నుండి ఒక ప్రత్యే టీంను ఢిల్లీకి పంపి, నిందితుల కొరకు వెతికి కీలక నిందుతుడైన భీమ్ సింగ్‌ను పట్టుకున్నామన్నారు. అనంతరం భీమ్ సింగ్‌ను రిమాండ్‌కు తరలించినట్లు ఆయన తెలిపారు. కేసు ధర్యాప్తులో కీలక పాత్ర పోషించిన సిఐ మహేందర్ రెడ్డి, ఎస్సై యాకుబ్ హుస్సేన్, కానిస్టేబుల్స్, నరేష్, శివ, రాజకుమార్, సోమేశ్వర్, శ్రావణ్ లను వెస్ట్ జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్, వర్ధన్నపేట ఏసిపి నర్సయ్యలు అభినందించారు.

## మృతి చెందిన బాలునికి శ్రద్ధంజలి ఘటించిన కాంగ్రెస్ నాయకులు

*నెక్కొండ, జూలై 15, ప్రభాతవార్త*



నెక్కొండ మండలం ముదిగొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు కావాటి కోటి కుమారుడు మణి ప్రదీప్ అనారోగ్యంతో మృతి చెందగా మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మండల కాంగ్రెస్ నాయకులు ఈదునూరి సాయికృష్ణ, కుసుమ చెన్నకేశవులు, మైనార్టీ నాయకుడు ఎండి అన్వర్ పాషా, ముదిగొండ అధ్యక్షుడు అనుముల శ్రీధర్ రెడ్డి, మట్ట భిక్షపతి, భూమాని మధు తదితరులు పాల్గొన్నారు.

## నూతన అదనపు పరీక్షల నియంత్రణ అధికారిగా డాక్టర్ నాగరాజు

*ఎడ్యుకేషన్ కేయూ, జూలై 15 ప్రభాతవార్త :*



ఇన్‌చార్జి వీసీ వాకాటి కరుణ అనుమతుల మేరకు కేయూ ఫార్మసీ విభాగ సహాయ ఆచార్యులు డాక్టర్ బి.నాగరాజును విశ్వవిద్యాలయ పరీక్షల విభాగ అదనపు పరీక్షల నియంత్రణ అధికారిగా నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి ఉత్తర్వులు జారీచేశారు. డాక్టర్ బి.నాగరాజు ప్రస్తుత అదనపు పరీక్షల నియంత్రణ అధికారిణి డాక్టర్ సిహెచ్.రాధిక నుంచి బాధ్యతలు స్వీకరిస్తారు. డా.నాగరాజు గతంలో వసతిగృహంలో సంచాకులుగా, బీసీసెల్ సంచాలకులుగా పనిచేశారు. నాగరాజును పలువురు బోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

## జిల్లా స్థాయి తైక్వాండో పోటీలు

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*

జిల్లా కేంద్రంలోని జీనియస్ హై స్కూల్‌లో తైక్వాండో జిల్లా స్థాయి పోటీలు నిర్వహించారు. 100 మంది క్రీడాకారులు పాల్గొనగా 31 మంది గోల్డ్ మెడల్స్, 17 మంది సిల్వర్ మెడల్స్, 11 మంది బ్రాంజ్ మెడల్స్‌ను సాధించారు. గోల్డ్ మెడల్, సిల్వర్ మెడల్ సాధించిన క్రీడాకారులు ఈనెల 19 నుండి 21 వరకు మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో జరిగే రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలలో పాల్గొంటారని తైక్వాండో అసోసియేషన్ జిల్లా సెక్రెటరీ కొండ్రెడ్డి శ్రీకాంత్, ప్రెసిడెంట్ కొండా సైదులు తెలియజేశారు.

## ఆటో-బైక్ ఢీ.. వ్యక్తి దుర్మరణం

*రాయపర్తి, జూలై 15 ప్రభాతవార్త :*



బైక్‌ను ఆటో ఢీకొన్న సంఘటనలో ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన సోమవారం జరిగింది. సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉనా ్నయి.. రాయపర్తి మండలకే ంద్రా నికి చెందిన మహమ్మద్ మన్సూర్ (40) సెంట్రింగ్ మేస్త్రీ పని చేసుకుంటూ జీవనం కొనసా గిస్తు న్నాడు. పని నిమిత్తం వెళ్లి వర్ధన్నపేట వైపునుంచి ద్విచక్ర వాహనంపై వస్తుండగా రాయపర్తి నుంచి వరంగల్ వైపు వెళ్లే దారిలో కేసీఆర్ డబుల్ బెడ్‌రూమ్ వద్ద హెచ్‌పీ గ్యాస్ కంపెనీకి చెందిన త్రీవీలర్ ఆటో బలంగా బైక్‌ను ఢీకొనడంతో మహ్మద్ మన్సూర్ కి బలమైన గాయాలు తాకడం కారనంగా వర్ధన్నపేట ఏరియా ఆస్పత్రికి తీసుకెళ్లారు. డాక్టర్లు పరీక్షించి మృతిచెందినట్లు తెలిపారు. మన్సూర్ కు భార్య సుల్తానా, కుమారుడు అబీద్, కుమార్తె జీనత్ ఉన్నారు.

## నేడు కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణి

*గూడూరు, జూలై 15, ప్రభాతవార్త*

ఈనెల 16న గూడూరు తహసిల్ కార్యాలయ ప్రాంగణంలో కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేయనున్నట్లు తహసిల్దార్ స్వేత తెలిపారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ చేతుల మీదుగా కళ్యాణలక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందన్నారు. ఆరోజు ఉదయం 10 గంటలకు ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని, కళ్యాణలక్ష్మి మంజూరైన లబ్దిదారులు ఈ కార్యక్రమానికి హాజరై చెక్కులు తీసుకోవాలని కోరారు.

## నేడు భూపతిపేటలో రైతు నేస్తం కార్యక్రమం

*గూడూరు, జూలై 15, ప్రభాతవార్త*

ఈనెల 16న మండలంలోని భూపతిపేట గ్రామంలో రైతు నేస్తం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి రాకేష్ తెలిపారు. అక్కడి రైతు వేదిక భవనంలో ఆరోజు ఉదయం 9.30 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. వానాకాలం పంటల్లో ఎరువుల యాజమాన్యం గురించి, పసుపు సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు వివరిస్తారని తెలిపారు. చివరగా రైతులు శాస్త్రవేత్తలతో మాట్లాడి పంటల సాగులో తమకున్న అనుమానాలను నివృత్తి చేసుకునే అవకాశం కూడా ఉంటుందని, భూపతిపేట క్లస్టర్‌లోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏఓ కోరారు.

## విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి

*కొత్తగూడ జూలై 15 ప్రభాతవార్త*



విద్యుత్ షాక్ తో యువకుడు జినుక రాజు(25)మృతి చెందిన సంఘటన మండలంలోని ఎదుళ్ళపల్లిలో చోటు చేసు కుంది. గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.జినుకల సింహాద్రి,నాగమల్లుల కుమారుడు రాజు తమ సొంత పొలంలో వ్యవ సాయ పనులు చేస్తుండగా విద షాక్ సర్క్యూట్ తో మృతి చెందాడని అన్నారు.సంంఘటన పై విచారణ చేపట్టి కేసు నమోదు చేసి దర్యాప్తుచేస్తున్నట్లు ఎస్సై దిలీప్ తెలిపారు.

## నేరాలు-దారుణాలు

## అమాయక ప్రాణాలు బలిగొంటున్న ఆన్‌లైన్‌గేమ్

*రఘునాథపల్లి, జూలై 15 ప్రభాతవార్త :*



ఆన్‌లైన్ గేమ్‌కు అలవాటుపడి అప్పులపాలై అప్పులు ఎలా తీం ్చలో తెలియక ఆందోళనకు గురై రైలుకిందపడి ఓ రైల్వే ఉద్యోగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన రఘునాథపల్లి రైల్వే స్టేషన్ వద్ద సోమవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం... రఘునాథపల్లి మండ లకేంద్రానికి చెందిన ద్యావర రాజు (38) రైల్వే గేట్‌మెన్‌గా ఉద్యోగం చేసుకుంటు కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. రాజు ఆన్‌లైన్ గేమ్‌కు అలవాటుపడి అందినకాడల్లా అప్పులు చేశాడని, అప్పులు ఇచ్చిన వారు డబ్బులు ఇవ్వాలని ఒత్తిడి చేయడంతో తీవ్ర ఆందోళనకు గురయ్యాడు. దీంతో క్షణికావేశంలో రఘునాథపల్లి రైల్వేస్టేషన్ వద్ద సికింద్రాబాద్ నుంచి కాజీపేట వైపు వెళ్లే ఎక్స్‌ప్రెస్‌రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. మృతుడికి భార్య మాధవి,కుమార్తె అపూర్వ, కుమారుడు చింటూ ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జీఆర్పీ హెడ్‌కానిస్టేబుల్ రమణారెడ్డి తెలిపారు.

## కోడి పందాల స్థావరంపై పోలీసుల దాడి 14 మంది అరెస్టు

*వాజేడు, జూలై 15, ప్రభాతవార్త:*



కోడి పందాల స్థావరం పై వాజేడు పోలీసులు దాడి చేసి 14 మందిని అదుపులోకి తీసుకున్న సంఘటన సోమవారం చోటు చేసుకుంది. వాజేడు ఎస్ఐ హరీశ్ తెలిపిన వివరాల ప్రకారం .... చింతూరు గ్రామ పంచాయతి పరిధిలోని లక్ష్మీపురం గ్రెగూడెం గ్రామాల శివారులో కోడి పందాలు ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు పై అధికారుల ఆదేశాలతో పెట్రోలింగ్ చేస్తుండగా, కొంత మంది వ్యక్తులు కోడి పందాలు ఆడుతూ పోలీసులను చూసి పారిపోతుండగా, వారిని వెంబడించి పట్టుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. కోడి పందాలు ఆడుతున్న 14 మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద ఉన్న కోడి పుంజులను, కత్తులను స్వాధీనం చేసుకోగా, వారి వద్ద నుండి రూ. 28 వేల 900 దొరికినట్లు ఎస్ఐ తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## నాగరాజు మృతికి కారకుడుని శిక్షించాలి

*కేసముద్రం, జూలై 15, ప్రభాతవార్త*

విలేజి కేసముద్రంలోని చైతన్యనగర్ కాలనీకి చెందిన జిలకర నాగరాజు మృతికి కారకుడైన అదేగ్రామానికి చెందిన వల్లందాస్ నగేష్‌ను చట్టపరంగా కఠినంగా శిక్షించాలని మృతుడి బంధుమిత్రులు సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్ ఎదుట ఆందోళన చేపట్టారు. ఈనెల 14 రాత్రి నాగరాజు హత్యకు గురయ్యాడని, ఇందుకు బాధ్యుడైన వ్యక్తిని పోలీసులు స్టేషన్‌లో కూర్చోపెట్టి మేపుతున్నారని, కేసు నమోదు చేయడంలో తాత్సారం చేస్తున్నారని బాధితులు ఆరోపించారు. నచ్చజెప్పేందుకు ప్రయత్నించిన ఎస్‌ఐతో వాగ్వివాదానికి దిగారు. వెంటనే తమకు న్యాయం జరగకపోతే జిల్లా పోలీస్ కార్యాలయం వద్ద ఆందోళన చేపడతామన్నారు.



# నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

**-జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి కళావతిబాయి**

*మహబూబాబాద్,జూలై15,ప్రభాతవార్త*

ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి కళావతిబాయి అన్నారు. సోమవారం పట్టణంలోని సురక్ష హాస్పిటల్, డాక్టర్ వీరూస్ ఏవిల దయా గ్నోస్టిక్ సెంటర్, ధరణి ఆసుపత్రులను తనిఖీ చేశారు. సురక్ష ఆసుపత్రి తనిఖీ చేయగా బయోమెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్ సర్టిఫికేట్ గడువు ముగిసి నట్లుగా గుర్తించడం జరిగిందని, ఆసుపత్రి పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడం వలన హాస్పిటల్ మేనేజ్‌మెంట్, సిబ్బందికి హెచ్చరికలు నోటీసు జారీ చేసి మూడు రోజుల్లో జవాబు ఇవ్వాలని లేనియెడల క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ ప్రకారంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా డాక్టర్ వీరూస్ ఏవి డయాగ్నోస్టిక్ సెంటర్‌ను తనిఖీ చేసి పిసిపిఎన్‌డిటి యాక్ట్ ప్రకారంగా నోటీసులు జారీ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా డియంహెచ్‌వో మాట్లాడుతూ ప్రతి హాస్పిటల్ మేనేజ్‌మెంట్ వారు ధరల పట్టికను ప్రదర్శించాలని ఫైర్ సెఫ్టీ మెసర్స్‌కు సంబందించిన



పరికరాలను అమర్చుకోవాలని జిల్లాలో క్రమం తప్పకుండా తనిఖీలు చేపట్టడం జరుగుతుందన్నారు. క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో నమోదు చేయించుకోవాలని తనిఖీల్లో గుర్తిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ తనిఖీల్లో డిప్యూటి డియంహెచ్‌వో అంబ రీష, మాస్‌మీడియా అధికారి కొప్పు ప్రసాద్, సిహెచ్‌వో కృష్ణా ర్జునరావు, ఇంచార్జ్ డిపిహెచ్‌ఎన్‌వో మంగమ్మ, ఎస్‌యుఓ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# రైతు సదస్సుకు రైతులను అడ్డుకున్న పోలీసులు

*వరంగల్ బ్యూరో, జులై 15, ప్రభాతవార్త :*

ఉమ్మడి వరంగల్‌జిల్లా ఆధ్యర్యంలో నిర్వహించే రైతు భరోసా కార్యక్రమానికి అసలైన రైతు సంఘం నాయకులను అనుమతించకుండా పోలీసులు అడ్డుకున్నారని ఏఐకేఫ్, ఏఐఏడబ్లుఎఫ్ రాష్ట్ర నాయకులు హంస రెడ్డి, గోనె కుమారస్వామి అన్నారు. కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు కార్పోరేటర్లు, కార్పోరేషన్ ఛైర్మన్లు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను అనుమతించినట్లు వారు అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రైతు భరోసా కార్యక్రమానికి వెళ్తున్న రైతు సంఘం నాయకులను పోలీసులు అడ్డుకోవడం సిగ్గుచేటు అని అన్నారు. హంస రెడ్డీ, గోనె కుమారస్వామి మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించే రైతు భరోసా కార్యక్రమానికి రైతు సంఘా నుండి ప్రతినిధులుగా మేము హాజరై రైతు సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడానికి రావడం జరిగింది. కానీ రాష్ట్ర మంత్రుల ఆదేశాల మేరకు లోనికి రాకుండా పోలీసులు అడ్డుకున్నారు. వాస్తవికంగా ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా పెట్టినప్పుడు దాదాపుగా 500 నుండి 600 మంది రైతు ప్రతినిధులు పాల్గొనే అవకాశం ఉందని కలెక్టర్లకు తెలుసుకానీ 500 మంది కూర్చొని కెపాసిటీ హాలు మాట్లాడకుండా చిన్న హాల్లో కూర్చోబెట్టి తూతు మంత్రుగా కార్యక్రమం నిర్వహిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ధరణి పోర్టల్‌ను తీసుకువచ్చిన తర్వాత రైతులు అనేక రకాల సమస్యలను ఎదుర్కొంటూ పరిష్కారం కొరకు సంవత్సరాల కొద్దీ కలెక్టర్, తహసిల్దార్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. అయినప్పటికీ నేటికీ పరిష్కారం కాలేదు. గత ప్రభుత్వం రైతులకు ఎలాంటి



భూ సమస్యలు లేకుండా సమగ్ర భూ సర్వే చేసి పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చి ఆహామీని తుంగలో తొక్కి రైతు సమస్యలు గాలికి వదిలేసినారు. దాని ఫలితమే బి.ఆర్.ఎస్. ప్రభుత్వం నీ రైతులు ఓడించి నారు. రైతుల పక్షపతి అయిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల దయ చూపి ధరణి పోర్ట్‌ను ప్రక్షాళన చేసి రైతుల భూ సమస్యలను వెంటనే బహిష్కరించి అలాగే రైతు భరోసా 10 ఎకరాల లోపు కటాఫ్ పెట్టి ఇవ్వాలని సమగ్ర భూ సర్వే చేపట్టి రైతులకు హద్దులను సర్వే నెంబర్లను కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. రైతు భరోసా ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అదేవిదంగా కౌలు రైతులను గుర్తించి వారికి కూడా రైతు భరోసా ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో భారత రైతు కూలీ సంఘం నాయకులు రాచర్ల బాలరాజు, అఖిల భారత రైతు సమాఖ్య తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు వక్కల కిషన్, జిల్లా నాయకులు దామరకొండ రమేష్, గడ్డం నాగార్జున, మాస్ సావిత్రి, మొగిలి శ్రీనివాసరావు రాజు పాల్గొన్నారు.

# వనమహోత్సవంలో జిల్లాను అగ్రస్థానంలో నిలపాలి

**- మానవాళి మనుగడకు మొక్కలు ఎంతో కీలకం**

**- అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్**

*జనగామ కలెక్టరేట్, జూలై 15 ప్రభాతవార్త :*

ప్రభుత్వం చేపడుతున్న వనమహోత్సవంలో భాగంగా జనగామ జిల్లాను అగ్రస్థానంలో నిలపాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లాలోని సమీకృత అదనపు కలెక్టర్ కార్యాలయంలో ఆయాశాఖల అధికారులతో వనమహోత్సవం కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ మాట్లాడుతూ మానవాళి మనుగడకు మొక్కలు ఎంతో కీలకమని అన్నారు. 2024-25 సంవత్సరానికి గాను జిల్లాలో మొత్తం 2,627,800మొక్కలను నాటే నిర్దేశిత లక్ష్యాన్ని సాధించాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు. అందుకు తగిన ప్రణాళికను రూపొందించుకోవాలన్నారు. పర్యావరణ పరిరక్షణకై ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన కోరారు. పచ్చదనాన్ని పెంపొందించడంలో ప్రజలకు మొక్కల ఆవశ్యకతపై



అధికారులు అవగాహన కల్పించారు. మొక్కలు అధికంగా నాటినప్పుడే కాలుష్యరహిత సమాజం సాధ్యమవుతుందని ఆయన అన్నారు. ఆదిశగా ప్రజలు సైతం అధికారులు, సిబ్బందికి సహకరించాలని అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ కోరారు. వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా లక్ష్యాల వారీగా ఆయా శాఖల అధికారులు, సిబ్బందిమొక్కలను నాటాలని,జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో ఆయా శాఖల సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వరదల సమయంలో అప్రమత్తంగా ఉండాలి

**- పి. శ్రీజ అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు**

*వరంగల్, జులై 15, ప్రభాతవార్త :*

వరదల సమయంలో అందరూ అప్రమత్తంగా ఉండాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలుఏ పి.శ్రీజ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్. మహేందర్ జి తో కలిసి వరదలపై ఎన్డిఆర్ఎఫ్ బృందం అధికారులతో సమాఏశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వరదల సమయంలో అందరూ అప్రమత్తంగా ఉండాలని ఎన్డిఆర్ఎఫ్ బృందాలు సూచించిన జాగ్రత్తలు నియమాలు నిబంధనలు తప్పకుండా పాటించాలని సూచించారు. వరదల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాలలో బోట్స్, లైఫ్ జాకెట్స్ సిద్దంగా చేశామని అధికారులు అందుబాటులో ఉండాలని, వైద్య సిబ్బంది పాము కాటుకు



యాంటి విసం ఇంజక్షన్లు అందు బాటులో ఉంచు కోవాలని, స్థానికంగా ఉండే ఆశ వర్కర్స్ లకు వేస్ట్ మేనేజ్మెంట్‌పై అవగాహన కల్పించాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఈసమావేశంలో ఎన్డిఆర్ఎఫ్ బృందం ప్రతినిధి (ఐఎన్ఎస్పీ) భూపేంద్ర కుమార్, మండల ప్రత్యేక అధికారులు తహసిల్దార్లు, ఎంపిఓలు, ఎంపిడిఓలు పాల్గొన్నారు.

## ప్రజావాణి ధరఖాస్తులను పరిష్కరించాలి

**-జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్‌వత్సవ్‌టోప్పో**

*మహబూబాబాద్,జూలై15,ప్రభాతవార్త*



ప్రజావాణిలో ప్రజలు అందించిన ధరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా అధనపు కలెక్టర్‌లు లెనిన్‌వత్సవ్‌టోప్పో, డేవిడ్‌లు అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో ప్రజల నుండి ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెవెన్యూశాఖ నుండి 58, డిఆర్డిఏ 13, విద్యుత్‌శాఖ 1, మున్సిపల్ శాఖ 10, పోలీస్‌శాఖ 2 మొత్తంగా 125ధరఖాస్తులు వచ్చాయని పరిష్కారం నిమిత్తం ఆయా శాఖల అధికారులకు ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీసీఈవో నర్మద, సిపిఓ సుబ్బారావు, డిఈవో రామారావు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఉపముఖ్యమంత్రి భట్టీని స్వాగతించిన కలెక్టర్

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



రైతుభరోసా పథకంపై రైతుల అభిప్రాయాల సేకరణ నేపథ్యంలో హన్మకొండలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి వరంగల్ జిల్లా విస్తృతస్థాయి సమావేశానికి విచ్చేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కు జనగామజిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా పూలమొక్క అందించి స్వాగతించారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ**

*ములుగు జిల్లా, జులై 15, ప్రభాత వార్త :*

ప్రజావాణి ఫిర్యదులను అధికారులు వెంట వెంటనే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ ఆదేశించారు. ఎంతో దూరం నుంచి సమస్యలు పరిష్కారం అవుతాయని భావిస్తూ వస్తున్న బాధితులకు భరోసా కల్పించాల్సిన అవసరం అధికారులకు ఉందని పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్. మహేందర్ జితో కలిసి ప్రజావాణి ఫిర్యాదులను ప్రజల నుంచి స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన ప్రతి ఫిర్యాదును అధికారులు పరిష్కరించాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ వాటిని పెండింగుల్లో పెట్టవద్దని వారం వారం ఫిర్యాదులు పరిష్కరించకుంటూ ముందుకు సాగాలని పేర్కొన్నారు. సంబంధిత అధికారులు ఫిర్యాదులపై ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజావాణిలో రెవిన్యూ శాఖకు సంబంధించినవి 34, పింఛన్లకు సంబంధించినవి 6, 2 బి.హెచ్.కె. సంబందించినవి 8, ఇతర శాఖలకు సంబంధించినవి 27 మొత్తం 75 ఫిర్యాదులు వచ్చాయి. వీటి పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో పలు శాఖలకు చెందిన జిల్లా అధికార యంత్రాంగం పాల్గొన్నారు.



## సంబంధిత అధికారులు కోతుల బెడద నుండి రక్షణ కల్పించాలి

### -ప్రాణాలను అరచేతిలో పెట్టి జీవిస్తున్నాం

### -నామాల ప్రమీల

ప్రభాతవార్త ఎల్కతుర్తి:



మండలంలోని వివిధ గ్రామాలలోనే కాకుండా దామెర గ్రామంలో కోతుల బెడదతో రక్షణ లేకుండా అవుతుందని దామెర గ్రామానికి చెందిన (నామాల) గుర్రపు ప్రమీల ఈ సందర్భంగా అన్నారు. గ్రామంలో ఇంటింటికి రూ.500 ఇచ్చినా కూడా కోతుల బాధ తప్పడం లేదని, మనీషి లాగనే కోతులు ఇంట్లోకి చొరబడి వంట సామాగ్రిని ఎత్తుకపోవడమే కాకుండా వృద్ధులను, చిన్న పిల్లలను సైతం గాయపరుస్తూ పెద్ద సమస్యగా మారిందని అన్నారు. ప్రభుత్వ అధికారులు చొరవ తీసుకొని కోతుల బెడద నుండి రక్షణ కల్పించాలని, రూ.500లతో పాటు మరో రూ.500 ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని వారన్నారు. రూ.500 తీసుకున్న పెద్దలు కోతులను పట్టించే వారిని పిలిపించి గ్రామస్తులకు న్యాయం చేసే విధంగా చూడాలని ఈ సందర్భంగా మీడియాకు వివరించారు.

## దామెర గ్రామంలో అమ్మ మాట అంగన్వాడీ బాట ర్యాలీ నిర్వహించిన అంగన్వాడీ టీచర్లు

### -స్పందించిన గ్రామస్తులు

ప్రభాతవార్త ఎల్కతుర్తి:



మండలంలోని దామెర గ్రామంలో అమ్మ మాట అంగన్వాడీ బాట అనే కార్యక్రమాన్ని నిర్వహించి విజయవంతం చేసిన అంగన్వాడీ టీచర్లు, ఆయాలు వారితో పాటు ప్రభుత్వ అధ్యాపకులు, గ్రామ సెక్రెటరీ, ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు, గర్భవతులు, బాలింతల ఆధ్వర్యంలో నిర్వహించి వినూతన ప్రదర్శన చేసి, తమ ఔన్నత్యాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా అందన్వాడీ సూపర్వైజర్ బి.పద్మ మాట్లాడుతూ.. రెండున్నర సంవత్సరాల పిల్లలను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించుకోవాలని, వారిని ఐదు సంవత్సరాల దాకా అంగన్వాడీ కేంద్రాల్లో ఉంచాలని అన్నారు. పిల్లలు ఆటపాటలతో విద్యా విధానాన్ని ఆవలంబించుకొని చదువు నేర్చుకోవాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం తిరుపతి, పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామ కార్యదర్శి మిల్కూరు గణపతి, టీచర్లు సాతూరి ప్రేమలత, ఎస్.శ్యామల, త్రివేణి, ఆయాలు లలిత, స్వరూప, రమ మరియమ్మ, ఏఎన్ఎంలు వసంత, సుజాత, ఆశా వర్కర్లు నర్మద, సుజాత, శ్రీలత, కవిత, నీరజ, శ్రీలత, పాఠశాల పిల్లలు, కిశోర బాలికలు, తల్లిదండ్రులు, గర్భవతులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## పొన్నం ప్రభాకర్‌కు కృతజ్ఞతలు

ప్రభాతవార్త ఎల్కతుర్తి:



మండల కేంద్రంలోని ప్రభుత్వ గౌడ కులస్తులకు అందిస్తున్న కాటమయ్య సేవలు సేఫ్టీ బెల్టుల కిట్లను గౌడ కులస్తులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వము అందిస్తున్న క్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌ను వారి సేవలను గుర్తించి వారిని సన్మానించి గౌడ కులస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎల్కతుర్తి గౌడ సంఘం పెద్దలు, సభ్యులు మంత్రికి ఘనంగా సన్మాన నిర్వహించి పెద్ద ఎత్తున పొన్నం ప్రభాకర్‌ను సన్మానించారు. గౌడ కులస్తులకు తాటి వనాన్ని పెంచుకోవడం కోసం భూ సమస్యల పరిష్కారానికి మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతిపత్రం అందజేసి తమ సమస్యలను మంత్రి పొన్నం ప్రభాకర్‌కు విన్నవించినట్లుగౌడ కులస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు కుమారస్వామి, మాజీ సర్పంచ్ యాదరి గౌడ్, రాజేష్, విక్రమ్ గౌడ్, సదానందం, సుమన్ కుమార్, రాజన్న గౌడ్, నరేష్, వినయ్, ప్రదీప్, బుర్ర రవి, మొగిలి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వీరభద్ర దేవస్థానంలో నూతన అర్చకుడు నియామకం

భీమదేవరపల్లి, ఎల్కతుర్తి:



తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన వీరభద్ర దేవస్థానంలో నూతన అర్చకుని నియామక పత్రం ఆలయ ఈవో కిషన్ రావు అందజేశారు. సోమవారం ఇటీవల ముఖ్యఅర్చకులు నందనం సదానందం అనారోగ్యంతో మరణించగా వారి స్థానంలో నందనం సందీప్ కుమార్ అర్చకునిగా దేవాలయ ధర్మాదాయ శాఖ కమిషనర్ విడుదల చేసిన నియామక పత్రాన్ని ఆలయ ఈవో కిషన్ రావు నియామక పత్ర ఉత్తర్వుల అందజేసిన అనంతరం దేవాలయ సిబ్బంది అర్చకులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప ప్రధానార్చకులు కే.రాజయ్య ముఖ్య అర్చకులు రాంబాబు, అర్చకులు శ్రీకాంత్, రమేష్, శరత్‌చంద్ర, శివకుమార్, శ్రావణ్, ఆలయ సిబ్బంది రవీందర్, సంజీవరావు, శ్రీధర్ రాజు, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా గ్రంధాలయానికి విరాళం



భీమదేవరపల్లి ప్రభాతవార్త:

మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూరులోని ప్రజా గ్రంథాలయానికి దాతలు విరాళం అందజేశారు. సోమవారం మాజీ జడ్పీటీసీ గ్రంథాలయ చైర్మన్ వంగ రవీందర్, డాక్టర్ ఎదులాపురం తిరుపతి ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జన్నారపు తిరుపతి సందర్శించి గ్రంథాలయ ఆవరణలో సరస్వతి మహాత్మా జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే పడాల చంద్రయ్య విగ్రహాలకు పూలమాలవేసి అనంతరం పోటీ పరీక్షలకు సంసిద్ధమవుతున్న విద్యార్థులను అభినందించి గ్రంథాలయ అభివృద్ధికి రూ.10వేల విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు పాల్గొన్నారు.

## కరుణించిన వరుణుడు

### -ఆనందంలో అన్నదాతలు

పరకాల-ప్రభాతవార్త:

వర్షాలు ఎప్పుడు పడతాయా అని ఆకాశం వైపు చూస్తున్న ప్రజానీకం మొర విన్న వరుణుడు ఎట్టకేలకు కరుణించాడు.గత రెండు రోజుల నుంచి పరకాల డివిజన్ వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి.శనివారం,ఆదివారం రాత్రి భారీ వర్షం నమోదైందని రైతులు చెప్తున్నారు.ఇప్పటికే పత్తి సాగు చేసిన రైతాంగానికి ఇది మేలైన వర్షమని వ్యవసాయ శాఖ భావిస్తోంది.ఇక మెట్ట పంటలకు శనివారం రాత్రి వచ్చిన వర్షం ఒకింత ఉపయోగపడితే తాజాగా ఆదివారం కురిసిన కుంభవృష్టి పంటలు సాగు చేయని వారికి కూడా ఉపయోగకరమని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికే పత్తి, మిరప, మొక్కజొన్న వంటి పంటలు వేశారు.పత్తి రైతులు వర్షం కోసం పక్షుల్లా ఎదురు చూస్తున్నారు.వాయుగుండం రూపంలో వారి ఆశలు కూడా చిగురించనున్నాయి.అల్పపీడన ద్రోణి స్థిరంగా కొనసాగుతుండటంతో మరో రెండు రోజులు వరకూ వర్షాలు కొనసాగే పరిస్థితి ఉందని వాతావర శాఖ తెలిపింది.అందులో భాగంగానే గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షంతో రైతాంగానికి మేలు చేయడమే కాకుండా చెరువు,కుంటల్లో నీటి శాతం పెంచేందుకు దోహదపడుతుంది.వర్షాకాలం ప్రవేశించి రెండు మాసాలు పూర్తికావస్తున్నా కనీస వర్షపాతం సైతం నమోదు కాలేదు.దీంతో గతంలో ఉన్నడూలేని విధంగా జూన్, జులై మాసంలో కూడా ఉక్కపోతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు.ఈ తరుణంలో మేఘాలు కమ్ముకోవడం ప్రజలకు కొంత ఊరట నివ్వగా,రెండు రోజులుగా కురుస్తున్న చిరుజల్లుతో పులకించిపోతున్నారు.ఇప్పటికైనా వరుణుడు కరుణ కురిపించాడని అన్ని వర్గాల ప్రజానీకం సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## నాలాపై నిర్మాణం కూల్చివేత

### -పోలీసుల పహారాలో చర్యలు

పరకాల, జులై 15, ప్రభాతవార్త

పరకాల పురపాలక సంఘం పరిధిలోని 9వ వార్డులో దామెర చెరువు నాలాపై అక్రమంగా నిర్మించిన ఇంటిని సోమవారం అధికారులు కూల్చివేశారు.పోలీసుల పహారాలో ఈ చర్యలు చేపట్టడం విశేషం.కలెక్టర్ ఆదేశాల మేరకు కమిషనర్ నర్సింహ ఆధ్వర్యంలో టీపీవో రాజు బృందం పోలీసుల బందోబస్తు మధ్య కూల్చివేతలను ప్రారంభించారు.నాలాపై ఇరుపక్కల ఎక్కువ శాతం బాత్‌రూంలు,ప్రహారీలు నిర్మించారు.ఇంటికి 3 నుంచి 7 ఫీట్ల వరకు నిర్మించిన ఆక్రమణలను తొలగించి వేశారు.వరద నీటి ఇబ్బందులు తీర్చేందుకు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాలతో యంత్రాంగం చర్యలు తీసుకున్నారు.చిన్న పాటి వర్షానికే రోడ్లు జలమయం కావడం,భారీ వర్షాలు పడితే శ్రీనివాస కాలనీ, మమతానగర్, మాదారం కాలనీ మునిగి పోవడం మామూలై పోయింది.దీనికంతా కారణం దామెర చెరువు మత్తడి వరద నీరొచ్చే కాలువలు కబ్జాలకు గురికావడమేనని అధికారులు గుర్తించారు.వరద నీరు సాఫీగా వెళ్లాలంటే నాలాపై నిర్మించిన అక్రమ కట్టడాలను తొలగించడమే ప్రధాన సమస్యకు పరిష్కారమని ఇంజనీరింగ్ అధికారులు సూచించారు.వారి సూచనల మేరకు మున్సిపల్ అధికారులు నాలా పక్కన నిర్మించిన అక్రమ కట్టడాలకు రెడ్ మార్కులు వేశారు.సోమవారం అక్రమంగా నిర్మించిన ఇల్లు కూల్చి వేయడంతో వరద ఇబ్బందులు ఉండవని కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**అక్రమంగా నిర్మాణాలపై కఠిన చర్యలు...**

అనుమతి లేకుండా పట్టణ పరిధిలో ఎక్కడ నిర్మాణాలు చేపట్టిన కఠిన చర్యలు తీసుకుంటామని పురపాలక సంఘం కమిషనర్ నరసింహ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ కట్టడాలను ఆపేక్షించేది లేదన్నారు. నాలాపై ఇల్లు నిర్మించిన యజమానికి పలుమార్లు నోటీసులు జారిచేసిన స్పందించలేదన్నారు. యజమాని నుండి ఎలాంటి జవాబు రాకపోవడంతో పోలీసుల బందోబస్తు మధ్య ఇల్లును కూల్చివేస్తున్నట్లు కమీషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల డివిజన్ పోలీసులు, రెవెన్యూ, ట్రాన్స్‌కో పురపాలక సంఘం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్త చట్టాలను రద్దు చేయాలి

### -న్యాయవాదుల నిరసన

పరకాల, జులై 15, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త చట్టాలను వెంటనే రద్దు చేయాలని పరకాల న్యాయవాదులు డిమాండ్ చేశారు. సోమవారం న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో కోర్టు ఎదుట న్యాయవాదులు విధులు బహిష్కరిం నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం న్యాయవాదులు, మేధావులు, విద్యావంతులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, నిపుణులతో చర్చించకుండానే ఏకపక్ష నిర్ణయాలతో కొత్త చట్టాలు తీసుకురావడం దురదృష్టకరమన్నారు. అనంతరం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బందెల స్వామి మాట్లాడుతూ కొత్త క్రిమినల్ చట్టాల్లో పోలీసులకు అధికారాలు అపరిమితంగా ఇచ్చారని, దీనివల్ల రాజ్యహింస పెరిగుతుందని ఆందోలన వ్యక్తం చేశారు. ఐపీసీ ప్రకారం నేరుస్తులను పోలీసులు అదుపులోకి తీసుకుంటే 15 రోజుల్లో కోర్టులో హాజరుపర్చాలని, కానీ కొత్త క్రిమినల్ చట్టాల ప్రకారం 60 నుంచి 90 రోజుల వరకు పోలీసులు నిందితులను తమ అదుపులో ఉంచుకొనే అధికారులు కల్పించారని వివరించారు. ఇది పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని చెప్పారు. అలాగే నింధతులకు బేడీలు వేయడంపై పాత చట్టాల్లో కొన్ని నిబంధనలు ఉన్నాయనీ, కొత్త చట్టాల్లో వాటిని తొలగించేసి, పౌర సమాజ ప్రతిష్టను దెబ్బతీసేలా రూపొందించారని తెలిపారు. న్యాయస్థాన దోషులకు శిక్షలు విధిస్తే, వాటిని తగ్గించే రద్దు చేసే అధికారులను ప్రభుత్వాలకు ఇచ్చారనీ, దీనివల్ల న్యాయవ్యవస్థ ప్రతిష్ట దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త చట్టాలు వాక్ స్వాతంత్ర్యం, బావప్రకటనా స్వేచ్ఛ, జీవించే హక్కులను కాలరాస్తున్నాయన్నారు. రాజ్యాంగ విరుద్ధమైన క్రిమినల్ చట్టాల వల్ల సామాన్య ప్రజలు, నిరపరాధులు నానా అవస్థలు పడుతున్నారనీ, పోలీసులకు అపరిమిత అధికారులు ఇవ్వడం సరికాదన్నారు. జరిమానాలు మొత్తాన్ని కూడా భారీగా పెంచారనీ, దీనివల్ల సమాజంలో ఆర్థిక అంతరాలు మరింత పెరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు పున్నం రాజిరెడ్డి, ఒంటేరు రాజమౌళి, మెరుగు శ్రీనివాస్, గంఢ్ర నరేష్, వేణు, లక్కం శంకర్, రాజు, రమేష్, రాహుల్, విక్రం, సురేష్‌కుమార్ తదితులు పాల్గొన్నారు.

